TELUGU

# THE Voice of Truth

Volume Eight

# సత్యవాణి

## INTERNATIONAL


సూక్ష్మంగా
పేజీ-11

కయపు ఎముకలు
పేజీ-15

ముగ్గురు సుంకరులు
పేజీ-29


నీ యింటిలో యేమేమి చూచిరి?
పేజీ - 34

సంఘావతరణము
పేజీ-41

మొదటి మానవుడు
పేజీ - 53

పంపించు దేవుడు
పేజీ - 56

నీవేమి ధరించుకొన్నావు?
పేజీ-93


వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ. ఆం.ప్ర. 533 001

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD . . .

If in the work you are trying to do, you have done all that you can,

**Be still:**

God is working. And though you may not now be able to see or hear or feel what He is doing, **Know that He is not idle.**


## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editors :*** Betty Burton Choate
Barbara A. Oliver
***Art Consultant :*** Steven B. Choate
***Computer Consultant :*** Bradley S. Choate
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Reggie Gnanasundaram, Sri Lanka
Henry Kong, Singapore Reuben Emperado, Philippines Stephen Randall, Australia
Rod Kyle, New Zealand

*The Voice of truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.*

వాయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


*Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.*


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (ROMANS 16:16).**

# విషయ సూచిక

**బైబిలు**

బైబిలు జనాంగముల నిరీక్షణ ........................ 6
బైబిలు మార్పు కలుగ జేయును ... .................... 76
కష్టకాలమందు బైబిలును ...................... 79

**దేవుడు**

మన యెడల దేవుని ప్రేమ ........................ 7
పంపించు దేవుడు ...................... 56
దేవుని యొక్క కాపుదల ...................... 67
దేవుడు మనకు ఆశ్రయం ...................... 70
అద్భుతములకు మించిన దేవుడు ...................... 73

**యేసుక్రీస్తు**

యేసు గొప్ప ఉపదేశకుడు ........................ 9
సూక్ష్మంగా ...................... 11
మేము యేసును చూడగోరు చున్నాము ...................... 81
ఉపదేశకుడెవరు? ...................... 13

**ఋజువులు**

కయప యొక్క ఎముకలు ...................... 15
మీరు నమ్మునట్లు ...................... 17
గ్రంధమును కనుగొనుట ...................... 18
బైబిలు యొక్క యదార్థత ...................... 20
సత్యమును గూర్చి యోహాను ...................... 22

**క్రైస్తవ జీవితం**

ఈ రోజు ...................... 14
రక్షణ దేవుని ఉచిత వరమే ...................... 83
సంతోషము ...................... 27

**క్రియలో క్రైస్తవ్యం**

కదుగ బడెను ...................... 24
దేవుడు జతపరిచితేనే ...................... 28
వృద్ధులను ఆదుకొనుట ...................... 32
మట్టపు గుండును బట్టి ...................... 38
యదార్థ ఆరాధన ...................... 49
ఏమి తెలిసి కొనవలెనని దేవుడు ...................... 86

**సంఘము**


సంఘములో రక్షణే క్రీస్తులో రక్షణ ...................... 21
సంఘములన్నీ మంచివేనా? ...................... 26
సంఘావ తరణము ...................... 41
మనమే సంఘము! ...................... 44
అన్ని చోట్ల యున్న సంఘము ...................... 45
సంఘము ప్రాముఖ్యము ...................... 47
దేవుని కిష్టమైన సంఘము ...................... 51


**వ్యక్తులు**


ముగ్గురు సుంకరులు ...................... 29
ఉజ్జా నుండి మూడు పాఠములు ...................... 36
విడిచి వెళ్లిన దేమా ...................... 39



**ప్రత్యేక అంశములు**


ఎవనికి ఏమి అచ్చి యుండవద్దు ...................... 33
నీ యింటిలో వారేమేమి చూచిరి ...................... 34
మొదటి మానవుడైన ఆదాము ...................... 53
మానవుడు ఎప్పుడు రక్షించబడును? ...................... 57
క్రీస్తు యొక్క రెండవ రాకడ ...................... 59
దేవుడు ఎందుకు ఈలాగు చేసెను? ...................... 60
బాప్తిస్మము ఎందుకు? ...................... 89
నీవేమి ధరించుకొన్నావు? ...................... 93
క్రైస్తవునిగా ఎందుకు ఉండాలి? ...................... 96
"నా మాట అగ్నివంటిది కాదా?" ...................... 98


**Poems & Features**


Such a Love ............................ 12
Stories ............................ 16
There is No Death ............................ 23
The world we make ............................ 37
Admonition ............................ 52
Put Jesus First ............................ 66
A Mother's Prayer ............................ 75
Thorms, Nails, Spears, Crowns ............................ 85
My Mother's Hands ............................ 92


**అనువాదము**
**(పేజీ నెం. 60 నుండి 94 వరకు)**
**Bro. M. ఆల్ఫ్రెడ్**



# PREACHING THE KINGDOM

J.C.CHOATE

EDITOR-IN-CHIEF

Throughout the Old Testament a great deal was said about the coming of a *Spiritual kingdom.* Isaiah foretold that in the last days *the Lord's kingdom* would be established (Isaiah 2:2,3). Daniel said that God would set up a *kingdom* which would never be destroyed (Daniel 2:44). Joel said that the Lord's Spirit would be poured out upon all flesh at that time (Joel 2:28,29) and Peter explained that Joel's prophecy was fulfilled in the momentous happenings recorded in Acts 2.

John the Baptist came preaching that *the Kingdom of heaven* was near at hand (Matthew 3:1,2), and Christ said that some who were standing in His presence would not taste of death until they saw *the kingdom* come with power (Mark 9:1). Finally, Christ said that he would build *His Church* upon the rock, the fact that He was the Son of God (Matthew 16:18,19;1 Corinthians 3:11). He promised that He would give to the Apostles the keys of *the kingdom,* the authority to tell men and women what they could do to enter the Kingdom or the Church.

In Acts 2 we see that the prophecies were fulfilled concerning the establishment of *the kingdom* in Jerusalem as the power of the Holy Spirit was poured out on the Apostles and they began to speak with tongues, or in other languages, as the Spirit gave them utterance.

This was *the kingdom* that John had said was soon to be established, the one that was from heaven, and the one Christ had said He would build. The Apostles, then, used the keys of *the kingdom* or *the church* as they preached the gospel for the first time and revealed to sinful man how he could be saved. Those who heard, believed, repented of their sins, and were baptizes for the remission of their sins were saved and added to *the church* by the Lord himself.

*The kingdom* and *the church* were therefore the same institution, being *the house of God* or *the spiritual body of Christ* (1 Timothy 3:15; 1 Corinthians 12:27). Paul, speaking to the church at Colosse, said concerning God, *"Who hath delivered us from the Power of darknss, and hath translated us into **the Kingdom** of his dear Son"* (Colossians 1: 13). The Hebrew writer said, *"Wherefore we receiving **a Kingdom** which cannot be moved, let us have grace whereby we may serve God acceptably with reverence and godly fear"* (Hebrews 12:28). Now of *what kingdom* was he speaking? *The kingdom of God, the Kingdom* which was from heaven, *the Lord's Church,* comprised of people the Lord Saved and added to it, making them members of *His body, the spiritual body of Christ,* again being *the church* (Ephesians 1:22,23: Colossians 1:18).

Now after the Lord's death, burial, and resurrection, the record says concerning Christ, *"To whom also he showed himself alive after his passion by many infallible proofs, being seen of them forty days, and speaking things pertaining to **the Kingdom of God**"* (Acts 1:3). In other words, Christ was giving final instructions to the Apostles concerning *His kingdom* or *chruch* which would shortly be establisbed in Jerusalem. He went on to exhort, *"But ye shall receive the power, after the Holy Ghost is come upon you; and ye shall be witnesses unto me both in Jerusalem, and in Judea, and in Samaria, and unto the uttermost parts of the earth"* (Acts 1:8).

So in Acts 2 *that kingdom, the Lord's church* itself was established with some 3,000 obeying God and being added to it (Acts 2:40). The gospel was preached again and again both in Jerusalem and in Judea with thousands more obeying the Lord

and being added *to that same Church.* But there is more. At this point, the record says, *"then Philip went down to the city of Samaria, and Preached Christ to them"* (Acts 8:5). Continuing, we read, *"But when they belived Philip preaching things concerning* ***the Kingdom of God,*** *and the name of Jesus Christ, they were baptized both men and women"* (Acts 8:12).


So what do we have? We see how the Lord instructed the Apostles concerning *the kingdom of God,* and then philip Preached *Christ* to the Samaritans. But, amazingly, in doing so he also preached *the kingdom of God* to them! Why was there so much enphasis on *the kingdom or the Church?* Because it was the culmination of God's efforts for mankind; it was the vehicle through which He would provide salvation. It was from God, it has been prophesied, the Lord has promises it, and the saved were added to it! *Its importance cannot be overstated.*

Sometimes we hear people saying the chruch is not important and that we should not talk about it so much. It is true that the church is not *the saviour,* since it is made up of *the saved,* who are human beings; but *Christ* is *the saviour* of the church, having died for it and having purchased it with His own blood, and therefore we must be members of it if we want to be saved and to go to heaven.

If you remove from the scriptures all of the things said about *the Kingdom or the Church,* how much would you have left? Furthermore, if *Christ* built *the church,* is head of it and saviour of it, serving as its foundation and calling it by His name, if He has promised to return for it and present it to God, how could anyone think that it is unimportant? And how will men know about it, of its divine origin, of its Purpose and mission and of its tremendous place of importance in God's overall plan unless we preach it to the world?

In conclusion, let us appreciate the church, love it as the Lord loves it, be thankful to be members of it, and let us eagerly tell others about it so that it may truly spread throughout the entire world. As Paul said, *"Unto him be glory in the church by Christ Jesus throughout all ages, world without end. Amen"* (Ephesians 3:21)

## ASSOCIATE EDITORIAL



# "...But As For Me And My House..."

## Byron Nichols

Surely we have all been impressed with some of the statements made by outstading statesmen of the world in times past. Included among the more notable ones are Patrick Henry's "Give me liberty or give me death," Winston Churchill's "I have nothing to give but blood, sweat, and tears," and Henry Clayos "I'd rather be right than be president." Such words of commitment and exhortation have halped countries and causes to be victorious instead of suffering defeat.

As great as these proclamations of courage and dedication were and are, they do not measure up to the significance of many declarations found in the Bible. It would be hard to find one more inspiring than a stetement by Joshua in his farewell speech to the people of God just before his death. In Joshua chapter 24 the faithful leader of the Israelites reminds them of all that God had done for them and their ancestors, delivering them from their enemies and providing all their needs for them, including a special land in which to live. He then proceeds to tell them that they have a great decision to make: Are you going to serve pagan gods, as your fathers did at times, or are you going to render loyal service to the God who has delivered you and lovingly puovided for you? Then, in the last part of verse 15, Joshua makes this great statement of commitment, dedication, and determination:

**"...but as for me and my horse, we will serve Jehovah."**

Joshua was able to make this remarkable declaration because of his great love for God, his Israelite brethren, and his family. His words were prompted by his deep gratitude to the Lord for all that He had done for

Joshua and all those he loved. Surely more of us would Join with Joshua in these words if we understood what Joshua understood. Surely few of us would duift very far away from the Lord while fully comprehending all that He has done for us and continues to do for us.

It's one thing to make a commitment for ourselves, but it's quite another thing to make a commitment for others. How could Joshua speak for his family when he said, *"...but as for me **and my house**..."?* He could do so in the sense that he was determined to do all within his power to see to it that his family members were as committed to faithfully serving the Lord as he was. His loved ones still had the freedom of choice; they could become ilke the pagan nations around them if they so chose, but it would not happen without his having made every possible effort to get them to share his deep love and gratitude for God.

Many more husbands and fathers need to follow Joshua's example. An alarming number of families, even Christian families, are in great need of spiritual repair. God has given the husbands and fathers the major responsibility in such matters, as is clearly shown in Ephesians 5:22-6:4

Perhaps there is an even greater need for more elders and preachers who will fearlessly take their stand with Joshua and echo his commitment.It is a very elementary fact that no group, religious or otherwise, will ever succeed beyond the level of its leadership. The church of the Lord absolutely must have men as its leaders who will duplicate the determination of Joshua to stand with and for God, regardless of the opposition, even if the opposition should sometimes come from within the church itself. Satan will never make it easy for God's people to loyally serve the Lord, and at times, he even uses some of God's own people, as was true in Bible times, to lead the church astray. As a result, there is perhaps a gerater need than ever before for elders who will lovingly and boldly live up to the words of such notable passages as Acts 20:28-31; 1 Timothy 3:4,5 and Titus 1:9-16. Preachers, too, are called to be faithful to the admonitions of such passages as 2 Timothy 4:1-5 and Titus 2:1, just to name a few.

Knowing that each one of us will one day be called before the Lord in judgment, dare we live our lives now with less of a commitment to Him and His Word than that of His loyal servant Joshua? May God's children everywhere dedicate themselves fully to Him and to the furtherance of His great cause here on the earth. Let's be sure that God can depend on us.

# బైబిలు - జనాంగముల నిరీక్షణ

## The Bible....Hope of the Nation

- W.T. Allison

ఈ దినాల్లో ప్రపంచమంతా అవిశ్వాసము, అవినీతి సందేహాలతో నిండి దేవుని పరిశుద్ధతను హేళన చేయు చుండగా బైబిలును నమ్ముటకు గల కొన్ని కారణాలను చూద్దాం.

పరిణామ సిద్ధాంత్రీకులు ఎన్ని చెప్పినను, సమస్తమును ఎట్లు కలిగెనో అను అంశముపై బైబిలు ఒక్కటి మాత్రమే న్యాయసంబద్ధమైన జవాబును యిచ్చు చున్నది.

బైబిలుపై సందేహశీలురు జరిపిన అన్ని పోరాటాల్లోను అది విజయం సాధించింది. దాన్ని నాశనం చేయడానికి, అది యదార్థం కాదని నిరూపించడానికి చేసిన వారి ప్రయత్నములన్నియు విఫలమయ్యాయి. "ఆకాశమును భూమియు గతించును గాని, నా మాటలు గతింపవు" అని యేసు చెప్పారు. (మత్త 24:35).

బైబిలును చదివి దాన్ని బట్టి జీవించువారి కది జీవితంలో శక్తిని, మరణంలో నిరీక్షణను కలుగజేస్తాది. దీనిని గూర్చి పౌలు Iథెస్స 4:13-18లో చెప్పి యున్నాడు. ఒక శ్రేష్టమైన నివాసస్థలమును గూర్చి దాని కొరకు సిద్ధపడు వారి కది తెలియజేయుచున్నది. (మత్తయి 25:34)

బైబిలుకు విధేయత చూపితే ఇప్పుడు శాంతిని సంతోషమును అది ప్రసాదించును. తదుపరి నిత్యనిరీక్షణను అది ప్రసాదించును. (కీర్తన 1; ఫిలిప్పీ 4:7).

బైబిలును కించపరచువారు దాని బోధలను నిర్లక్ష్యం చేస్తారు. దాని ఆజ్ఞలను అతిక్రమిస్తారు. వేదనను దుఃఖాన్ని కొనితెచ్చుకొంటారు. "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంటకోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్య జీవమను పంట కోయును"(గలతీ 6:7,8).

దేవుని వాక్యాన్ని విశ్వసించని వారు, విధేయత చూపనివారు, వాక్యప్రకారము జీవించనివారు నిత్యనాశనము నొందుదురు.

బైబిలు మానవుని నిరీక్షణ, జీవిత మార్గదర్శి, నీవు దానికి లోబడితివా?

*- డబ్యు ఎలిసన్.*

# మన యెడల దేవుని ప్రేమ

## (Our God's Love for us)

- O. P. Baird

"దేవుడు లోకము నెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

దేవుని కుమారుడైన యేసు క్రీస్తు ప్రజలను తమ పాపమునుండి రక్షించుటకు ఈలోకమునకు వచ్చెను. వారిని రక్షించి నిత్యజీవము ననుగ్రహించుటకు ఆయన సిలువపై మరణించవలసి వచ్చెను. గొప్ప బలిగా తన్ను తాను అర్పించు కొనెను. క్రీస్తు మన కొరకు పడిన శ్రమలను ఆలోచించుట ద్వారా మన యెడల దేవుని ప్రేమ ఎట్టిదో గమనించు కొనగలము.

సిలువ మరణమునొందు వారు పడు బాధ బహుఘోరమైనది, వర్ణనాతీతమైనది. సిలువ వేయబడిన నేరస్థులు అరచేవారు. బొబ్బలు పెట్టేవారు, తమ్మును సిలువ వేసిన వారిని దూషించేవారు. గాని యేసు అట్లు చేయనే లేదు. ఆయన తన హింసను ఓరిమితో తాళుకొనెను. ఆయన కేక వేసినప్పుడది దూషణ శబ్దము కాదు గాని ప్రేమ పూర్వకమైన అరుపు. పరమందున్న తన తండ్రిని పిలిచి, "తండ్రీ వీరేమి చేయు చున్నారో వీరికి తెలియదు; గనుక వీరిని క్షమించుమని" ఆయన పలికారు (లూకా 27:34).

ఆయనను ద్వేషించి సిలువవేసి చంపు చున్న వారి యెడల ఎందుకు యేసుకు అట్టి ప్రేమ యుండెను? ఏలయనగా ఆయన పాపులను రక్షించగలడు. అది దైవప్రేమ. వారాయనను ఘోరముగా హింసించినను, ఆయన వారిని ప్రేమించుటకు ఉపసంహ రించుకోలేదు. ఆయనది పరిపూర్ణ ప్రేమ. అందరు సత్యమును తెలిసికొని రక్షింప బడాలని ఆయన కోరుచున్నారు. గనుక దేవుడు తన కుమారుని మన కొరకు పంపెను: "ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమునై యున్నది. ఆయన మనుష్యు లందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానమును గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు." (I తిమో 2:3,4). "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు. గాని

యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము కలవాడై యున్నాడు"(2 పేతురు 3:9).

మన యెడల దేవుడు ప్రేమగలవాడై యున్నాడు. కనుక "నిజముగా దేవుని ప్రేమించు వారెవరు?'' అని ప్రశ్నించు కొందాము. యిది ప్రాముఖ్యం ఏలయనగా ఆయనను ప్రేమించు వారిని దేవుడు దీవించును.


యేసు తండ్రియైన దేవుని మనకు చూపించారు."నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడని'' ఆయన చెప్పెను. (యోహాను 14:9). ఆయనను గూర్చి బైబిలు చెప్పునది గ్రహించునప్పుడు మనం యేసును చూడగలము. అందువలన ఆయనను తండ్రిని మనం ప్రేమిస్తాము. దేవుని ప్రేమించు వారెవరో యేసు ఇట్లు చెప్పుచున్నారు: "నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు. నన్ను ప్రేమించువాడు నా తండ్రి వలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి వానికి నన్ను కనుబరచుకొందును....ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడునా మాటగైకొనును; అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపనివాడు నా మాటలుగైకొనడు; మీరు వినుచున్న మాట నా మాట కాదు. నన్ను పంపిన తండ్రిదే''(యోహాను 14:21-24).

మన యెడల దేవుని ప్రేమ మనలో నున్న పాపమును పారద్రోలును మరియు నీతిని ప్రేమించు వారిగ చేయును. క్రీస్తు ఆత్మ ప్రేమ ఆత్మ. "ఎవడైనను క్రీస్తు ఆత్మ లేని వాడైతే వాడా యనవాడు కాదు" (రోమా8:9). దేవుని ఆత్మ, క్రీస్తు ఆత్మ పరిశుద్ధాత్మయే. "పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింప బడియున్నది." (రోమా5:5).

మన హృదయాలు దేవుని ప్రేమతో నింపబడి యుంటే క్రైస్తవునిగా యుండుట ఎట్లో గ్రహించుకొనగలము. మనలో నన్ను దేవుని ప్రేమ యితరులను ప్రేమించు వారిగ చేయును. మన శత్రువులను సహా ప్రేమించు వారిగా చేయును.

దేవుని ప్రేమ కొరకు మన హృదయాలను తెరచుదాం. మారు మనస్సు పొంది దేవుని సత్యాన్ని నేర్చుకొంటూ ఆయన ఆజ్ఞలకు లోబడుదాం!


**- ఒ. పి. బెయిర్డ్.**



# యేసు గొప్ప ఉపదేశకుడు

(Jesus, The Master Teacher)

- Kenneth Tipton.



యేసు ఒక మంచి బోధకుడని అన్ని మతముల వారు అంగీకరిస్తారు. ఆయన రక్షకుడని వారంగీకరించక పోవచ్చు. యేసు ఎందువలన అంత గొప్ప బోధకుడయ్యారు? ఏయే బోధనా పద్ధతుల వలన ఆయన అంత ప్రఖ్యాత ఉపదేశ కుడయ్యారు? ఆయన కొండ మీద చేసిన సుదీర్ఘ ప్రసంగమును ధ్యానించుట వలన ఆయన ఉపయోగించిన బోధన పద్ధతులను మనం తెలిసి కొన వచ్చును.

మత్తయి 5:2లో "ఆయన బోధించుట కారంభించెను" అని వ్రాయబడి యున్నది. cause and effect లకు వున్న సంబంధాన్ని గూర్చి బోధిస్తు ఆయన ఆ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. (మత్తయి 5:3-11). దీనికి కొన్ని ఉదాహరణలు: దుఃఖపడువారు ఓదార్చ బడుదురు; సాత్వికులు స్వతంత్రించు కొందురు; ఆకలి గలవారు తృప్తి పరచ బడుదురు, మరియు హృదయ శుద్ధి గలవారు దేవుని చూచెదరు.

ఆయన విద్యార్థులు "లోకమునకు ఉప్పు వంటి వారని" "వెలుగు వంటి వారని" పిలువబడిరి. మత్తయి 5:13-16లో ఒక సంగతిని వర్ణించ డానికి ఆయన సాధారణ వస్తువులను ఉదాహరణగా వినియోగించారు.

మత్తయి 5:17-48లో "అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా" యని చెబుతూ గతంలో తామెరిగిన మాటలను ప్రస్తుతాన్ని ఉపదేశించుట కుపయోగించారు.

సత్ప్రవర్తన గలవారు మరింత శ్రేష్టమైన ప్రవర్తన కలిగి యుండాలని యేసు తన శిష్యులను ప్రోత్సహించేవారు. (మత్తయి 6:1-18). ఏ విధమైన ప్రచారము లేకుండగానే దానధర్మములు చేయాలనీ, దేవునికి వ్యక్తి గతముగా రహస్యముగా ప్రార్థించాలనీ, ఉపవాసము కూడ బూర ఊదింపకుండా చేయాలనీ ఆయన బోధించారు.


మత్తయి 6:19-34లో తన శిష్యులు తమ ఆస్థిని ఎట్లు వినియోగించాలో చెప్పారు. యితరులతో ఉండవలసిన సంబంధాలను మత్తయి 7:1-23లో ఆయన బోధించారు.

ముగింపుగా మత్తయి 7:24-27లో ఆయన బోధలను విని వాటి చొప్పున చేయని వానిని బుద్ధిహీనునిగ ఆయన వర్ణించారు.

ఆయన అధికారము గలవాని వలె బోధించెను. గనుక జన సమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి యని మత్తయి 7: 28 చెప్పుచున్నది.

నేడు మనం కూడ ఉపదేశకులుగా విజయాన్ని సాధించాలంటే యేసు యొక్క బోధనా పద్ధతులనే వినియోగించాలి. యేసు చెప్పినట్లే మనం చేస్తే మన విద్యార్థులు కూడ బుద్ధి మంతులవుతారు. నిజానికి మనందరం ఉపదేశకులమే. మత్తయి 28:19,20లో యేసు బోధించుడి, బాప్తిస్మమియ్యుడి. బోధించుడియని చెప్పారు. గొప్ప బోధకుడైన యేసును అనుకరించెదముగాక!

**– కెన్నెత్ టిప్టన్.**



# సూక్ష్మంగా...

## (Simplifying)

- Jeril P.Cline.

అది చాల కష్టమైన రోజు. ఆయన ఆకలి గొనియుండెను. గాని భోజనం చేయ లేక పోయెను (మత్తయి21:18,19). దేవాల యము లో ప్రవేశించగా ఆయన అధికారము సవాలు చేయబడెను (మత్తయి21:23). తరువాత ప్రధాన యాజకులును పరిస య్యులును ఆయనను పట్టుకొన జూచిరి గాని జన సమూహమునకు భయపడి కనిపెట్టి కొని యుండిరి (మత్త 21:45,46). గాని తమ గత కాలపు శత్రువులగు హేరోదియులతో కలిసి "కైసరుకు పన్నిచ్చుట న్యాయమా? కాదా?" యనే ప్రమాద కరమైన ప్రశ్నన డిగిరి (మత్త 22:17). ఈ ప్రశ్నకు ఆయన ఏరకమైన సమాధాన మిచ్చినా అది అలజడిని రేకెత్తించ గలదు.

జాతియ వాదులు కైసరుకు పన్నుకడితే యెహోవాను తిరస్కరించి కైసరునే రాజుగా ఎంచు కొన్నట్లగునని వాదించేవారు. ఇశ్రాయేలుకు యెహోవా ఒక్కడే రాజు! అవునని యేసు జవాబిస్తే తన ప్రజల మనోభావాలను గాయపర్చడమే గాక తానే మెస్సీయనని, రారాజునని ఆరోపించుకొనడం లోకూడ అర్థం వుండక పోవును. కాదు అని జవిబిస్తే ఆయన రోమా ప్రభుత్వము పై తిరుగుబాటు చేసిన వాడవుతారు. కాదు అని ఆయన జవాబిస్తే జెలోతే లనబడు వారి మాటలు ప్రోత్సాహించి నట్లుగును.

ఇంత ప్రమాదముతో నిండుకొని యున్న వాతావరణాన్ని ప్రభువు చాల సూక్ష్మంగా పరిష్కరించారు. "యేసు వారి చెడు తనము నెరిగి... నన్నెందుకు శోధించు చున్నారు? పన్నురూక యొకటి నాకు చూపుడని వారితో చెప్పగా వారాయన యొద్దకు ఒక దేనారము తెచ్చిరి. అప్పుడాయన ఆ రూపమును పై వ్రాతయు ఎవరివని వారి నడుగగా వారు కైసరు వనిరి. అందు కాయన అలాగైతే కైసరువి కైసరునకును, దేవునివి దేవునికిని చెల్లించుడని వారితో చెప్పెను!" (మత్తయి 22:18-21). సూక్ష్మంగా చెప్పాలంటే ఆయన అసలు సమస్యను పరిష్కరించెను. వీరిలో ఎవరికి? ఎవరో ఒకరికా? "ఇద్దరికీ"! వారీమాట విని ఆశ్చర్యపడి ఆయనను విడిచి వెళ్లిపోయిరి.

ఆనాడున్న విపరీతమైన ప్రజా సమస్యలను యేసు సునా యాసముగా పరిష్కరించెను. ఏడుగురిని వివాహము

చేసికొనిన స్త్రీ విషయంలో గాని, వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ విషయంలో గాని, ఏది శ్రేష్టమైన ఆజ్ఞ అనే ప్రశ్నకు జవాబిచ్చుటలో గాని, దేవుని యొక్క సూక్ష్మ జవాబు మానవుని గందర గోళమును పరిష్కరించింది. "మీరు లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక పొరబడుచున్నారని" యేసు వారి సమస్యలకు మూలకారణాన్ని ఎత్తిచూపించారు (మత్త 22:29).

ఆనాటి వాగ్వాదమును ఆయన వారికి ఒక ప్రశ్నవేసి ముగించెను: క్రీస్తును గూర్చి మీ కేమితోచుచున్నది? ఆయన ఎవరి కుమారుడని ఆయన అడిగెను. వారు ఆయన దావీదు కుమారుడని చెప్పిరి. అందుకాయన– ఆలాగైతే నేను నీశత్రువులను నీ పాదముల క్రింద ఉంచు వరకు నీవునా కుడిపార్శ్వమున కూర్చుండు మని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను అని దావీదు ఆయనను ప్రభువని ఏల చెప్పుచున్నాడు? దావీదు ఆయనను ప్రభువని చెప్పిన యెడల ఆయన ఏలాగు అతనికి కుమారుడగును?"(మత్తయి 22: 42-45).

ఎవరు? ఏమిటి? ఎందుకు? దేవుడు మన ప్రశ్నలకు జవాబిచ్చుట మాత్రమేగాక, వాటిని మనం అర్థం చేసికొనుటకు సూక్ష్మీకరించును! తరువాత మనం యిష్టపడితే ఆయన చిత్తమును జరిగించుటకు తగిన శక్తినను గ్రహించును!

– జెరిల్ క్లయిన్.

# SUCH A LOVE

*Betty Burton Choate*

One soul, longing
For the safety of
another soul.
Much loved,
Cries,
"Oh, God,
If prayer and tears
- if hurt -
Could do it,
He would have
been won
So long ago."

With burning tears
Falling in the heart,
The answer comes
Unspoken :
"Yes . . .
If even death itself
Could do it,
He would have
been won
So long ago -
You see... I love him
even more :
I gave My son."

# ఉపదేశకుడెవరు?

(Who is a Teacher?)

1. యితరుల నిత్యత్వాన్ని సరిదిద్ద గలవాడు ఉపదేశకుడు.

2. యితరులు నేర్చుకొనడానికి సహాయ పడువాడు.

3. యితరులకు జ్ఞానమును నేర్పువాడు.

4. యితరుల అవసరాల కొరకు ఇంకొకని మేల్కొలుపువాడు.

5. తప్పును సరిదిద్దువాడు, పురికొల్పువాడు, నడిపించువాడు.

6. ఉపదేశించుటకు ఉపదేశకుడు అత్యవసరమైనవాడు.

7. ఉపదేశకుడు కష్టపడి పని చేయువాడు.

8. యితరుల శక్తి సామర్థ్యములను వెలికి తీయువాడు.

9. ఉపదేశకుడు ఆత్మలను చెక్కు శిల్ప కారుడు.

10. ఉపదేశకుడు భూమిపై దేవుని రాయబారి (2 కొరింథీ 5:20).

# ఈ రోజు
## (Today)

ఈ రోజు నేను చిరునవ్వుతో ఆరంభిస్తాను.
విమర్శించడానికి ప్రయత్నించను. దేవుడు నా కిచ్చిన
సమయాన్ని దుర్వినియోగం చేయను!

ఈరోజు నేను అందరి తోను సమానముగా యున్నాను.
సమయములో, అందరం అదే గంటలను, నిమిషాలను
సెకనులను అనుభవించు చున్నాము.

ఈరోజు నేను సమయాన్ని దుర్వినియోగంచేయను.
నిన్న నేను గడిపేసిన క్షణాలు మరలా రావు.

ఈరోజు యేమి జరుగబోవుచున్నదో అని చింతిస్తు
కాలయాపన చేయను. గాని పనిచేస్తు కాలాన్ని
సద్వినియెగం చేస్తాను.

ఈరోజు పనిచేస్తు నా సమయాన్ని ప్రారంభిస్తాను.
ఒకవారం రోజులలో నేననేక మైళ్ల మట్టుకు పయనించి యుందును.


ఈరోజు పరిస్థితులు వేరుగా యుంటే ఏమి చేయుదునా
అంటు సమయాన్ని వృధా చేయను, గాని నాకున్న దానితోనే
విజయాన్ని సాధిస్తాను.

ఈరోజేనా ఆఖరి రోజనుకొని ప్రజలతో ప్రేమతో
ప్రవర్తిస్తాను. రేపటి కొరకు వేచియుండను. రేపు
మరల ఎన్నడు రాకపోవచ్చును!

# కయప యొక్క ఎముకలు

## The bones of Caiphas)

- Hershel Dyer.



"పురావస్తు శాస్త్రము ఎప్పుడైనా బైబిలును ముట్టుకొంటే అని బైబిలు యదార్థ మని ఎల్లప్పుడు నిరూపించేదని" ప్రొఫెసర్ రాబిన్సన్ చెప్పేవారు. ఆయన పురావస్తు శాస్త్రజ్ఞుడు.

యెరూషలేములో ఈ మధ్య ఒక పేటికలో యున్న ఎముకలు కనుగొన్నారు. ఆ పేటిక పై యోసేపు కుమారుడైన కయప అని వ్రాయబడి యున్నది. యిది పురావస్తు శాస్త్రజ్ఞులను ఉద్రూత లూగించింది. యెరూష లేముకు ఒక మైలు దక్షిణాన్న వున్న సమాధుల స్థలంలో విచిత్రముగా అలంకరింపబడిన పేటికలో దొరికిన ఈ ఎముకలు యేసుకు మరణ శక్ష విధించిన కయప అను ప్రధాన యాజకునివా? (మత్తయి 26:57-66).

యేసును విచారించిన సందర్భములో యున్న ప్రధాన యాజకుని పేరు యోసేపు. అతని యింటి పేరు కయప. యూదుల చరిత్ర కారుడు జోసిఫస్ కూడ దీన్ని ధృవీకరించు చున్నాడు: "కయప అని పిలువబడిన యోసేపు, ప్రధాన యాజకుడు. అతని స్థానంలో అతని బావమరిది అయిన యోనా తాను తరువాత ప్రధాన యాజకుడయ్యాడని" అతడు తెలియ జేసాడు. (Antiquities of the Jews, book 18, Chapter IV, paragraph 3).

ఆ ఎముకలు 60 సంవత్సరముల వయస్సు గల పురుషునివి. దానికి సమీపం లోనే ఒక నాణెము దొరికెను. అది క్రీ॥శ 42 లేక 43లో అగ్రిప్ప రాజు యొక్క కాలములో ముద్రించబడెను (అపో.కా. 12:1). ఆ శవ పేటికలో దొరికిన ఎముకలు మొదటి శతాబ్దములోనివే. అందువలన యోసేపు కయప అనబడిన వాని ఎముకలు ఆనాటి కాలపు యూదుల ప్రధాన యాజకునివే అనుటలో సందేహము లేదు.

యేసు యొక్క మరణముతో ఈ మనుష్యునికి గల సంబంధము చారిత్రాత్మకంగా యదార్థ మని రుజువగు చున్నది. పురావస్తు శాస్త్రము మరియొక మారు బైబిలు యదార్థ మని నిరూపించినది.

బైబిలు విశ్వాసులు తమ విశ్వాసాన్ని నిర్ధారించు యిటువంటి రుజువులను బట్టి ఎల్లప్పుడు సంతోషించుదురు. బైబిలులో యున్న చారిత్రక ప్రజలు, పట్టణములు, ప్రాంతముల పేర్లు యదార్థమని పురావస్తు శాస్త్రము అన్ని వేళల లోను నిరూపించు చున్నది. ఇట్టివేమి లేకుండ గానే మనం బైబిలును విశ్వసించు చున్నను, ఈ రకమైన రుజువుల వలన మన విశ్వాసం మరింత బలపడుచున్నది. నిర్దేవులు బైబిలును శంకించినా, విజ్ఞాన శాస్త్రము బైబిలు యొక్క యదార్థతను ధృవీకరించు చున్నది!

- హెర్షల్ దయర్.

# Stories

I read a story of war,
Of kings and princes fair,
A giant killed by a
boy's slingshot,
A man whose strength
was his hair.
Of miracles and wander-
ings
To find a promised land.
Of men who built their
homes on rock,
And some their homes on
sand.

I read a story of Love,
Of a God-Man come to
earth
To live, to die, to live
again,
To give man's soul its
worth.

Of all the books I've read,
Of all the stories heard,
None has moved me quite
as much
As stories from God's
Word.
- Jessie Granville

# మీరు నమ్మునట్లు

## (That you may Believe)

-Hollis Miller.

యోహాను తన సువార్తను గూర్చి ఇట్లు వ్రాసాడు; "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథ మందు వ్రాయబడి యుండలేదు. గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామ మందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను"(యోహాను 20:30-31).

ప్రపంచములో జరిగిన సంగతులను ఎవడు చెరుపలేడు. అవి చరిత్ర. వాటిని మనం మార్చలేము. యూదులు, యేసు, బైబిలు, సంఘము, క్రైస్తవ విశ్వాసముతో ముడి పడిన వ్యక్తులు, స్థలములు, సంఘటనలు మొదలగు వాటిని చరిత్ర నుండి ఎవడు చెరిపివేయలేడు. వాటిని గూర్చి చర్చించవచ్చు. నమ్మవచ్చు నమ్మకపోవచ్చు లేదా నిర్లక్ష్యము చేయవచ్చు గాని వాటిని కాలపుటలలో నుండి చింపి వేయలేము.

బైబిలులో రికార్డు చేయబడినవి అవుననో, కాదనో వాదించేవారున్నారు. అదొక వింత. అలాగెందుకువుండాలి? అబ్రాహాము ఇస్సాకు యాకోబు, యోసేపులు చరిత్రలో యున్న వారు కాదని కొందరు వాదిస్తారు. గాని మరి కొన్ని పురాతన వ్యక్తుల ఉనికిని వారు అంగీకరిస్తారు. ఇశ్రాయేలీయులు చరిత్ర లేనివారా?

ఆదిమ క్రైస్తవులు క్రీస్తును హత్తుకొని యుండుటలో వారు చేసింది మంచిదో కాదో ఎవరు నిర్ణయిస్తారు? ఆయనను ఎన్నడు చూడనివారు, ముట్టుకొనని వారు, ఆయన పనులను ఎన్నడు చూడని వారు, బైబిలును ద్వేషించు వారు ఆయనను గూర్చి ఇప్పుడు ఎందుకు నిర్ణయించాలి?


ఈ లోకంలో యున్న సందేహా శీలులకు క్రైస్తవులు తమ విశ్వాసాన్ని అప్పగింప వలసిన పని యేదీలేదు. అపొ.పౌలు నేడు కూడ యిట్ల చెప్పుచున్నాడు: "కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధ యందును లక్ష్య ముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు" (I తిమోతి 4:1). ఈ హెచ్చరికను అందరు గమనించ గోర్తాను!

- హోలిస్ మిల్లర్.

# గ్రంథమును కనుగొనుట

## Finding The Book

-Jack Harriman.



యోషియా ఏలుబడి కాలములో యెహోవా ధర్మ శాస్త్రగ్రంథము కనుగొనబడెను. దానిని ఎవరు కనబడకుండా చేసారో, ఎంత కాలము అది కనబడకుండా యున్నదో మనకెవరికిని తెలియదు. గాని అది మరల కనుగొనబడినప్పుడు ఇశ్రాయేలులోను, యూదాలోను ప్రతి మానవుని జీవితంలో కొంత మార్పును తెచ్చే సంఘటనలు జరిగాయి (2 రాజులు 22,23 అధ్యా). రాజైన యోషియా దానిని చదివినప్పుడతడు బహుగా కలవరపడెను. వారి జీవితములు. ఆత్మీయ స్థితి దేవుని గ్రంథముతో సమన్వయించి లేనందున అతడు కలత జెందాడు. రాజును, ప్రజలందరును గ్రంథములో వ్రాయబడిన ప్రకారము దేవునికి లోబడుచు జీవిస్తామని వారొక నిబంధన చేసికొనిరి.

తరువాత ఆ గ్రంధము ఖండించిన వాటిని నిర్మూలము చేయుటకు యోషియా తన ప్రజలను నడిపించెను. అంతేగాక ఆ గ్రంధము చెప్పు వాటిని చేయుటకును అతడు ప్రజల ను నడింపించెను. ఫలితముగా గొప్ప మార్పు వారి జీవితాలలో సంభవించెను.


మన దేశములో కూడ అటువంటి మార్పు సంభవిస్తే ఎంతబావుండునో గదా? ఈ సందర్భంలో అట్టిమార్పు సంభవించ డానికి చాల సూక్ష్మవిధానం యున్నది. మొదటిగా యోషియా వలె మనం గ్రంధాన్ని కనుగొని దాన్ని చదవాలి. మన కాలమందు అది క్రొత్తనిబంధన గ్రంధము; అది కనబడకుండా పోలేదు, నిజమే. గాని బీరువాలలోను, పెట్టెలలోను అది మూత వేయబడి కనబడకుండా పోవుచున్నది. దానిని జనులు చదువుట లేదు గనుక కనబడుట లేదు. ఈ రోజుల్లో మనము ఆ గ్రంధాన్ని చదివి, అది చెప్పే దాన్ని వినడం అత్యవసరం. నీకు నాకు దేవుడు నేడిచ్చు వర్తమానం క్రొత్త నిబంధనయే. టెలివిజన్ ను ఆర్పివేయి, పనికి మాలిన వారపత్రికలను, చెత్త గ్రంధాలను పారేయి. దేవుని గ్రంధాన్ని చదువు!

రెండవదిగా, యోషియా వలె గ్రంధానికి లోబడుదుమని దేవునితో నిబంధన చేసుకోవాలి. ఆ గ్రంధాన్ని చదివి దానికి లోబడక పోతే ఫలితం శూన్యం. అందుకు ఆత్మ పరిశోధన అవసరం(లూకా 9:53-62).

మూడవదిగా, గ్రంధము ఖండించే సంగతుల న్నిటిని మనం విసర్జించి అది ప్రోత్సాహించే సంగతులను చేయుటకు యెషియా వలె నిశ్చయించుకొని చేయాలి. మనం చేయాలి! అది ముఖ్యం. కొన్నింటిని మనం విసర్జించాలి. కొన్నిటిని చేయాలి. కొన్ని ఆపాలి. కొన్ని ప్రారంభించాలి.

గృహంలో శాంతి సమాధానాలకు జవాబు యిదే. సమాజంలో అహింసకు, నేరాలకు సమాధానం యిదే. అబద్ధాలకు, మోసాలకు జవాబు యిదే. అశాంతికి అరాచకానికి సమాధానం యిదే! దేవుని గ్రంధాన్ని కనుగొని దాన్ని చదువు!

– జేక్ హేరిమన్.



# బైబిలు యొక్క యదార్థత

## (The Bible's Honesty)

- David Deffenbaugh.

నోవహు త్రాగి మత్తు డయ్యాడు, అబ్రాహాము అబద్ధ మాడాడు, యాకోబు మోసగించాడు, మోషే తడవులాడాడు, గిద్యోను భయపడ్డాడు, దావీదు కుట్ర పన్నాడు. ఏలియా నిరుత్సాహపడ్డాడు. ఇవ్విధమైన గుణాలను బట్టి మనం ఈ మనుష్యు లను జ్ఞాపకం చేసుకోము. గాని అప్పుడప్పుడు ఈ లక్షణాలు మనకు కనబడుతూ యుంటాయి. బైబిలు యొక్క యదార్థత అట్టిది. ఈ గొప్ప గ్రంథము దేవుని, ఆయన చిత్తాన్ని బయలు పర్చుడమే గాక మానవుడు దానికి లోబడాలని ఆజ్ఞాపించు చున్నది. దేవుడు యితరు లతో ఎలా సంప్రదించారో, వారేలాగున ఆయన చిత్తానికి ప్రతి స్పందించారో అది చెబుతు మనకు మాదిరి చూపుచున్నది. దాని యదార్థత వలన బైబిలు వారి పొరబాట్లను, లోపము లను మనకు తెలియజేయు చున్నది. ఆ యదార్థతే గొప్ప ప్రయోజనకారి.

మొదటిగా, దేవుని అనుగ్రహము పొందిన ఈ వ్యక్తులు మనవలెనే మనుష్య మాత్రులు. వాళ్లలో పొరబాట్లు లోపము లున్నవి. గనుకనే మనం వారితో ఏకీభ విస్తాము. వారి బలహీనతల తోనే గాక వారి బలముతో కూడ మనం ఏకీభవించాలి. నోవహు విధేయత చూపాడు. అబ్రహాము గొప్ప విశ్వాసాన్ని కనుబరచాడు. మోషే దేవుని అనుసరించాడు. గిద్యోను దేవుని బలముపై ఆధారపడ్డాడు. దావీదు మారు మనస్సు పొందాడు. ఏలియా శక్తి మంతు డయ్యాడు. మనం ఎంత మానవ మాత్రుల మైనను దేవుని చిత్తమును జరిగించగలము!

రెండవదిగా, గొప్ప ఘనులైనను మానవులు పొరబడతారు. మనం పెద్దల నుండి, పరిచారకుల నుండి, బోధకుల నుండి ఎక్కువ అపేక్షిస్తాము. మనం అపేక్షించేది బైబిలు నాయకులే సాధించి యుండక పోవచ్చును. దేవుడు మానవుని పొరబాట్లుతో ఏకీభవించక పోయినా, వారు సరిదిద్దుకొను సమయాన్ని అనుగ్రహించారు.

బైబిలు యదార్థంగా యుండాలనే మనము కోరుకొంటాం. అట్లుకాకపోతే అది బైబిలే కాదు. దాని యదార్థ తను బట్టి మనం బలహీనులమై నను దేవుని చిత్తానికి లో బడాలని అది మనలను ప్రోత్సహించును. మనవలెనే బలహీనులై దేవుని సంతోష పెట్టిన వ్యక్తులను మనం ఎరుగుదుము గదా! యితరుల బలహీనతలను గూర్చి దేవుడు ఎట్లు స్పందించునో మనమును అట్లే స్పందించాలని అది మనలను ప్రోత్సా హించును. ఓరిమితో, దయతో, సహృద యంతో మనం స్పందించి ప్రోత్సాహించాలి.

– డేవిడ్ డిఫిన్ బాగ్.

# సంఘములో రక్షణే క్రీస్తులో రక్షణ

## (Salvation in Christ is Salvation in his Church)

-Basil Overton.

అపో. పౌలు యిట్లు చెప్పాడు: "ఏర్పరచ బడిన వారు నిత్యమైన మహిమతో కూడ క్రీస్తు యేసు నందలి రక్షణ పొంద వలెనని నేను వారి కొరకు సమస్తము ఓర్చు కొనుచున్నాను" (2తిమో 2:10). రక్షణ క్రీస్తులో యున్నది. "మరి ఎవరి లోను రక్షణ కలుగదు: ఈ నా మముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము" (అపో. కా. 4:12). యేసు క్రీస్తులో తప్ప పాపము లకు క్షమాపణ మరి ఎక్కడా లభించదు.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుటయే, "కొలస్సయలో యున్న పరిశుద్ధులకు అనగా క్రీస్తు నందు విశ్వాసులైన సహోదరులకు....." "క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలనియ్యుడి; ఇందుకొరకు మీరొక్క శరీరముగా పిలువబడితిరి" (కొలస్స 1:1,15). కొలస్సయలో క్రీస్తులో యున్న వారందరు ఒకే శరీరములో యుండిరి. ఆ శరీరమే సంఘము. "సంఘమను శరీర మునకు ఆయనే శిరస్సు" (కొలస్స1:18).

ఎందరు రక్షింప బడగోరుదురో వారందరికీ క్రీస్తు రక్షకుడు. రక్షింప బడుటకు మానవులు యేమి చేయాలని ఆయన క్రొత్త నిబంధనలో చెప్పారో, వాటిని చేసిన వారు మాత్రమే రక్షింప బడుదురు. "ఆయన కుమారుడైన యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయత నేర్చుకొనెను... మరియు దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారి కందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8-10).

ఒకడు లోబడుటలో క్రీస్తు సువార్తను నమ్మును; యేసు దేవుని కూమారుడని నమ్మును (1యోహాను 3:23). తన పాపముల విషయమై మారుమనస్సు పొందును (అపో. కా. 17:30). తన పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందును (రోమా 6:3). బాప్తిస్మము పొందినప్పుడతడు క్రీస్తు శరీరమైన సంఘముతో చేర్చబడును (గలతీ 3:27). రక్షింపబడిన వారే క్రీస్తు సంఘము! సంఘమే ఆయన శరీరము, క్రీస్తులో యుండుటనగా ఆయన సంఘములో యుండుటయే!!

– బేసిల్ ఓవర్టన్

# సత్యమును గూర్చి యోహాను వక్కాణించుట

## John's Emphasis on Truth

- Clarence Deloach.Jr.




దేవుని సత్యాన్ని బయలు పర్చుటకు పరాశుద్ధాత్ముడు మాటలను వినియోగించెను. అయితే ఆ మాటలు లిఖించే లేఖకుని వ్యక్తిత్వము, పదజాలము, విధానమును బట్టి ఆయన ఆయా మాటలను ఎంపిక చేసికొనెను. యోహాను వ్రాతలలో అది మరింత గొప్పగా కనబడును. యోహాను ప్రేమ, జీవము, సాక్ష్యము, సత్యము అను పదములను తరచు వినియోగించెను.

సత్యము తెలుసుకొనదగిన దని యోహాను చెప్పాడు. I యోహాను పత్రిక యొక్క సందేశము క్రీస్తు నందలి విశ్వాస మునుగూర్చి యున్నది. సత్యము తెలుసు కోవచ్చు. గ్రహించు కోవచ్చు. మర్మముకాదు! ఊహ జనితమైనదికాదు.

ఎంత ప్రయత్నించినను సత్యాన్ని మనం గ్రహించు కోలేమని కొందరి భావన. అది విచారకరం. విచారం ఎందుకంటే సత్యమును గ్రహించుకో లేకపోతే మానవుడు స్వతంత్రుడు కాజాలడు, ఏలయనగా సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును. (యోహాను 8:32).

సత్యము నందు మనము, మనలో సత్యము నిలిచి యుండాలని యోహాను బోధించాడు. సత్యమును ఎరిగిన వారందరినీ యోహాను అభినందించాడు. ఏలయనగా మనలో సత్యము నిలిచి యుండును (2 యోహాను :2). మనము క్రీస్తు

బోధయందు నిలిచి యుండక పోతే, తండ్రి కుమారుల అనుగ్రహం మన మీద ఉండదని అతడు చెప్పాడు (2 యోహాను :9).

సిద్ధాంతపరమైన సత్యం అత్యవసరం. ఏలయనగా దానిని గైకొనని వారిని చేర్చుకొనకూడదు (2యోహా :9-11).

మన అనుకరణ సత్యమును బట్టి యుండాలని యోహాను చెప్పాడు. దాన్ని ఎరిగి యుంటే చాలదు. దాన్ని జీవితంలో అలవరచుకోవాలి. గాయి సత్యమునను సరించి నడుచుకొను చున్నందున యోహాను అతని అభినందించాడు (3యోహాను :3). క్రైస్తవులు సత్యము నందు నమ్మకముగా నడుచుకొను చున్నారని ఎరిగి యోహాను సంతోషించెను. సత్యమును తెలుసుకొనడమే కాదు గాని అనుసరింపబడాలి.

సత్యాన్ని మనం పంచుకోవాలని యోహాను కోరాడు. సత్యమును బట్టి నడుచుకొను వారిని మనం చేర్చుకొనినప్పుడు సత్యమునకు మనం జతపని వారమవుదుము (3యోహాను:8) సత్యమును ప్రేమించి, బోధించి, అనుసరిస్తే సత్యమునకు మనం సహాయకులమవుతాము.

సత్యాన్ని గూర్చి సన్నగిలియున్న ఈ రోజులలో యోహాను వలె మన హృదయాలను సత్యముతో మనం నింపుకోవాలి.

- క్లెరెన్స్ డిలోచ్.

# There is No Death

*There is no death! The*
*stars go down*
*To rise upon some other*
*shore,*
*And bright in Heaven's*
*jeweled crown*
*They shine forever more.*

*There is no death! The*
*forest leaves*
*Shall change beneath the*
*summer showers*
*To golden grain, or mellow*
*fruit,*
*or rainbow-tinted flowers.*

*And marching on unseen*
*before us,*
*The dear immortal spirits*
*tread,*
*For all the boundless*
*universe*
*Is life - "These are no*
*dead."*

*- Anonymous*

# కడుగ బడెను

## (Washed)

-Leon Barnes.

ప్రతి వస్తువు మురికి అగును. మానవులు కూడ తరుచు కడుగబడాలి. లేదా వారు మురికి అవుతారు. కంపు కొడతారు. అయితే కడుగబడే గొప్ప అవుసర మున్న సంగతి ఒకటి యున్నది. అది బాహ్యానికి కనబడనే కనబడదు. అది అంతరంగికంగా శుద్ధి చేయబడే అవశ్యకత, పాపం అందరి జీవితాల్లోను ప్రవేశించి మనలను మలినము చేయు చున్నది. (రోమా 3:23). మనలో ప్రతివాడును తన కిష్టమైన దారికి తొలగి పోయాము. మన జీవితాల్లో యున్న ఈ పాపము దేవునిని మనలను వేరుచేసింది. (యోషయా 5.9:1-1; ఎఫెసీ 2:1-3). మనలను ఆవరించుకొని యున్న పాపము విషయమై ఏదో ఒకటి చేయకపోతే మనం నిత్య నాశనం పొంది, దేవుని నుండి దూరమై పోతాము (రోమా 6:23).

దేవుని ఆశ్చర్యకరమైన ప్రేమ చేతను కృప చేతను మనందరం పాపముల నుండి శుద్ధి చేయబడ గలము. I కొరింధీ 6:9-11లో పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారు లైనను ఆడంగి తనము గలవారైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను లోభు లైనను, త్రాగుబోతులైనను దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసుల కానేరరు". "మీలో కొందరు అట్టి వారై యుంటిరి గాని ప్రభువైన యేసు క్రీస్తు నామ మునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధ పరచ బడినవారై నీతిమంతులుగా తీర్చబడిరి."

పాపములో పడిమనం ఎంత మురికివారమై యున్నను, యేసుక్రీస్తు రక్తములో మనము కడుగ బడగలము, నూతన జీవితమును ఆరంభించగలము.

ఇవ్విధముగ కడుగ బడితేనే మనం క్రీస్తు సంఘం మవుతాము. ఎఫెసీ 5:25-28లో పౌలు సంఘ మును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు: "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేయించి అది కళంక మైనను, ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధ మైనదిగాను, నిర్దోషమైనది గాను మహిమ గల సంఘము గాను ఆయన తన యెదుట దానిని నిలువ

బెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి పరిశుద్ధపరచుటకై తన్ను తాను అప్పగించుకొనెను."


సంఘము తనంతట తానే శుద్ధియైనది కాదు. అదిశుద్ధి చేయబడినది. గతంలో పాపముతో మురికి యైయుండి ఇప్పుడు పవిత్రపరచబడిన వారితో అది సమకూడి యున్నది.

తీతు 3:5లో "మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పునను పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగ జేయుట ద్వారాను మనలను రక్షించెను" అని పౌలు చెప్పెను. ఈ కడుగ బడుట అంతా లోపలనే కాని బయట కాదు. అది విచిత్రము. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు పూర్వము నోవహు దినములలో ఓడసిద్ధ పరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు.... ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి. దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించు చున్నది; అదే దనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే"(I పేతురు 3:20-21).

ఈ కడుగబడుట నీటిలో బాప్తిస్మము పొందినప్పుడు జరుగును. గాని హృదయము,లేక మనస్సాక్షి శుభ్రము చేయబడును. "వీరు మహాశ్రమల నుండి వచ్చినవారు; గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొనిరి"(ప్రక 7:14).

నీవు అంత రంగికముగా మురికి అయ్యావా? అనునది ప్రశ్నకాదు. నీవు శుద్ధి చేయబడ్డావా? ప్రభువు నందు విశ్వాస ముంచి, పాపముల విషయమై మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొంది శుద్ధిచేయబడుము. (అపో.కా. 2:38; 22:16).

*- లియోన్ బార్న్స్.*



# సంఘములన్నీ మంచి వేనా?

## Is One Church as Good as Another?

- Dalton Key.


క్రీస్తువారు ఈ లోకంలో జీవిస్తు యుండగా,"నా సంఘమును కట్టుదునని" వాగ్ధానం చేసారు.(మత్తయి 16:18).

ప్రభువు ఒక డినామినేషన్‌ను స్థాపించ దానికి సంకల్పించెనా? మన చుట్టూయున్న డినామినేషన్లు, క్రీస్తుకే తమ విశ్వాసాన్ని ప్రకటించు చున్న సార్వజనిక సంఘము యొక్క శాఖ లేయని చెప్పుకొంటారు. వారు తమ ప్రత్యేకమైన బోధలు, ఆచారములు వలన ఒక దానికొకటి భిన్నముగా యుంటారు. నా సంఘమును కట్టుదునని క్రీస్తు చెప్పినప్పుడు ఆయన ఒక డినామినేషన్ ను గూర్చి ఉద్దేశించి చెప్పలేదు. ఆయన స్థాపించినది ఒక శాఖ కాదు. క్రీస్తు యొక్క సంఘమే అసలైన మొదలు (కాండము). సంఘము స్థాపించబడిన తరువాత రక్షింపబడిన వారందరు దానితో చేర్చబడు చుండిరి యని లూకా వ్రాసెను (అపొ.కా. 2:47). రక్షింపబడిన వారు సంఘములో యుంటే, రక్షింపబడిన వారితోనే సంఘము ఒకశాఖయై యుండుట అసంభవము.

క్రీస్తు స్థాపించుటకు వాగ్ధానము చేయబడిన సంఘము క్రీస్తు రక్తములో రక్షింపబడిన ప్రజల సమూహము. క్రీస్తును శిరస్సుగా ఎంచుకొని వారా యనకు లోబడుదురు.''ఆ శరీరము ఒక్కటే'' (ఎఫెసీ 4:4). క్రీస్తు ఆజ్ఞలకు లోబడి ఆయనను నమ్మకముగా సేవించుచున్న క్రైస్తవులు ఎక్కడ వున్నను అక్కడ క్రీస్తు సంఘముం డును. క్రీస్తు శిరస్సై యుండగా ఆయన శరీరము వలె యున్న సంఘము కృషిలోను ఆరాధనలోను, అన్ని విషయముల లోను క్రీస్తు చిత్తమునకు లోబడవలెను. (ఎఫెసీ 1:22,23;5:24; కొలస్స3:17). క్రీస్తు స్థాపించినది ఒకేఒక్క సంఘము. అది ఆయనదే.

ఇది ఈలాగుండగా అన్ని సంఘములు ఒకటేయని ఎవరైనా ఏలాగుచెప్పగలరు?

- డాల్టన్ కీ.



# సంతోషము
## (Happiness)

- Shan Jackson.

1940 మే 10వ తేదీన విన్‌స్టన్ చర్చిల్ బ్రిటీషు ప్రధాన మంత్రిగా ప్రమాణము చేసినప్పుడు, తన ప్రసంగమును ఈ మాటలతో ఆరంభించారు: "నేను చరిత్రతో నడుస్తున్నానను కొనుచున్నాను. నా గత జీవితమంతా ఈ ఘడియ కొరకు, పరీక్ష కొరకు చేసిన సిద్ధపాటే". క్రైస్తవులకు కూడ ఈ మాటలో కొంత సత్య మున్నది. మన నివాస స్థలమగు ఈ భూమి మన శాశ్వత గృహము కాదు. అది సిద్ధపడు స్థలము మాత్రమే. ''గనుక ఈ దేహములో నివసించునంత కాలము ప్రభువుకు దూరముగా ఉన్నామని యెరిగి యుండియు, ఎల్లప్పుడు ధైర్యము గలవారమై యున్నామని" పౌలు చెప్పాడు (2కొరి 5:6).

జ్ఞానియైన సొలోమోను మాటలను మీరు గమనించాలని కోర్తాను: 'సంతోషముగల మనస్సు ఆరోగ్య కారణము" (సామెతలు 17:22). క్రైస్తవుని జీవితంలో సహజంగా సంతోషం ఎల్లవేళలా యుండాలి. మనందరి జీవితాల్లోను సంతోషం మన స్నేహితుని వలె యుండాలి. సంతోషం ఆరోగ్యానికి కారణం అని సోలోమోను చెప్పాడు. ఈ సత్యాన్ని తన తండ్రియైన దావీదు నుండియు, దేవుని నుండియు కూడ అతడు నేర్చుకొని యుండవచ్చును. దావీదు ఇట్లు చెప్పాడు: "దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు" (కీర్తన 1:1-2). దేవుని గూర్చియు ఆయన వాక్యమును గూర్చియు యున్న జ్ఞానమే సంతోషమని అతడు చెప్పుచున్నాడు.

మన స్వభావముపై కూడ మన సంతోషం ఆధారపడి యుంటాది. యేసు యిట్లు చెప్పారు: ''నా యందుమీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాను" (యోహాను 16:33). కొందరు సంతోషాన్ని వెదుకుతారు. గాని ఎన్నడు దానిని కనుగొనరు. దేవుడు మనలను సంతోషంగా యుండాలని కోరుచున్నారు. మనం సంతోషంగా యుండాడానికి ఆయన సహాయం చేయును (ఫిలిప్పీ 4:4).

-షాన్ జేక్సన్.

# "దేవుడు జతపరిచితేనే...

## Only When God Ties the Knot

- Glenn Colley.

బైబిలు దేవుని వాక్యము గనుక ప్రతి సత్కార్యమునకు మనలను సిద్ధపరచు సమర్థత కలిగియున్నది (2 తిమో 3:17). దానిలో మనకు జీవముకు భక్తికి కావలసిన వన్నీ ఆయన దయచేసియున్నారు (2పేతురు 1:3). వివాహముకూడ అందులో ఒక భాగమై యున్నది. వైవాహికి జీవితంలో దేవుని సంతోష పెట్టే బాధ్యత ప్రతిక్రైస్తవుడు కలిగియున్నాడు.

ఇద్దరి జీవితాలు వివాహములో ఏకమై లీనమవుతాయి. ఇదెట్లు సంభవిస్తాది? దేవుడే వారిని ఏకపరుస్తారు. వివాహం అంటే దంపతులగా స్త్రీ పురుషులు ప్రభుత్వ రికార్డులలో నమోదు చేయబడడం కాదుగాని దేవుడు తన రికార్డులో వారిని భార్యభర్తలుగా గుర్తిస్తారు. ఆయనదే అసలైన రికార్డు! "కాబట్టి వారికను ఇద్దరు కాక ఏక శరీరముగా ఉన్నారు. గనుక దేవుడు జత పరిచిన వారిని మనుష్యుడు వేరు పరచ కూడదని" యేసు చెప్పెను (మత్తయి 19:6).

పాపసంబంధమైన వివాహమును గూర్చి కూడ బైబిలు మనకు తెలియ జేయుచున్నది. మత్తయి 19:9లో "వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరి యొకతెను పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయు చున్నాడనియు, విడనాడబడిన దానిని పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయు చున్నాడనియు" యేసు చెప్పెను. దేవుడు అబద్ధ మాడ జాలడు గనుక (హెబ్రీ 6:18), వ్యభిచారులుగా పరిగణింపబడబోవు వివాహ బంధములో యున్న ఇద్దరు వ్యక్తులను ఆయన జత పరచజాలడు. అట్లు చేస్తే అసంగతమే! దేవుని తత్వానికది వ్యతిరేకమే, స్వవిరుద్ధమే అవుతాది. చట్టా రీత్యాన వారు వివాహము చేసికొంటే చేసికొనవచ్చును గాని దేవుడు వారిని జత పరచరు. గనుక వివాహ విషయంలోని సూత్రం యేమంటే, దేవుడు వారిని జతపరచునా? కాదా? స్త్రీ పురుషులిద్దరు, దేవుడు మనల్ని జతపరచారా? లేదా? యని ఆలోచించాలి.

వివాహము జీవితాంతము వరకు యుండే బంధము గనుక మన త్రోవకు వెలుగును మన పాదములకు దీపమునైన దేవుని వాక్యమును బట్టి నడుచుకొనాలి.

- గ్లెన్ కాలీ.

# ముగ్గురు సుంకరులు

## (Three Publicans)

- Tomijo Brown.



ముగ్గురు సుంకరులను గూర్చి చెప్పక ముందు, క్రీస్తు కాలము నాటి యూదులు వారిని ఎట్లు పరిగణించేవారో తెలిసికోవాలి. రోమా ప్రభుత్వానికి ప్రజల నుండి పన్నులు వసూలు చేసే బాధ్యత వారికి అప్పగింప బడెను. ప్రభుత్వానికి రావలసిన దానికంటే పైగా వారు పన్నువసూలు చేసేవారు. ప్రజలనుండి వారు చాల ఎక్కువ మొత్తములో పన్నువసూలు చేసేవారు. గనుక ప్రజలు వారిని ద్వేషించేవారు.

పక్షవాయువు గలవానిని యేసు స్వస్థత పరచినప్పుడాయన సుంకపుమెట్టు దగ్గర కూర్చుండియున్న మత్తయిని (లేవీని) చూచెను. "నన్ను వెంబడించుము" అని ఆయన అతనితో అనగా మత్తయి సమస్తమును విడిచిపెట్టి ఆయనను

వెంబడించెను. (మత్తయి 9:9; మార్కు 2:13-17;లూకా 5:27-32).

తన వ్యాపారం అంతా సక్రమంగా చక్కబెట్టుకొన్న తరువాత మత్తయి ఆయనను వెంబడించలేదు. గాని తక్షణమే ఆయనను వెంబడించెను. అతడు పన్నువసూలు చేయు వారందరి వలె బహుధనవంతుడై యుండవచ్చును. గాని సమస్తమును విడిచి పెట్టి యేసుతో వెళ్లెను. అది అట్లుండగా మనమైతే మనకున్న సమస్తము మనకే యుండాలని కోరుతు యేసును వెంబ డించుటకు సంశయించుచున్నాము (లూకా 18:23).

సుంకరులందరి వలె మత్తయి పాపుల లెక్కలో చేర్చబడినవాడు. పరిసయ్యులు శాస్త్రులు యేసు మత్తయి తోనూ అతని మిత్రులతోను భోజనము చేయు చుండగా చూచి, "మీ బోధకుడు సుంకరుల తోను పావులతోను కలిసి యెందుకు భోజనము చేయుచున్నాడని ఆయన శిష్యుల నడిగిరి" (మత్తయి 9:11). ఆయన ఆ మాటవిని "రోగులకే గాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు గదా! అయితే నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతి మంతులను పిలువరాలేదు'' అని చెప్పెను. (మత్త 9:12-13).

పరిసయ్యులు శాస్త్రులు కూడపాపులే, గాని వారి స్వనీతిని బట్టి దానిని గుర్తెరిగిన వారుకారు. వారు తమ కంటిలో యున్న దూలమును గాక ఇతరుల కంటిలో నున్న నలుసును వెదకు చుండిరి.(మత్తయి 7:5). మనం పాపులమని, అనేక పొరబాట్లు బలహీనతలు మనలో యున్నవని మనం గుర్తెరగాలి. మన జీవితాలు ఎన్నడు పరిపూర్ణమైనవి కావు. అయినను యితరులకు దేవుని గూర్చిన సహాయాన్ని అందించాలి.

మత్తయి సుంకరి యైనను యేసు అతనిలో కొంత ప్రత్యేకత కనుగొనెను. పాపులకు సువార్త నందించుటలో అది ఉపయోగపడును.

లూకా 18:9-14 లో మనం ఇద్దరు మనుష్యులు, పరిసయ్యుడు, సుంకరి ప్రార్థన చేయడం చూస్తాము. పరిసయ్యుడు తనను గూర్చి తాను గర్వపడుచు ప్రార్థన చేయుచుండెను. తానేమేమి చేయుచున్నాడో చేయుటలేదో దేవునికి ఒకజాబితాను వర్ణించాడు. తాను చోరులు, జారులు, వ్యభిచారులు, చివరకు ఈ సుంకరివలెను లేనందుకు దేవుని స్తుతించాడు. బహాశ అతడీ పాపములనేమీ చేయడం లేదు. గాని అతడు వాటిని చేసినవాని కంటే ఘోరమైన అపరాధములో యున్నాడు. వేషధారణ! (మత్త6:5). అతడు తన హృదయంలో యున్న గర్వాన్ని అహంకారాన్ని, దురభిమాన ద్వేషాన్ని చూడడం మరచి యితరులలో వాటిని చూడడం మొదలపెట్టాడు. తాను చేయుచున్న వాటితో తన్నుతాను కొలుచు కొనుట మరచి తాను చేయలేని వాటితో పోల్చుకొన్నాడు.

సుంకరి అయితే తన ప్రార్ధనలో ఎవరిని గూర్చి తీర్పు తీర్చలేదు. గాని దేవునికి తన భక్తిని గౌరవాన్ని దీనత్వమును వ్యక్తపర్చాడు. దేవుని సన్నిధిలో భయంతో తలవంచుకొన్నాడు. అట్లే కొందరు క్రైస్తవులు అసహనపరులు, యితరులను విమర్శిస్తారు. వారు తమ బలహీనతలను పాపములను గమనించుట కొరకు తమ్మును తామే పరిక్షించుకోవాలి.

యేసును హత్తుకొనిన మరియొక సుంకరి జక్కయ్య. జక్కయ్య ఎంతపొట్టి వాడంటే అతడు యేసును చూచుటకు ఒక మేడిచెట్టెక్కాడు (లూకా 19:1-10). జన సమూహము వలన అతడు యేసును చూడలేక చెట్టుఎక్కాడు. ఆయన అతని దగ్గరకు వచ్చే వరకు అతడు కనిపెట్ట లేదు. గాని అతడు పరుగెత్తిచెట్టు ఎక్కిచూచాడు. వెంటనే యేసు అతని దీవించి అతని యింట బస చేయుటకు వెళ్లారు.

మనం తక్కువ వారమని, క్రీస్తుకు దూరముగా యుండడానికి ప్రయత్నిస్తాము. దేవునికి క్రీస్తుకు దగ్గరగా వచ్చుటకు బదులు, మన అసామర్ధ్యమును గూర్చి మనం సాకులు చెబుతాము.

జక్కయ్య తన ఆస్థిలో సగము భాగము బీదలకిచ్చుటకు సంసిద్ధుడయ్యాడు. ఎవని యొద్దనైనను అన్యాయముగా ఏమైనను తీసికొంటే అతనికి నాలుగంతలు తిరిగి ఇచ్చుటకు నిశ్చయించుకొన్నాడు. కొందరు క్రైస్తవులు తమ ఆదాయములో సగము మట్టుకు బీదలకు ఇచ్చుచుందురు. సువార్త కొరకు ఇచ్చుచుందురు. తన పంట సమాకూర్చు కొనుటకు పెద్ద కొట్లను కట్టించాలని సంకల్పించిన వానివలెగాక యేసుకు ఎక్కువ ఇయ్యాడానికి జక్కయ్య సిద్ధపడెను. (లూకా 12:13-21).

ఈ ముగ్గురు సుంకరులనుండి మనం నేర్చుకొనగల ప్రాముఖ్య పాఠము లేవనగాః

1). యేసును వెంబడించుటకు మత్తయి సమస్తమును విడిచి పెట్టడానికి సిద్ధపడ్డాడు. అవుసరం అయితే మనము అట్లేచేయాలి.

2). ప్రార్థించు సుంకరి దేవుని దగ్గర భయభక్తులు కలిగియున్నాడు. మనంకూడ అట్లే యుండాలి.

3). యేసుకు సమీపముగా యండుటకు జక్కయ్య చేసిన ప్రయత్నం మనకు ఆదర్శప్రాయము. ప్రభువుకు దగ్గరగా యుండడానికే మనం ఎల్లప్పుడు ప్రయత్నించాలి.

మనం క్రీస్తు కొరకు జీవించుటలో ఈ ముగ్గురు సుంకరులు మనకు మంచి మాదిరిగా యున్నారు. ఈ ముగ్గురు సుంకరుల జీవితాల్లోని మంచి లక్షణాలు మనకు లేకపోతే, క్రీస్తు అనుచరులము కాలేము. ఆయనను వెంబడించ లేము.

*- టామిజో బ్రౌన్*

# వృద్ధులైన తల్లి దండ్రులను ఆదుకొనుట

## (Providing For Older Parents)

- John Gipson.

తల్లి దండ్రులు పిల్లలను సరియైన రీతిలో పెంచకపోతే వారువృద్ధులైనప్పుడు దుఃఖించ వలసివస్తాది. చాల మంది వృద్ధులు తమ పిల్లలనుండి ఎవ్విధమైన ఆదరణ పొందరు. అందువలన వారి బాధ్యతను సంఘము ప్రభుత్వము భరించవలసి వస్తాది.

నిజానికి వృద్ధుల బాధ్యత వారి బిడ్డలదే. అపో.పౌలు ఇట్లుచెప్పుచున్నాడు: "ఏ విధవరాలికైనను పిల్లలుగాని, మనుమలుగాని యుండిన యెడల వీరు మొదట తమ యింటివారి యెడల భక్తి కనుపరచుటకును తల్లి దండ్రులకు ప్రత్యుపకారము చేయుటకును నేర్చుకొనవలెను. ఇది దేవుని దృష్టికి అనుకూలమైయున్నది"(Iతిమో 5:4).

మరల Iతిమోతి 5:8లో "ఎవడైనను స్వకీయులను విశేషముగా తన యింటివారిని సంరక్షింపకపోయిన యెడలవాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడగును" అని అతడు తెలియపర్చాడు.

యూదుల మతానాయకులు, తమ అనుచరులు తలిదండ్రుల యెడల తమ బాధ్యతను ఉపేక్షించు చున్నందు వలన యేసు వారిని నిశితంగా ఖండించారు.(మార్కు 7:9-13).

యోసేపు వృద్ధుడైన తన తండ్రిని సంరక్షించాడు. యేసు కూడ తన తల్లిని ఆదుకొన్నారు. మనలో ప్రతివారు వృద్ధ తల్లిదండ్రులను సంరక్షించాలి. క్రైస్తవులు తమతల్లి దండ్రులను ఉపేక్షిస్తే అది మంచిదికాదు. సాకులు మాని బైబిలు చెప్పుచున్నట్లు చేయాలి.

- జాన్ గిప్సన్.



# "ఎవనికి ఏమియు అచ్చియుండవద్దు

## (Owe No Man Anything)

**రోమా 13:8**

- DON NORWOOD.

ఈ రోజుల్లో డబ్బు అప్పుతెచ్చుకొనడం చాల సులువైపోయింది. ఇది అనేక విధాలుగా మంచిదే అయినప్పటికీ, అవసరాన్ని మించి ఖర్చులు చేసే ప్రమాదం ఇందులో యున్నది. సులభంగా అప్పుదొరుకుచున్నదిగదాయని శక్తికి మించి ఖర్చు చేసేస్తే అప్పుల ఊబిలో చిక్కుకొనే ప్రమాదమున్నది. అప్పుడతడు తీవ్రసమస్యలను ఎదుర్కొనును. క్రైస్తవుడిట్లు చేస్తే అతడు ప్రభువు వాక్యానికి అవిధేయుడై పాపము చేయుట యేగాక అతడు ఆందోళనకు, అపసమ్మకానికి, చెడ్డపేరుకు గురియౌతాడు. అతని కుటుంబములో ఆనందాన్ని కోల్పోతాడు. తీర్చలేని అప్పులు చేస్తే యిది ఒకడు భరించవలసిన భారీ మూల్యము.

"ఎవనికి ఏమియు అచ్చి యుండ వద్దు.... " (రోమా 13:8). ఈ వచనం యొక్క అర్థం యేమిటి? మొదటిగా, మాట ప్రకారం అనుకొన్న సమయానికి తీర్చేస్తే అప్పు తీసికొనడం తప్పుకాదు. పరిస్థితులు అనుకూలించకపోతే సమయానికి అప్పు తీర్చ లేకపోతే అప్పిచ్చిన వాని యొద్దకు వెళ్లి అప్పుతీర్చ గల సమయాన్ని పొడిగించు కోవలెను. నీవు డబ్బు అచ్చియుండి దాన్ని తీర్చడానికి ఏ విధమైన ప్రయత్నము చేయంకపోతే నీవు దేవుని యెడల అప్పుఇచ్చినవాని యెడల పాపముచేసిన వాడవవుతావు.

యిది తీవ్రమైన సమస్య, దీనిని బట్టి ఒకడు తన ఆత్మను పోగోట్టుకొనును, అతని పేరు ప్రవర్తన పాడగును. "గొప్ప ఐశ్వర్యము కంటే మంచిపేరును, వెండి, బంగారముల కంటే దయయు కోరదగినవి" యని బైబిలు చెప్పుచున్నది (సామె 22:1). "యోహోవా యందు భయభక్తులు కలిగి యుండుట వినయమునకు ప్రతిఫలము. ఐశ్వర్యమును ఘనతయు జీవమును దాని వలన కలుగును" (సామె 22:4). "భక్తిహీనులు అప్పుచేసి తీర్చక యుందురు" (కీర్తన 37:21). అప్పుచేయు ప్రతివాడు దేవుడు చెప్పిన మాటలను గ్రహిస్తే అతనికి లాభము.

ఒకడు అప్పుచేసి దానిని తీర్చకపోతే అతడు తనకును, అప్పిచ్చిన వానికిని హానిచేసిన వాడవుతాడు. అతడు క్రైస్తవు డయితే తాను ధరించిన పరిశుద్ధ నామమునకు అపనింద కలుగజేసిన వాడవుతాడు.

- డాన్ నార్వుడ్.

# నీ యింటిలో వారేమేమి చూచిరి?

## What Have Thay Seen In Your House?

- Bobby Dockery



రాజైనా హిజ్కియా మంచివాడే గాని ఒక పొరబాటు చేసాడు. అతడు రోగము నుండి బాగైన తరువాత బబులోను రాజు అతని అభినందించుటకు తన దూతలను పంపెను. వారు రాగానే హిజ్కియా వారిని సకల గౌరవ మర్యాదలతో సత్కరించెను. హిజ్కియా వారిని తన యింటిలోపలికి రప్పించి, తన నగరునందేమి, రాజ్యమందేమి కలిగిన వస్తువులలో దేనిని మరుగు చేయక సమస్తమును వారికి చూపించెను. ఈసంగతి విని ప్రవక్తమైన యెషయా రాజునొద్దకు వచ్చి "నీ యింటిలో వారు ఏమేమి చూచిరని?" అతని నడిగెను (2 రాజులు 20:15).

బబులోను దూతలు హిజ్కియా దగ్గర

చూచిన ఆ సంపదను బట్టివారు మరల వత్తురని యెషయా రాజుకు హెచ్చరిక చేసాడు. వారు దండెత్తి యూదా జనాంగమును ఓడించి, రాజు యొక్క ధనాగారమంతటిని ఎత్తుకొనిపోవుదురు. హిజ్కియా యొక్క కుమారులు, మనుమలు కూడ బానిసల వలె బబులోనుకు కొనిపోబడుదురు. తన సంపాదనమును, ఆస్థితిని అహంకారముతో ప్రదర్శించి నందున హిజ్కియాతన యింటి నాశనమును గూర్చిన విత్తనములు నాటెను.

"నీయింటిలో వారేమేమి చూచిరి?" యనే ప్రశ్నను నేటి తలిదండ్రులు ఆలోచించాలి. హిజ్కియా వలె చూడకూడని సంగతులను పిల్లలు చూచేటట్లు నేడు తల్లి దండ్రులు చేయు చున్నారు. యిది దుః ఖాంతము, వారు నిత్యసంపదను పోగొట్టుకొనే ప్రమాదములో యున్నారు.

1). **యితరులు నీయింటిలో యేమి చూచుచున్నారు?** మన యిళ్లలో యేమి జరుగుచున్నదో మన మిత్రులు ఇరుగుపొరుగు వారు గమనిస్తారు. క్రీస్తు యొక్క ప్రభావము మన యిండ్లలో వారు చూడాలి. "అన్యజనులు.... మీ సత్క్రియలను చూచి, వాటిని బట్టి దర్శన దినమున దేవుని మహిమ పరచునట్లుగా వారి మధ్యను మంచి ప్రవర్తన గలవారై యుండవలెనని'' బైబిలు చెప్పుచున్నది(I పేతురు 2:12). క్రైస్తవ సూత్రములకు గృహములో ప్రాధాన్యత ఇయ్యవలెను. అనేక గృహాల్లో నేడు క్రైస్తవ లక్షణాలు కనబడుటేలేదు. విచారం!

2). **మీ పిల్లలు మీ యింటిలో యేమి చూచుచున్నారు?** పిల్లలు ఎంతచిన్న వాళ్లయినా వారికి పెద్ద కళ్లుంటాయి. వారు చూచేది ఎక్కువ, మరచిపోయేది తక్కువ. యింటిలో వారు చూచుసంగతులను బట్టివారి నిత్యత్వము నిర్ణయించబడ్తాది. వారేమి చూస్తున్నారు? లైంగిక అవినీతా? భార్యభర్తల మధ్య ఘర్షణా? కొట్లాటలా? అసభ్య సంభాషణా? అశ్లీల పుస్తకములా? మత్తుపానీయములా? ఇవన్నీ మీ బిడ్డల భవిష్యత్తును నిర్ణయించే సంగతులని గ్రహించాలి.

3). **దేవుడు మీ యింటిలో యేమి చూచుచున్నారు?** మన జీవితమంతా ప్రతి దినం దేవుని ఎదుటే జీవిస్తాము. ఆయన దృష్టికి మరుగైనది యేదీలేదు. "ఆయన దృష్టికి కనబడని సృష్టి ఏదియులేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్ప వలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా యున్నది"(హెబ్రీ 4:13).

దేవుడు నీపొరుగువారు, నీ పిల్లలు మీయింటిలో యేమేమి చూచుచున్నారు? యిది నిత్యత్వాన్ని నిర్ణయించే ప్రశ్నయే!

– బాబీ డోక్రి.

# ఉజ్జానుండి మూడు పాఠములు

## Three Lessons From Uzzah

I సమూయేలు 6:1-11; 1దినవృ 15:1-16

-Ancil Jenkins.

ఉజ్జా అను వింత పేరు గల మనుష్యుడు మనకు శక్తి వంతమైన మూడు పాఠములు నేర్పుచున్నాడు. అతడు మరణించిన విధానమును బట్టి మాత్రమే అతడు ప్రఖ్యాతమయ్యాడు. దేవుని ఆలయములో నున్న అతి పవిత్రమైన నిబంధన మందసము ఒక బండిమీద యెరూషలేమునకు తీసికొని రాబడుచుండెను. బండిమీద నుండి అది తొణికిసలాడగా అది పడిపోకుండా ఉజ్జా తన చెయ్యిచాపి దానిని ఆపుచేయజూచెను. దేవుడు అతని మొత్తగా వెంటనే అతడు చచ్చెను.

పవిత్రమైన దానిని సామాన్యముగా ఎంచుటలో గల ప్రమాదమును ఉజ్జా మనకు తెలియ జేయుచున్నాడు. ఫిలిష్తీయులు నిబంధన మందసమును తిరిగి పంపించి వేసిన తరువాత అది అబీనాదాబు తోను అతని వంశస్థులతోను 150 సంవత్సరము లుండెను. ఇంకా అబీనాదాబు కుమారుడగు ఉజ్జా బహుశా వాళ్లయింటిలో నున్న నిబంధన మందసముతో పెరిగెను. వారి యింటిలో నున్న కుర్చి, బల్లల వలె ఈ మందసము కూడ ఒకవస్తుసామగ్రి వలె అతని కగుపడెను. అందువలన అతడు అనాలోచితంగా దానిని పట్టుకొన్నాడు.

తరచు ఒకే సంగతులను చూస్తున్నందువలన అదే రకమైన ప్రమాదమునకు మనం గురికాగలం. దేవుని సముఖమునకు మనము తరచు వస్తు ఆయన యొక్క గంభీరతను నిర్లక్ష్యం చేయుట సాధ్యము కాదా? ఒక్కోసారి పవిత్రమైన పదములు, పనులు పరిహాసముగా పరిగణింప బడవచ్చును. ప్రశస్త గీతములను చులకనగా మనం తీసి వేయడం జరుగుతుంది. మనం జీవిస్తుయున్న సంగతులను గూర్చి భక్తిభావములు పెంపారు చేసుకోడం కష్టమవుతాది. దేవుడొక్కడే భీకరుడు (కీర్త 68:35).

పాఠం పర్యము వలన కలుగు ప్రమాదమును గూర్చి ఉజ్జామనకు బోధించుచున్నాడు. ఒకటిన్నర శతాబ్దముల మట్టుకు ఆమందసము కదల్చబడలేదు. దావీదు దానిని యెరూషలేముకు

తరలించాలను కొన్నప్పుడు, యిది వరకు అది ఏలాగు తరలించబడేనో ఎవరో ఒకరు గుర్తుంచుకొని యుండవచ్చును. ఫిలిష్తీయులు దానిని బండి మీద ఎక్కించి ఆవులతో దానిని తోలించి ఇశ్రాయేలీయులకు తిరిగి పంపిచేసారు. (Iసమూయేలు 6:7,8). ఈ ఆచారాన్ని అధిగమించే కారణం దావీదుతో యున్నవారికి యేమి అగుపడలేదు. వారు లేఖనమును వెదికినట్లయితే మందసమును ఒక చోట నుండి మరొక చోటికి యేలాగుమార్గాలో దేవుడు చెప్పిన విధానాన్ని కనుగొనియుందురు (నిర్గమ 25:12-15;సంఖ్యా 4:15). ఆమందసము ఒకబండి మీద యుంచకపోతే ఉజ్జా చనిపోయి యుండక పోవచ్చును. దేవుడు పలికినప్పుడు పారంపర్యాన్ని ప్రక్కనబెట్టాలి.

అవిధేయత వలన కలుగు ప్రమాదాన్ని ఉజ్జా మనకు తెలియ జేయుచున్నాడు. దేవుడు ఉజ్జాను చంపుటలో ప్రజల తిరుగుబాటును గూర్చి ఆయన కున్న ఆగ్రహం తెలియ జేయుబడింది (Iదినవృ 15:13). మందసమును పట్టుకెళ్లడానికి దేవుడు బండిని వినియోగించడాన్ని బహిష్కరించ లేదు. గాని దాన్ని ఎట్లు పట్టుకెళ్ళాలో ఆయన తెలియ జేసారు. ఆయన విపులంగా యిచ్చిన ఆజ్ఞనుండి మరలుట అవిధేయతయే.

- ఏన్సిల్ జెంకిన్స్.

## The world we Make

We make the world in which
we live
By what we gather and what
we give,
By our daily deeds and the
things we say,
By what we keep or we cast
away.

We make our world by the
beauty we see
In a skylark's song or a lilac
tree,
In a butterfly's wing, in the
pale moon's rise,
And the wonder that lingers
in
midnight skies.

We make our world by the life
we lead,
By the friends we have, by the
books we read,
By the pity we show in the
hour of care,
By the loads we lift and the
love we share.

We make our world by the
goals we pursue,
By the heights we seek and
the higher view,
By hopes and dreams that
reach the sun
And a will to fight till the
heights are won.

What is the place in which we
dwell,
A hut or a palace, a heaven or
hell
We gather and scatter, we
take and we give,
We make our world - and
there we live.

- Alfred Grant Walton

# మట్టపు గుండును బట్టి నిర్మించుట

## (Building according to Plumb)

-Michael L.king.

ఇశ్రాయేలీయులు తమ ఆత్మీయ దృక్పథాన్ని నిలుపుకొనుట కొరకు కష్టపడిన కాలమున్నది. వారు నిజదేవుని విడిచి దేవతార్చనను, అన్యుల మార్గమును అనుసరించ మొదలిడారు. దేవుడు తన సేవకుడైన ఆమోసు ద్వారా తన చట్టాన్ని వారికి మరల తెలియ జేసారు: "యెహోవా తాను మట్టపుగుండుచేత బట్టుకొని గుండుపెట్టి చక్కగా కట్టబడిన ఒక గోడ మీద నిలువబడి ఇట్లు దర్శన రీతిగా నాకు కనపరచెను. యెహోవా సెలవిచ్చిన దేమనగా - నాజను లగు ఇశ్రాయేలీయుల మధ్యను మట్టపుగుండు వేయబోవు చున్నాను. నేనికను వారిని దాటిపోను" అని ఆమోసుతో చెప్పెను (ఆమోసు 7:78).

మిత్రుడా, మట్టపుగుండు 'దేవుని వాక్యమనే' ఉన్నత స్థావరం నుండి వ్రేలాడ జేయబడుచున్నది. మానవుల వరకు వ్రేలాడ జేయబడుచున్న ఆ గుండు దేవుని వాక్యమే. దేవుని వాక్యాను సారముగా మానవుడు తన జీవితాన్ని నిర్మించుకొన్న యెడల అతని జీవితం తిన్నగా యుండును. అతనివలె జీవించ నెంచుకొనిన వారితో సమన్వయించి యుండును. ఒకని జీవితం, బోధ దేవుని పరిమాణమునకు విరుద్ధముగా యున్న యెడల అది అక్రమ నిర్మాణమని పరిగణింప బడును (2థెస్స 3:6). దేవునితోను ఆయన ప్రజలతోను సవాసము కలిగి యుండాలంటే దేవుని వాక్యామే దాని నిజమైన ఆధారము (Iయోహాను 1:7-9).

గొప్ప నీతిగల దేవుడు అవినీతిగల ప్రజలను రక్షించు నిమిత్తము తన నీతిగల వాక్యాన్ని మనకిచ్చారు. నీతిగల మట్టపు గుండుమనలను రక్షించును, ఆయన చిత్తప్రకారము మన జీవితాలను నిర్మించుటకు సహాయపడును (యోహాను 17:17). ఆయనకు మన జీవితాలను నడిపించుటకు అవకాశమిస్తే, మనలను తప్పక గొప్ప పనిముట్టులుగా వాడుకొనును. "యోహోవాయిల్లు కట్టించని యెడల, దాని కట్టువాని ప్రయాసము వ్యర్థమే" (కీర్తన 127:1).

- మైకేల్ కింగ్.


# విడిచి వెళ్లిపోయిన దేమా

(Demas, The Forsaker)

- Maxie B. Boren.

అపొ.పౌలు కైసరుకు విజ్ఞాపన చేసిన తరువాత (అపొ. కా. 25:11-12) రోమా పట్టణమునకు పంపబడెను. అది గొప్ప విపత్తులతోను, ప్రమాదములతోను కూడుకొనిన ప్రయాణము (అపొ. కా. 27:1-28:16). అక్కడకు చేరుకొగానే అతడు గృహ నిర్బంధములో యుంచబడెను. అతడు తన అద్దెయింట రెండు సంవత్సరముల మట్టుకు కాపురముండెను. అది క్రీ॥శ 61-62 సంవత్సరముల కాలము. ఆసమయములో అతడు ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలస్సయులకు, ఫిలేమోనుకు పత్రికలు వ్రాసెను.

పైనుదహరించిన వాటిలో రెండు ప్రతికలలో పౌలు దేమాయను క్రైస్తవుని గూర్చి వ్రాసెను. కొలస్స 4:14లో "లూకా అనుప్రియుడైన వైద్యుడును, దేమాయు మీకు వందనములు చెప్పుచున్నారని పౌలు అతని



గూర్చి వ్రాసెను. మరల ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో 24వచనంలో, ''క్రీస్తు యేసునందునాతోటి ఖైదీయైన ఎపఫ్రా, నా జతపనివారైన మార్కు అరిస్తార్కు, దేమా, లూకా వందనములు చెప్పుచున్నారు" అని అతడు వ్రాసెను.

గాని 5,6 సంవత్సరముల తరువాత (క్రీ॥శ 67-68లో) పౌలు రెండవ మారు రోమాకు కొని పోబడినప్పుడు, దేమాయొక్క పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పౌలు హతసాక్షివలె మరణించక ముందు తిమోతికి వ్రాస్తు, "నా యొద్దకు త్వరగా వచ్చుటకు ప్రయత్నము చేయుము, దేమా యిహలోకమును ప్రేమించి నన్ను విడిచి థెస్సలోనికకు వెళ్లెను" అని వ్రాసాడు.

దేమాను గూర్చి ఈ మాటలు చెప్పుటలో పౌలు యొక్క తాత్పర్యము యేమిటి? అతడు త్రాగుటకును, నాట్య మాడుటకును లోక సంబంధ భోగముల కొరకును వెనుకకు వెళ్లిపోయాడా? పౌలుయొక్క ఉద్దేశ్యం అది కానే కాదు. గాని అతడు ఆత్మీయ జీవితం కంటే ఇహ లోకంలో సజీవునిగా యుండుటను ఎక్కువ ప్రేమించాడు. అతడు పౌలుతో కూడ యుంటే, పౌలుతో బాటు తనను కూడ రోమీయులు చంపుతారని తలంచి యుండవచ్చును. అందువలన అతడు పౌలును విడిచి థెస్సలోనికకు వెళ్లిపోయాడు.

క్రీస్తు కొరకు పౌలు సమర్పించుకొన్న రీతిగా దేమా సమర్పించుకోలేదు. పౌలు యేసు నామము నిమిత్తము బంధింప బడుటకు మాత్రమే గాక చనిపోవుటకును సిద్ధపడియున్నాడు (అపో. కా. 21:13). ''మరణపర్యంతము నమ్మకముగా యుండుము, నేను నీకు జీవకిరీటము నిచ్చెదనని" యేసు చెప్పారు. (ప్రక2:10). ఈ రకమైన సమర్పణ దేమాలో లేకపోయింది.

దేమా అంతమువరకు సహించలేక పోయాడు (మత్త 24:13). పరలోకంలో నిత్యజీవనం కంటే భూలోకంలో ప్రాణాలను కాపాడుకొనడమే అతనికి ముఖ్యం (ప్రక 2:7,11,17,26;3:5). ఏదిఏమైనా ప్రభువును ఎన్నడు ఎడబాయకుండా మనం జీవించాలి! అప్పుడే జీవకిరీటం!

– మేక్సీబోరెన్.



# సంఘావతరణము

(The Origin Of the Church)

- J. C. Choate.



సంఘము అకస్మాత్తుగా అవతరించ లేదు. అది ముందుగా ఆలోచించబడి, ప్రవచింపబడి, వాగ్ధానము చేయుబడి, స్థాపించబడెను. దీనినంతటినీ బైబిలు విపులముగ విశదీకరించు చున్నది.

మొదటిగా సంఘము జగత్తు పునాది వేయబడకమునుపే దేవునిచే నిర్ణయించ బడెను. దీనిని పౌలు ఎఫెస్సులోనున్న పరిశుద్ధలకిట్లు తెలియజేసెను: "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో

మనలను ఏర్పరచు కొనెను'' (ఎఫెసీ 1:3-6). ఎఫెస్సులో నున్న సంఘమునకు వ్రాయుచు వారిని దేవుడు జగత్పునాది వేయబడకముందే ఏర్పరచుకొనెనని అతడక్కడ వ్రాయుచున్నట్లు దయచేసి గమనించుము. ప్రపంచములు నిర్మించబడక ముందే దేవుడు సంఘమును గూర్చి ఆలోచించుచున్నట్లు దీన భావము. అనగా ఆ సమయమందు ఆయన దాని నమూనాల నేర్పరచెను. గనుక అది ముందు దేవుని మనస్సు నందు ఉద్భవించెను. ఆదినుండియు దేవునిచే నిర్ణయించబడిన దానిని మనము తక్కువదిగాను, సంకుచితముగాను చేయుట ఎంతయో విపరీతమైన సంగతి.

రెండవదిగా, సంఘము ప్రవచన రీతిగ అనేక పర్యాయములు పలుకబడెను. యెషయా ఇట్లు పలికెను: '' అంత్య దినములలో పర్వతముల పైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తుబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు'' (యెషయా 2:2,3). యోవేలు ఇట్లు పలికెను: "తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మకుమ్మరింతును; మీ కుమారులును, కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ యౌవనస్థులు దర్శనములు చూతురు. ఆ దినములలో నేను పనివారి మీదను, పనికత్తెల మీదను నా ఆత్మను కుమ్మరింతును" (యోవేలు 2:28,29). అటు తరువాత దానియేలు ఇట్లు సూచించెను: "ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆరాజ్యము దానిని పొందిన వారికి గాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగుల గొట్టి నిర్మూలము చేయును గాని అది యుగయుగముల వరకు నిలుచును" (దానియేలు 2:44). ఇప్పుడు కొన్ని అభిప్రాయములను పొందుపరచుదము.

1. స్థాపించబడు రాజ్యము చివరిదినములలో స్థాపించబడును.

2. అది పర్వతములలో స్థాపించ బడును.

3. సమస్త జనులు దానిలోనికి ప్రవాహమువలె ప్రవేశింతురు.

4. సమస్త జనుల మీద ప్రభువు తన ఆత్మను కుమ్మరించును.

5. అది నాలుగవ భూసామ్రాజ్య కాలమున స్థాపించబడును.

6. అది రాజ్యముల నన్నిటిని నిర్మూలించును గాని, అది యుగయుగముల వరకు నిలుచును.

ఇదంతయు ఎక్కడ నెరవేరెను? అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయమును చదువుము.

మూడవదిగా సంఘము వాగ్ధానము చేయబడెను. అది సమీపించి యున్నదని యోహాను చెప్పెను (మత్తయి 3:2). అది త్వరలో రాబోవు చున్నదని, త్వరలో స్థాపించబడబోవు చున్నదని దీని యర్థము. క్రీస్తు ఇట్లు వాగ్ధానము చేసెను: "మరియు నీవు పేతురువు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 16: 18). ఆయన వారి మనస్సులు తెరచి, క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు, యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును, పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నా తండ్రి వాగ్ధానము చేసినది మీమీదికి పంపు చున్నాను; మీరు పై నుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను" (లూకా 24:46-49). ఇప్పుడు ఈ క్రింది వాస్తవములను గమనించుము:

1. రాజ్యము సమీపించి యుండెను.

2. దానిని నిర్మించుటకు మరణ మయినను సరే క్రీస్తు వాగ్ధానము చేసెను.

3. క్రీస్తుతోనున్న వారిలో కొందరు అది స్థాపించబడుసరికి సజీవులై యుందురు.

4. అది బలముతో వచ్చును.

5. సమస్త జనములలో మారుమనస్సు పాపక్షమాపణ ఆయన పేరట ప్రకటించ బడును.

6. అది యెరూషలేమునందు ఆరంభ మగును.

7. అపొస్తలులు యెరూషలేములో పై నుండి శక్తి పొందెదరు.

సంఘస్థాపనము అను అంశము తెలిసికొనువరకు పై నుదహరించబడిన సంగతులను మనస్సునందు ఉంచు కొనుము. అప్పుడు ఇదంతయు నీకు విడమరచబడును.

అపొస్తలుల కార్యముల రెండవ అధ్యాయమును కొద్దిమారులు పఠించుము. బైబిలు వేత్తలందరు సంఘము ఆ అధ్యాయము చెప్పుకాలము నందు స్థాపించబడెనని ఒప్పుకొందురు. అంతేకాదు, అది యెరూషలేము నందు స్థాపించబడెను. అంత్యదినములలో రోమా సామ్రాజ్యకాలములో అది స్థాపించబడెను. శక్తి వచ్చెను, సమస్త జనులకు మారుమనస్సు, పాపక్షమాపణలు ప్రకటించబడెను. అప్పటి నుండియు సంఘము ఉనికి కలిగియుండెను, గనుక దేవుని మనస్సునందున్న సంఘము స్థాపించ బడెను. దాని సంబంధమైన ప్రవచనములు. వాగ్ధానముల నెరవేర్చ బడెను

– జె. సి. ఛోట్.

# మనమే సంఘము!

## (The Church is Us)


- Ron Bryant.

పరలోక రాజ్యపౌరులను గూర్చి చెబుతు యేసు "మీరు లోకమునకు ఉప్పయి యున్నారు." అనిచెప్పెను (మత్త 5:12-16). మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరుచునట్లు వారి యెదుట మీవెలుగును ప్రకాశింపనీయుడి యని కూడ ఆయన చెప్పెను. ఈ లోకంలో ఆయన అనుచరులు ప్రత్యేకంగా యుండాలని, లోకాన్ని రక్షించే వారుగా యుండాలని ఆయన కోరారు.

దేవుని కుమారుని రాజ్యము అంధకార లోకములో నుండి వెలుగులోనికి పిలువ బడిన స్త్రీ పురుషులతో నిండియున్నది. యేసుక్రీస్తు రక్తమువలన వారు దేవునితో సమాధాన పరచబడినవారు. అట్టివారు ఒక బాధ్యతాయుత స్థితికి వచ్చినవారు. యేసు సువార్తను ఈ లోకంలో వ్యక్తిగతంగా ప్రకటించడానికి దేవుని వలన పిలువ బడినవారు.

ఏ పట్టణములో నైనా యున్న సంఘసభ్యులు ఆ పట్టణములో యున్న దేవుని రాజ్యపౌరులు. ఆ పట్టణంలో యున్న సభ్యులు ఎంత బలమైన విశ్వాసులో దానిని బట్టియే ఆ స్థానిక సంఘముండును. ఇంకోమాటలో మనం క్రీస్తుకు చెందిన వారమైతే ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తాము. క్రీస్తు యెడల మనకున్న ప్రేమను, విశ్వాసాన్ని, సమర్పణను లోకం గమనిస్తాది. సంఘము సంఖ్యాపరముగాను, ఆత్మీయముగాను అభివృద్ధి జెందుచున్నట్లయితే, అది వారి వాక్యపఠనం, సహవాసము మొదలైన వాటిపై ఆధారపడియుంటాది. సభ్యులు దాతృత్వము గల వారైతే సంఘము దాతృత్వము కలిగియుండును. సభ్యులు బైబిలును బట్టి నడుచుకొనువారైతే విశ్వాసమందు నిలకడగలవారైతే స్థానిక సంఘమును అట్లే యుండును. నీవు నేను అనుదినం సువార్త ప్రకటించుట వలన అది ఆత్మలను సంపాదించు సంఘమగును. సంఘమే మనము!

- రాన్ బ్రాయన్ట్.



# అనేక చోట్ల యున్న సంఘము

## (The church in many places)

- Royce Frederick.



'సంఘము' 'సంఘములు' అను మాటలు క్రొత్త నిబంధనలో మనకు కనబడ్డాయి. క్రీస్తు స్థాపించిన సంఘము ఒకటా? లేక అనేకములా?

మొదటిగా, సంఘము యొక్క అర్థాన్ని మనం గ్రహించుకోవాలి. క్రొత్తనిబంధన గ్రీకు భాషలో వ్రాయబడెను. సంఘము అనుమాట ఎక్లీషియా అను గ్రీకు పదము నుండి వచ్చినది. పిలువబడిన వారని దాని యర్థము. పిలువబడి సమావేశమైన వారికి సంఘమను పదము వర్తించును. "అయితే మీరు ఇతర సంగతులను గూర్చి యేమైనను విచారణ చేయవలెనని యుంటే అది క్రమమైన సభలో పరిష్కారమగును" (అపో.కా. 19:39). ఇక్కడ సభ అనుమాట ఎక్లీషియా అను పదమే.

సంఘము ప్రజలు. గుడికాదు. క్రైస్తవులు, క్రీస్తుతో సంఘము సమకూడినది. పాపులు సువార్తకులోబడి నప్పుడు వారు క్రైస్తవులగుదురు (అపో.కా. 2:36-41, 11:26). ఏ వూరిలో వున్నా నిజ క్రైస్తవులు ఆవూరిలో యున్న క్రీస్తుసంఘ మవుదురు. క్రీస్తువారికి శిరస్సు (అపో.కా. 2:47; 5:11;14:23,27; రోమా 16:5; ఎఫెసీ

1:22,23). పాత నిబంధనలో ఇశ్రాయేలీయులు అరణ్యములోని సంఘము (అపొ.కా. 7:38). వారు ఐగుప్తు బానిసత్వము నుండి పిలువబడినవారు. మనము పాపములో నుండి పిలువబడిన వారము. క్రీస్తుతో ఏకమై పరలోకము వైపు ప్రయాణించుచున్నాము. క్రైస్తవులు ప్రతి ఆదివారమున కూడుకొని దేవుని ఆరాధించాలని ప్రభువు కోరుచున్నారు. (అపొ.కా.20:7; 1కొరింథీ 16:1,2). మానవ శరీరము లోని అవయవముల వలె మనం ఒకరితో నొకరు సహకరించు కోవాలని ఆయన బోధించుచున్నారు (రోమా 12:38). "ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయు చుండగా.. తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది." (ఎఫెసీ4:16). ప్రజలు సువార్తకు లోబడి నప్పుడు సంఘము పెరుగును.

మనం అసత్యము నుండి పిలువబడిన వారము, అనేక డినామినేషన్ల వలె చెదరి పోవుటకు కాదు గాని ఒకే శరీరముగా ఏకమై యుండి క్రీస్తు బోధను అనుసరించుటకు పిలువబడిన వారము.

క్రీస్తు ఒకే ఒక్క సంఘమును స్థాపించెను. ఆయన ఏడినామినేషన్ను ఆరంభించలేదు (మత్తయి 16:18). సంఘము క్రీస్తు యొక్క ఏకైక శరీరము (ఎఫెసీ1:22,23). క్రీస్తు అనేక డినామినేషన్ల శిరస్సు కాదు (ఎఫెసీ 4:4-5). మనం ఒకే విశ్వాసము నందున్న వారమయితే ఆయన శరీరములో భాగమై యుంటాము.

క్రొత్తనిబంధన 'సంఘములను' గూర్చి కూడ చెబుతాది. ఉదా: గలతీయలో యున్న సంఘములు (గలతీ1:2). యివి వివిధ డినామినేషన్లు కాదు. యివి గలతీయ ప్రాంతములోయున్న స్థానిక క్రీస్తు సంఘములు. అవన్నీ ఒకే బోధను బోధించే వారు. వారి విశ్వాసము ఒక్కటే. (1కొరింథీ1:10). మానవకల్పిత శాఖలు బోధలు విభేదాలను కలుగ జేస్తాయి. మానవకల్పిత సిద్ధాంతములతో దేవుని ఆరాధిస్తే అది వ్యర్థమే (మత్త15:9). ఆయన బోధలో నిలిచి యుంటే నిజంగా ఆయన శిష్యులం. "క్రీస్తు బోధ యందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపని వాడు, ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2యోహాను 9).


క్రీస్తు సువార్తకు నిజంగా లోబడు ప్రతివాడును క్రీస్తును వెంబడిస్తు క్రీస్తు సంఘములో యుండును (రోమా8:1;6:3,4). లోకంలో సంఘములు క్రీస్తును ఎక్కడ వెంబడించినా అక్కడ వారు క్రీస్తు సంఘమే!

**-రోయస్ ఫ్రెడరిక్.**

# సంఘము ప్రాముఖ్యమైనది

## (The Church is Important)

- Dayton Keesee.



క్రీస్తుకు చెందిన సంఘము చాల ప్రాముఖ్యమైనది. దాని యొక్క ప్రాముఖ్యతను నీవు గమనించుట అత్యవసరం.

సంఘము ప్రాముఖ్యమైనదని మనకేలాగు తెలియును? ఏలయనగా క్రీస్తు తన స్వరక్త మిచ్చి సంఘమును కొనెను (అపో.కా. 20:28). నీ రక్తము నీకెంత ప్రాముఖ్యము? నీయింటి కంటె అది ముఖ్యమా? నీకున్న డబ్బు అంతటి కంటె అది విలువైనదా? నీ ఉద్యోగము కంటె అది విలువైనదా? క్రీస్తు రక్తము ఆయన కెంత విలువైనది? దానికి నీవు జవాబిస్తే క్రీస్తుకు సంఘము ఎంత విలువైనదో గ్రహించుకో గలవు. ఏలయనగా సంఘము కొరకు ఆయన తన స్వంత రక్తము నిచ్చారు! నీ రక్తమును సంఘము కొరకు ఇయ్యవలసి వస్తే సంఘము నీ కంత ప్రాముఖ్యమని రుజువగునా? లేక సంఘము అంత ప్రాముఖ్యము కాదని

మోసగించబడ్డావా?


క్రీస్తే సంఘమునకు రక్షకుడు గనుక సంఘము ప్రాముఖ్యము (ఎఫెసీ5:23). క్రీస్తు నీకు నిత్య రక్షకుడు కావాలని కోరుకొను చున్నావా? (హెబ్రీ 13:20). మరణ పర్యంతము క్రీస్తుకు నమ్మకమైన సభ్యుడువుగా యుండాలనుకొను చున్నావా? (ప్రక2:10). క్రీస్తు నిన్ను రక్షించాలంటే ఆయన సంఘ సభ్యుడవై యుండాలి గనుక సంఘము నీకు కూడ చాలా ప్రాముఖ్యమే (అపొ.కా.2: 38-47; 2 పేతురు 1:10).

సంఘము క్రీస్తు శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది గనుక ప్రాముఖ్యమైనది. (ఎఫెసీ 1:23). ఆయన మానవుల కేమి చేయాలనుకొన్నా దానిని సంఘము ద్వారానే చేయును(ఎఫెసీ 3:14-19,ఫిలిప్పీ 1:9-11). సంపూర్ణతను సంపాదించడానికి మనం సంఘములో యుండాలి. ఏలయనగా క్రీస్తు సంఘము యొక్క సంపూర్ణతయై యున్నారు.

సంఘము క్రీస్తు యొక్క శరీరమై యున్నది; క్రీస్తే దానికి శిరస్సు (కొలస్స 1:18). గనుక సంఘము ప్రాముఖ్యము. శిరస్సు నుండి వేరైన శరీరాన్ని మనం చూడలేము. నీ శిరస్సుకు నీ శరీరము ప్రాముఖ్యమా? నీ శరీరముకు శిరస్సు ముఖ్యమా? అట్లే సంఘముకు క్రీస్తుకూడాను!

సంఘముప్రాముఖ్యము కాదంటే, అది రక్తము లేని శరీరము వలె యుండును. రక్త హీనమైన శరీరం చూడ ముచ్చటగా యుండదు. సంఘము కొరకు క్రీస్తు తన రక్తాన్ని యిచ్చి నందున, ఆయన శరీరమైన సంఘము నుండి ఆయన రక్తాన్ని మనం బయటకు తీయలేము. సంఘము అంత ప్రాముఖ్యమైనది. సంఘము ప్రాముఖ్యము కాకపోతే క్రీస్తు రాజ్యములేని రాజు శరీరములేని శిరస్సు, తీగెలులేని ద్రాక్షా వల్లి, గొర్రెలు లేని కాపరి, రక్తము లేని శరీరం అవుతారు. అట్టి తలంపులు భయంకరం, నీ ఆలోచనలలో సంఘము యొక్క ప్రాముఖ్యతను గుర్తించావా?

**- డేటన్ కీస్సీ.**



# యదార్థమైన ఆరాధన

## (True worship)

- Charles Curtis.



" రండి నమస్కారము చేసిసాగిల పడుదము, మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము" (కీర్త 95:6). దేవుని మహిమ పర్చుటే ఆరాధన యొక్క ముఖ్యోద్ధేశము. మనసృష్టి కర్త యెడల భక్తిని ప్రదర్శించు ఒక క్రియ అది. దేవునికి అంగీకార యోగ్యముగా ఆరాధించుట తేలికయైన పని కాదు. యదార్ధ ఆరాధన చేయు కొన్ని సంగతులను మీకు తెలియ జేయగోర్తాను.

దేవుని యెడల మన కృతజ్ఞత భావాన్ని ఆరాధన మరింత లోతుగా ప్రకటింప జేస్తాది. మన అవసరాలను, బలహీనతలను గూర్చి మనకు తెలియజేస్తాది. కొన్ని మత శాఖల సంఘాలు ఆరాధన సమయానికి గంటలు మ్రోగిస్తారు. ఆ గంటల శబ్దము ద్వారా తమ సభ్యులను పిలుస్తారు. క్రైస్తవుల వలె మనం ఆరాధనకు మరి ఉన్నత పిలుపును పొంది యున్నాము. సైన్యముల కధిపతియైన యెహోవాను చూచిన తరువాత యెషయా, "అయ్యో అపవిత్రమైన పెదవులు గలవాడను; నేను నశించితిని;రాజును సైన్యముల కధిపతియైన యెహోవాను నేను కన్నులార చూచితి ననుకొంటిని" యని చెప్పాడు (యెషయా6:5).

మనం దేవుని ఆత్మతోను సత్యముతోను

ఆరాధించు నప్పుడు మన మనోభావములు ఉన్నత స్థాయికి చేరుకొనును. దేవుని యెడల, నశించిన వారి యెడల ప్రేమ అధికమగును. సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును. ఆరాధించు చుండగా దేవుడు చేసిన మేళ్లన్నిటిని జ్ఞప్తికి తెచ్చు కొందుము. ప్రభు రాత్రి భోజనంలో పాలుపొందుచుండగా మనం గతాన్ని, ప్రస్తుతాన్ని, భవిష్యత్తును కూడా జ్ఞప్తికి తెచ్చు కొంటాము. క్రీస్తు సిలువను, మరణాన్ని తలంచు కొంటాము. ఆయన రక్తములో యున్న శక్తిని, శుద్ధి చేయబడుచు యుండే మన అవసరాన్ని గుర్తుంచు కొంటాము.

దైనందిన సాధక బాధ కములనుండి ఆరాధనలో విడుదల మనకు లభించును. ఆరాధించిన తరువాత మనం బలం పొందుతాము, పునరుజ్జీవింప జేయ బడతాము. "మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము" (రోమా8:37). "కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తు యేసు నందు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము పాప మరణముల నియమము నుండి నన్ను విడిపించెను (రోమా8:1-2).

ఆరాధనలో మనం దేవుని గూర్చి లోతుగా తెలిసికొనే తరుణం లభించును. దేవుని వాక్యాన్ని వినుట ద్వారా మన విశ్వాసం బలపర్చబడును (రోమా10:17). దేవుని వాక్యాన్ని నిర్మలమైన హృదయంతో అంగీకరించినప్పుడు మన చింతలన్నీ తీరిపోవును "ఆయన త్రోవలో మనతో మాటలాడుచు లేఖనములను మనకు బోధపరచు చున్నప్పుడు మన హృదయము మనలో మండ లేదా అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి" (లూకా 24:32).

ఆరాధన మనలను దేవుని సన్నిధానమునకు నడిపించును. "ఇద్దరు ముగ్గురు నానామమున ఎక్కడ కూడి యుందురో అక్కడనేను వారి మధ్యన ఉందునని" ప్రభువు చెప్పెను (మత్తయి 18:20). ఆరాధనలో మనం దేవునికి సన్నిహిత మవుతాము. దేవుని వాగ్దానములలో మన నమ్మిక మరింత స్థిరపడును. "ఆనందముగా యింపైన కానాన్ యేగెదన్. పరిశుద్ధ తండ్రి మోమున్ దర్శించెదన్" అని యదార్ధముగా ఆరాధించే వారే పాడగలరు!

**- చార్ల్స్ కర్టిస్**




# దేవుని కిష్టమైన సంఘము

## (A Church that pleases God)

**ఫిలిప్పీ 1; 1-11**

- Earl Edwards.



**I. పరిచయము:**

– పరిశుద్ధాత్మా వేశము వలన నడిపింపబడి పౌలు ఫిలిప్పయిలోయున్న సంఘమును గూర్చి చాలా సంతోషించాడు.

– అంటే దేవుడు కూడ సంతోషి చారనే అర్థము.

– అందువలన దేవునికి ఇష్ట పూర్వకమైన సంఘమును మనం అనుకరించాలి.

**II. దాని సమకూర్పు, ఆర్గనైజేషన్: (1,2 వచ)**

A. **ఫిలిప్పయి సంఘము**

1. పరిశుద్ధులు

2. పెద్దలు

3. పరిచారకులు

**B. నేటి సంఘ పాలన పద్ధతి: ఫిలిప్పి 4:9**

**III. సంఘనాయకులసంతోషము: (3,4,5,9వచ)**

A. పౌలువారిని గూర్చి ఎల్లప్పుడు దేవుని స్తుతించాడు. (3 వచ).

B. వారి మంచి లక్షణాలు

- ప్రేమ 9 వచ

- సువార్తలో పాలిభాగం (5 వ 4:16-18).

C. వారిని గూర్చి మనలను గూర్చి ఆలోచించుకోవాలి.

**IV. సంఘమును గూర్చి పెద్దలు ఆసక్తి: (1,7,8 వచ)**

A. పౌలు, సంఘనాయకులు వారిని గూర్చి ఎల్లప్పుడు ఆలోచించే వారు.

B. వారిని గూర్చి ప్రేమతో ఎదురు చూచే వారు. (8 వచ)

C. నేడు మనం ఎట్లున్నాము?

**V. సంఘమును గూర్చి ప్రార్థించే నాయకులు: (6,9,11 వచ)**

A. పౌలు వారిని గూర్చి ప్రార్థించాడు.

- ఎక్కువ ప్రేమ కొరకు (9 వచ)

- జ్ఞానం కొరకు

- వారు వివేచించ గల్గుటకు

- శ్రేష్టమైన దానిని వారు అంగీకరించే లాగున.

-తీర్పునాడు వారు నిందారహితంగా యందు లాగున (10 వ)

- నీతి ఫలవములతో వారు నింపబడులాగున. (11 వచ)

B. మన కొరకు ప్రార్థించే నాయకులున్నారా?

**VI. <u>ముగింపు:</u>**

- ఈ సంఘములో కొనియాడ దగినది ఎంతైనా యున్నది.

- దేవుని సంతోష పెట్టుటకు మనం ఈ సంఘాన్ని అనుకరించాలి.

- ఎర్ల్ ఎడ్వర్డ్.

## ADMONITION

All the water in the world,
however hard it tried,
Could never, never sink a
ship
Unless it got inside.

All the evil in the world,
the blackest kind of sin,
Can never hurt you one least
bit -
unless YOU let it in.
- Anonymous

# మొదటి మానవుడైన ఆదాము


## Adam, the First man

- Frances Parr.

" దేవుడు తన స్వరూప మందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను" (ఆది.కా. 1:27).

దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వానినాసికా రంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది. కా. 2:7).

పెరిగి పెద్ద వానివలె పుడితే ఏలా గుంటాది? ఈ భూమి అంతటిలోను ఏకైక మానవునిగా దేవునితో సంబంధము కలిగి ఆదాము ఎట్లు భావించెను? సృష్టి యొక్క అందాన్ని గూర్చి, గంభీరతను గూర్చి ఆశ్చర్య పడ్డాడా? దాన్నంతా దేవుడ తనికిచ్చి నప్పుడు తబ్బిబ్బులయ్యాడా? మొదటి మానవుని



పరిస్థితిని మనం ఊహించుకో వచ్చును.

ఆదికాండము 2:19లో ఆ నరుడు ఆదాము అనిపిలువ బడెను. ఆదాము అనగా హెబ్రీభాషలో మట్టి–మన్ను అని అర్థము. మానవ జాతితో సమానమైనది ఆదాము అనుపదము. కొన్ని భాషలలో మానవజాతిలో పురుషుని సూచించుటకు అది వాడబడెను. ఆదికాండము 5: 1–5 వంశావళిలో మొదటి పురుషుడు ఆదాము అని పిలువబడెను.

దేవుడు సృష్టిఅంతాచేసి, ఆదామును ఏదెనువనంలో యుంచి, అతడు పేర్లు పెట్టునట్లు జంతువులన్నిటిని అతని యొద్దకు తీసికొని రావడం. ఆ దృశ్యం ఒకసారి ఆలోచించు. అది దేవునికి మానవునికి సంతోష సమయమే. ఆదాము జంతువులకు ఏ పేర్లు పెట్టెనో అవే నేటికిని వాడుకలో యున్నాయి.

గాని ఆదాముకు సాటియైన సహాయముగా జంతువులేమీ సరిపోలేదు. ఏ ఒక్క జంతువు మానవునికి సాటిరాలేదు. (ఆది.కా. 2:20). మనం కోతిలో నుంచి వచ్చామని కొందరు తప్పుగా అనుకొనుచున్న కోతి కూడా అక్కడే యుండెను!

దేవుడు ఆదాముకు గాఢ నిద్ర కలుగ జేసి అతని ప్రక్కటెముకలలో ఒక దానిని స్త్రీనిగా చేసి ఆదాముకు సాటియైన సహాయముగా యిచ్చెను. ఈ ఆశ్చర్య సృష్టిని చూడగానే ఆదాము యొక్క మాటలలోని అందాన్ని గమనించు "నా యెముకలలో ఒక యెముక, నా మాంసములో మాంసము; ఇది నరునిలో నుండి తీయబడినది. గనుక నారి అనబడును" (ఆదికా 2:23).

తరువాత రెండు వచనాల్లోను యున్న మాటలు చదువరులకు ఆసక్తి కరంగా యున్నాయి. ఒక పురుషుడు, ఒక స్త్రీ ఒండొరులను ప్రేమిస్తు, అందమైన వనంలో కాలం గడపడం నేడు అనేకుల కలలను స్ఫురించు చున్న దృశ్యము!

చిన్న పిల్లలు తలిదండ్రులపై సంపూర్ణముగ ఆధారపడి యుండునట్లు ఆదాము, తన భార్య సమస్తానికి దేవునిపై ఆధారపడి యుండిరి. శోధింపబడి పాపము చేసిన తరువాత వారు దేవునికి అవిధేయులయ్యారని వారు గుర్తెరిగిరి.

వారి శిక్ష, ఏదెను వనం నుండి తోలివేయబడడం అంతా ఆదాము హవ్వలకు భయంకరంగా ఉండి యుండేది. దేవుడు వారికి చర్మము చొక్కాయిలు చేయించినా, వారు తమంతట తామే బ్రతుక వలసి వచ్చింది. ఇట్టిసమయంలో ఆదాము తన భార్యకు హవ్వయని పేరు పెట్టాడు; ఏలయనగా ఆమె మానవాళి కందరకూ తల్లి. వారెన్నడు ఎరుగని అనుభూతి, ఇద్దరు చిన్న బిడ్డలకు తల్లిదండ్రులై యుండుట గదా!


బైబిలులో చెప్పబడకపోయినా, దేవుడు

వారితో సన్నిహిత సంబంధము కలిగే యున్నారు. కయీను తన తమ్ముడైన హేబెలును చంపినప్పుడీ సంగతి మనకు తెలుస్తొంది. వారిద్దరు దేవునికి బలులు అర్పించు చుండిరి. తన తమ్ముని గూర్చి దేవుడు కయీనును ప్రశ్నించగా అతడు ఆశ్చర్యపోలేదు. సరిగదా అతడు ఎదురు ప్రశ్నలడిగాడు. "నా దోష శిక్ష నేను భరింపలేనంత గొప్పది" యని ఆదికా 4:13 లో అతడన్నాడు. దేవుని సంరక్షణ లేకుండా బ్రతుకుభయకంపితమైనదనే తలంపులను అతడు వ్యక్తపర్చాడు.

మానవుల యెడల దేవుడు తన కృపను క్షమాపణను వ్యక్త పర్చుచునే యున్నారు.

ఆదాము హవ్వలు మొదటిగా ఆజ్ఞను అతి క్రమించక ముందే మానవుని విమోచన కొరకు ఒక పథకమును సిద్ధపరచి యుంచెను. పాపపరిహారార్ధ బలిగా తన కుమారుని అర్పించుటకు నిశ్చయించెను. ఆదికాండము 5:3లో దేవుడు ఆదాము హవ్వలకు షేతు అను కుమారుని, తదుపరి కుమారులను కుమార్తెలను అను గ్రహించినట్లు చూడ గలము. ఆ పిల్లలు "తన పోలికెగా తన స్వరూపమందున్నట్లు" అతడు కనుగొనెను.

మొదటి పురుషుడైన ఆదాము మట్టి నుండి చేయబడినవాడు. 930 ఏండ్లు బ్రతికెను. మృతిబొందెను.



1 కొరింథీ 15:22,23 లో అపొ. పౌలు ఆదామును క్రీస్తుతో పోల్చుట మనం చూస్తాము. ఆదాముతో మరణం ఆరంభ మాయెను. క్రీస్తుతో జీవము కలిగెను. ఆదాము పాపము వలన మనందరం మరణిస్తాము. క్రీస్తు యొక్క సిలువ మరణము వలన ఆయన యందు విశ్వాస ముంచువారు నిత్యము బ్రతుకుదురు.

- ఫ్రాన్సెస్ పార్.

# పంపించు దేవుడు

## (A Sending God)

- Cecil May, Jr.

బైబిలు అంతటిలోను దేవుడు ఎవరినో ఒకరిని ఎక్కడకో ఒక చోటకు ప్రత్యేక వర్తమాన మిచ్చి పంపుచున్నట్లు చూస్తాము.

"మీ పితరులు ఐగుప్తు దేశములో నుండి బయలు దేరివచ్చిన దినము మొదలుకొని నేటి వరకు... నేను అనుదినము పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకులందరిని మి యొద్దకు పంపుచు వచ్చితిని" (యిర్మియా 7:25).

మోషేను ఆయన ఫరోయొద్దకు పంపెను. "నా జనులను పోనీయుమని" సెలవిచ్చెను (నిర్గమ 5:1).

నాతానును దావీదు నొద్దకు పంపి "ఆ మనుష్యుడవు నీవే" యని తెలియజేసెను. (1సమూ 12:5).

ఆమోసును బేతేలుకు పంపి "మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" యని ఇశ్రాయేలీయులను హెచ్చరించెను. (ఆమోసు 4:12).

ఆయన బాప్తిస్మమిచ్చు యోహానును యూదాకు పంపి "మారుమనస్సు పొందుడి దేవుని రాజ్యము ఆసన్నమై యున్నదని" చెప్పించెను (మత్తయి 3:2).

"ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము"అని యెరూష లేములో పేతురుచే చెప్పించెను. (అపొ.కా. 2: 32).

ఐతియోపీయ ఘనునికి యేసును గూర్చి బోధించుటకు ఆయన ఫిలిప్పును పంపెను (అపొ.కా. 8:35).


"నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింప బడును; నమ్మ నొల్లని వానికి శిక్ష విధించ బడునని" సర్వ లోకానికి చెప్పుటకు ఆయన నిన్ను నన్ను పంపు చున్నారు. (మార్కు16:16).

నీవు విన్నావా?

నీవు వెళ్లుచున్నావా?

నీవేమి చెబుతున్నావు?

- సిసెల్ మే.



# మానవుడు ఎప్పడు రక్షించబడును?

**At what point is one saved?**

*మార్కు 16:16; రోమా 8:1, యోహాను 3:16*

- J.C. Choate

**I. పరిచయం :**

1. రక్షణను గుర్చి చెప్పే లేఖనాలు అనేక ములున్నాయి.
2. రక్షణ ఒక చోటననో, అది ఇంకొక చోటననో అవి చెప్పుచున్నట్లుగు పడును.
3. అయితే మానవుడు ఎప్పుడు రక్షించబడును?
4. రక్షించ బడినట్లు మనకు తెలియునా?
5. దాన్ని గమనించుదాం.

**II. విశ్వాసము యొక్క ప్రాముఖ్యత :**

1. విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. హెబ్రీ 11:6
2. మనము విశ్వానము ద్వారా కృపచేతనే రక్షింప బడి యున్నాము. ఎఫెసీ 2:7,8
3. విశ్వాసము ద్వారా నీతిమంతుల మని తీర్చబడుదుము (రోమా 5:1)
4. యేసునందు విశ్వానముంచు వాడెవడు నశింప కుండునట్లు దేవుడు తన కుమారుని ఈ లోకము నకు పంపించెను. యోహాను 3:16
5. నీవు విశ్వసించని యెడల నీపాపము లోనే నశింతువు. (యోహా 8:24)

**III. రక్షించబడిన తరువాత నమ్మకముగా యుండవలెను :**

1. నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును (రోమా 1:16,17).
2. మనం విశ్వాసమును బట్టి నడుచు కొనవలెను ( 2కొరి 5:7).
3. మరణ పర్యంతము నమ్మకముగా యుండవలెను (ప్రక 2:10).

**IV. మారుమనస్సు కలిగి జీవించ వలెను :**

1. మారుమనస్సు పొందక పోతే నశిస్తాము (రోమా 1:16,17).
2. అందరు అంతటా మారుమనస్సు పొందాలని దేవుడు ఆజ్ఞాపించు చున్నారు. (అపో. కా. 17:30).
3. రక్షణకు ముందు మారుమనస్సు అవుసరం. (అపో. కా. 2:38).

## V. క్రైస్తవులై దేవుని ఆరాధించాలి, సేవించాలి :

1. మనం అపొస్తలుల బోధయందు నిలకడగా యుండాలి (అపొ.కా. 2:42).
2. ప్రతి ఆదివారమున దేవుని ఆరాధించాలి (అపొ.కా. 20:7; 1కొరింథీ 11).
3. ప్రభువుపని యందు ఆసక్తులై యుండాలి (1 కొరింథీ 15:58).

## VI. క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకోవాలి :

1. నోటితో ఒప్పుకోవాలి (రోమా 10:10).
2. మనం ఆయనను ఒప్పుకొంటే ఆయన మనలను ఒప్పుకొనును (మత్త. 10:32,33).
3. నపుంసకుని మాదిరి గమనించుము (అపొ.కా. 8:26-29).

## VII. రక్షింపబడినవారు సంఘములో యుందురు:

1. రక్షింపబడిన వారిని ప్రభువు సంఘముతో చేర్చును (అపొ.కా. 2:47)
2. రక్షింపబడినవారు క్రీస్తులో దేవుని కుమారులు (గలతీ 3:26,27)
3. రక్షింపబడినవారు క్రీస్తులో నూతన సృష్టి (2కొరింథీ 5:17)

## VIII. మానవుడు ఎప్పుడు రక్షించబడును?

1. బాప్తిస్మము పొందునప్పుడు. (1పేతురు3:21).
2. బాప్తిస్మము పొందునంతగా విశ్వసించి విధేయత చూపాలి (మార్కు 16:16)
3. రక్షించ బడాలని కోరేవాడు, ప్రభువు బాప్తిస్మమును గూర్చియిచ్చిన ఆజ్ఞకు లోబడాలి (అపొ.కా. 2:38).
4. లేఖన ప్రకారము బాప్తిస్మము పొందితే:

- గతపాపములు కడుగ బడును (అపొ.కా. 22:16).
- క్రీస్తులో ప్రవేశించును (రోమా 6:3,4; గలతీ 3:26-27)
- క్రీస్తుసంఘములో చేర్చబడును (1 కొరి 12:13).
- నూతన సృష్టియగును (2 కొరి 5:17)

## IX. ముగింపు:

- నీవు రక్షింపబడ్డావా?
- నీకెలా తెలుసు?
- ఆయనకు విధేయులైన వారికే క్రీస్తు నిత్య రక్షణకు కారకుడు (హెబ్రీ 5:8,9)

**- జె. సి. ఛోట్.**

# క్రీస్తు యొక్క రెండవ రాకడ
## (The Second Coming of Christ)
### ౹థెస్స 4:13

- W. A. Bradfield.

**I. పరిచయం :**

క్రీస్తు మరల వచ్చుచున్నారు

(మత్తయి 16:27; యోహా 14: 1–3; అపొ.కా. 1:11).

**II. ఆయన ఏలాగువచ్చును ?**

A. వ్యక్తిగతంగా వచ్చును(అపొ.కా. 1:11)

B. అందరు చూసేలాగున (ప్రక 1:7).

C. అందరూ వినే లాగున వచ్చును (యోహాను 5:28).

D. హెచ్చరిక లేకుండా వచ్చును (1థెస్స5:2).

E. అగ్ని జ్వాలలలో వచ్చును (2థెస్స 1:8).

**III. ఆయన ఎప్పుడు వచ్చును?**

A. అనుకొనని గడియలో, దొంగవలె వచ్చును (2 పేతురు 3:10). మత్తయి 24:42–44

B. ఏ మనుష్యుడు, దేవదూత, చివరకు క్రీస్తుకు కూడా తెలియదు. మార్కు 13:32.

C. దేవునికి మాత్రమే తెలియును.

**IV. ఆయన ఎందుకు వచ్చును?**

A. బలిగా అర్పించుకొనుటకు కాదు. బోధించుటకు కాదు.

B. రాజ్యము స్థాపించుటకు కాదు. (మార్కు9:1; కొలస్స1:13).

C. లోకమునకు తీర్పుతీర్చుటకు (అపొ.కా. 17:31; 2కొరింథీ5:10

D. లోకము నాశనమగును. రాజ్యమును తండ్రికి అప్పగించుటకు

2పేతురు 3:10; 1కొరింథీ 15:24.

E. మృతులను లేపుటకు (యోహాను 5:28).

**V. ముగింపు:**

– మన క్రియలను బట్టి తీర్పు పొందుదుము.(ప్రక 20:12,15; మత్తయి 16:27).

– ఆయన రాక కొరకు సిద్ధపడవలసిన సమయం యిదే.

– బ్రేడ్ ఫీల్డ్.

# దేవుడు ఎందుకు నాకు ఈలాగు చేసెను?

## (Why did God do this to me?)

Betty Burton Choate

యోబు ఉపమాన రీతిగా ఇట్లనెను: "పూర్వకాలమున నున్నట్లు నేనున్నయెడల ఎంతో మేలు, దేవుడు నన్ను కాపాడుచుండిన దినములలో ఉన్నట్లు నేనున్న యెడల ఎంతోమేలు, అప్పుడు ఆయన దీపము నా తలకు పైగా ప్రకాశించెను, ఆయన తేజము వలన నేను చీకటిలో తిరుగులాడుచుంటిని. నా పరిపక్వ దినములలో ఉండినట్లు నేనుండిన యెడల ఎంతోమేలు, అప్పుడు దేవుని రహస్యము నా గుడారము నకు పైగా నుండెను. సర్వశక్తుడు ఇంకను నాకు తోడైయుండెను, నా పిల్లలు నా చుట్టునుండిరి, నేను పెట్టిన అడుగెల్ల నేతిలో పడెను, బండ నుండి నా నిమిత్తము నూనె ప్రవాహముగా పారెను" (యోబు 29:2-6).

అయితే ఇప్పుడు "నా ఆత్మనాలో కరిగిపోయి యున్నది, ఆపద్దినములు నన్ను పట్టుకొని యున్నవి, రాత్రి వేళను నా యెముకలు నాలో విరుగ గొట్టబడునట్లున్నవి. నన్ను బాధించునొప్పులు నిద్రపోవు.

నీకు మొఱ్ఱపెట్టుచున్నాను అయితే నీవు ప్రత్యుత్తర మేమియు నియ్యకున్నావు. నేను నిలుచుండగా నీవు నన్ను తేరి చూచుచున్నావు. నీవు మారిపోయి నా యెడల కఠినుడవైతివి నీ బాహుబలము చేత నన్ను హింసించుచున్నావు.

నాకు మేలు కలుగునని నేను ఆశించుకొనగా నాకు కీడు సంభవించెను. వెలుగు నిమిత్తము నేను కనిపెట్టగా చీకటి కలిగెను. నా పేగులు మానక మండుచున్నవి. అపాయ దినము నన్నెదుర్కొనెను. సూర్యుని ప్రకాశములేక వ్యాకులపడుచు నేను సంచరించుచున్నాను (యోబు 30:16,17; 20,21; 26-28).

దుర్మార్గులకు విపత్తు సంభవించుటే గదా పాపము చేయువారికి దురవస్థ ప్రాప్తించుటయే గదా. ఆయన నా ప్రవర్తన నెరుగును గదా, నా అడుగు జాడల నన్నిటిని లెక్కించును గదా (యోబు 31:3,4).

ఆయన తన కోపము చేత నామీద పడి నన్ను చీల్చెను. ఆయన నా మీద పండ్లు కొరుకుచుండెను. నాకు శత్రువై నా మీద తన కన్నులు ఎఱ్ఱ చేసెను.

నేను నెమ్మదిగా నుంటిని అయితే ఆయన నన్ను ముక్కలు చెక్కలు చేసి యున్నాడు. మెడ పట్టుకొని విదిలించి నన్ను

తుత్తునియలుగా చేసి యున్నాడు. తనకు నన్ను గురిదిబ్బగా నిలిపియున్నాడు. ఆయన బాణములు నన్ను చుట్టుకొనుచున్నవి. కనికరము లేక నా తుండ్లను పొడిచెను. నా పైత్యరసమును నేలను పారబోసెను. కన్నము మీద కన్నము వేసి ఆయన నన్ను విరుగ గొట్టెను. పరుగులెత్తి శూరునివలె నామీద పడెను (యోబు 16:9, 12-14).

నేను దేవుని తట్టుదృష్టియుంచి కన్నీళ్లు ప్రవాహముగా విడుచుచున్నాను.

అయ్యో!!! ఒకడు తన స్నేహితునితో (పొరుగువానితో) వ్యాజ్య మాడవలెనని కోరినట్లు దేవునితో వ్యాజ్యమాడుచున్నాను.

నరపుత్రుని విషయమై వాని స్నేహితునితో వ్యాజ్యమాడవలెననియు కోరినట్లు నరుని విషయమై యొకడు దేవునితో వ్యాజ్య మాడుచున్నాడు (యోబు 16:21,22) నా ప్రాణము సమసి పోయెను నా దినములు తీరెను. సమాధి నా నిమిత్తము సిద్ధమై యున్నది (యోబు 17:1).

మానవులకు తరచుగా ఆపదలు సంభవించునప్పుడు మనో వేదనతో కుమిలి పోవుచుందురు.

ఏడ్చుచు... దేవుడు ఎక్కడున్నాడు? నాకెందు కీలాగు చేయుచున్నాడు? నేను దుష్టుండనుకాను!!! ఇట్టి ఘోరమైన దుస్థితికి పాత్రుడనుకాను. ఈ బాధలనుండి విడిపించ గల దేవుడు ఎందుకు నా మొర ఆలకింపక యున్నాడో?

నేను సహించలేనంత ఘోరమైన బాధ వలన క్షీణించి పోవుచున్నాను. మరలా నా హృదయానికి శాంతి కలుగునా? యని యోబు పూర్వకాలమందు ఉపయోగించిన పదజాలములను మనమును ఉపయోగించు చుందుము. మౌనియైన దేవునిపై యోబువలె మనము నిందలు మోపుచుందుము.

అన్యాయముగా దేవునిపై నిందారోపణలు చేయుచుందుము. గాని నిష్కళంకమైన శాంతి సమస్త ఆదరణయు దేవుని యొద్దనున్నవి. మనము నడచు మార్గము ఆయన యొద్ద ఉన్నది. ఆ మార్గము మన ఆపదలలోను, శ్రమలన్నింటిలోను సహాయము చేయును. బైబిలు నందుగల ఆయన వాక్యముల ద్వారా ఆయన మనతో మాట్లాడును. ఆయన తన ప్రేమను చూపించును.

దేవుడు మనలను మేలులందును, కీడులందును తన యొద్దకు రమ్మని పిలుచు చున్నాడు.

దేవుడు ఈ సృష్టినంతటిని ఆరు దినములలో సంపూర్తి చేసిన తరువాత, ఈ లోకము గూర్చి దైవ లేఖనాలు ఏమి చెప్పెనో నీకు జ్ఞాపకమున్నదా?

"దేవుడు తాను చేసినది యావత్తును

చూచినప్పుడు, అది చాలా మంచిదిగా ఉండెను (ఆదికాండము 1:31).

దేవుడు తన పథకమునందు లోకము నందు గల ప్రజలను దిక్కులేని వారుగాగాని చెడుగు చేయువారిగా గాని, దుఃఖించు వారిగా గాని, మరణించువారిగా గాని (ఆత్మీయమరణము) సృజించలేదు. దేవుడు లోకము నందు, అద్భుత మైనదియు పరిపూర్ణ మైనదియునైన వాతావరణము లోకము నందుంచెను.

దేవుని విరోధి, శత్రువునైన అపవాది ఆది నుండియు దేవుని సృష్టిని నాశనకరమగు పాపమునకు నడిపించుచు దేవుని ఉగ్రతకు శిక్షావిధికి పాత్రులుగా చేసెను. అందువలన దేవుడు మనలను మన పాప మరణ నియమముల నుండి విడిపించుటకు ప్రేమ చేత తన అద్వితీయ ప్రియ కుమారుని మరణము ద్వారా లోకమును పాపముల నుండి విమోచించుటకు అనుమతించెను.

ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమ గల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణగలదై, స్వేచ్ఛగా కాక దానిని లోబరచిన వాని మూలముగా వ్యర్థ పరచబడెను. సృష్టియావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేద పడుచునున్నదని ఎరుగుదుము (రోమా 8:20-22).

యోబు తన శ్రమలంతటికి కారకులెవరో తెలిసికొన లేకపోయెను. దేవుడే దీనినంతటిని చేయుచున్నాడని తలంచెను.

గాని సాతనుడే ఆదినుండి యోబునకు ఆపదలు, శ్రమలు, తుపానులు అనేక పర్యాయములు కలుగజేయుచు, యోబును సర్వనాశనము చేయుటకు కంకణము కట్టుకొనెను.

ఈ దినములలో ప్రపంచమునందు గల అనేకులకు ఆపదలు సంభవించుట సహజము. సాతాను వలన కొందరికి ఆపదలు కలుగును. మరికొందరికి లోకము లోనికి ప్రవేశించిన పాపము యొక్క ఫలితమే ఆపదలు కలిగించి యుండవచ్చును.

ఏది ఏమైనను ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని ఆపదలు కలుగును. మనకు కలుగుచున్న ఆపదలన్నింటిని దేవుని పాద సన్నిధిలో పెట్టవలెను.

ఎందుకనగా సాతాను, దేవునికి మానవునికిని బద్ధ శతృవు. మనలను నాశనము చేయుటయే సాతానుయొక్క గురియై యున్నది.

దేవుడు సర్వ శక్తిగలవాడైతే!!!

సాతాను లోకములోనికి అటువంటి భయంకరమైన విషయములు తీసుకొని వచ్చుటకు దేవుడు ఎందుకు అనుమతించు చున్నాడని - మీరు ప్రశ్నించవచ్చును.

ఎప్పుడైతే మానవుడు పాపమును ఎన్నుకొనుచున్నాడో. మనుష్యులు పాపములలో ఎప్పుడైతే కొనసాగుచున్నారో, అట్టివారు "సాతానుని లోకమును పరిపాలించువానిగా చేయుచున్నారు"

అయితే నీతి నివసించు క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని అనుగ్రహించుట కొరకు మనకు మార్గమును తెలియ జేయుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను (2 పేతురు 3:13).

మనము యేసు క్రీస్తును వెంబడించి నట్లైతే అటువంటి గొప్ప నీతిగల లోకము నందు నివసించెదము.

ఈ లోకమునందు దేవుడు శక్తిహీనుడని అర్థమిచ్చుచున్నదా? లేక ఈ లోకములో ఇక్కడ, ఇప్పుడు మనకు ఏమైతే జరుగుచున్నవో వాటి నుండి దేవుడు మనలను సంరక్షించలేడని అర్థమిచ్చు చున్నదా? లేదు! లేదని గట్టిగా నొక్కి చెప్పగలము.

ఎందుకనగా దేవుడు ఈ లోకమునందు అద్భుతమైన ప్రకృతి నియమములను చెడగొట్టడని అర్థము చేసుకోవలసిన అవసరం మనకు ఉన్నది.

ప్రకృతి సిద్ధమైన విపత్తుగాని, తుపానుగాని రావచ్చును. పరిస్థితులు ప్రశాంతముగా నున్నప్పుడు గాలి వాన రావచ్చును; పరిస్థితులు బాగుగా నున్నప్పుడు ప్రమాదములు గాని, మరణముగాని వచ్చును. యితరమైన దుఃఖములు ఎక్కువగా (తరచుగా) పాపమువలన వచ్చును. మానవుని మీద భయంకరమైన దౌర్జన్యములు - ధ్వంసము చేయునంతగా పగ తీర్చుకొనును. తనతో చదువుకొను చున్న పిల్లలను తన తోటి విద్యార్థి హత్య చేసినపుడు, ఒక ట్రైబల్ గుంపు వేరొక ట్రైబల్ గుంపును వధించినగాని, మద్యపానములు, మాదక ద్రవ్యములు మొదలగు పాపకృత్యములు, తీవ్రమైన దౌర్జన్యములను, మరణమును కలుగుచేయును.

మన పాపములకు ఫలితార్థముగా ఇట్టి దుష్క్రియలన్నియు ఈ లోకము నందు మన చుట్టూ తిరుగుచూ ఉండును. అయితే దేవుడు సృజించిన మానవునికి దేవుడు ఆహారము లేకుండ చేయడు గాని లోకపాపము యొక్క శాపము నుండి మనలను విమోచించి, తన పిల్లలమైన మనకొరకు పరలోకమందు సిద్ధపర్చిన తన శాశ్వతమైన గృహమునకు చేర్చుకొనెదనని దేవుడు వాగ్దానము చేసెను. గనుక ఆ సమయము ఆసన్నమైన వరకు మనము ఈ లోకమునందు జీవించవలెను.

దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగటకై సమస్తము సమకూడి జరుగునని మనతండ్రియైన దేవుడు

వాగ్దానము చేసెను (రోమా 8:28).

దేవుడు యోబునకు చేసిన మేలును గూర్చి అపవాది ఈలాగు ప్రశ్నించెను.

“నీవు అతనికిని అతనియింటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా?” (యోబు 1:10).

బాధించు లోకమునందు ఒక భాగముగా ఉండుటయే కాదు గాని, మనము లోకమునందు కలుగు ఆపదలను కూడా చాలా చక్కగా సహించగలము. దుర్ఘటనలు జరుగుచుండునప్పుడు హృదయములో వేదన, ప్రకృతి వైఫల్యము చేత, తుఫానులయందుగల బాధలు, తుదకు ప్రాణ స్నేహితుల మరణము యొక్క దుఃఖములను భరించుచున్నాము.

గాని దేవుడు మనలను ఆదరించు చున్నాడు, కాపాడు చున్నాడు, దేవుడు తన పరిశుద్ధాత్మ వలన మనయందుగల మన అంతరంగ పురుషుని బలపర్చుచుండెను (ఎఫెసి 3:16).

మన ఆత్మీయ జీవితములను నాశనము చేయుటకు, హాని కలిగించే అనేక ఆయుధములను సాతాను ప్రయోగించు చుండెను. అయితే దేవుడు వాటిని క్రైస్తవ శ్రమలలో విశ్వాసము బల పర్చబడుటకు, మనలో దైవ నీతి పెంపారుటకును ఉపయో గించుచున్నాడు.

“నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను” అని దేవుడు వాగ్దానముచేసెను (హెబ్రి 13:5-6). నేను మీకు పరలోకపు తండ్రిని, అని దేవుడు తనకు తానే వర్ణించుకొనెను.

మీ పిల్లలు నాశనకరమైన శ్రమలయందు బాధలు పడుచున్నప్పుడు తల్లిదండ్రులుగా మీరు ఎక్కడ ఉంటారు? మీ పిల్లల బాధలను గూర్చి మీరును బాధపడుచు, పిల్లవాని బాధలను నివారించుటకు, అట్టి శ్రమల నుండి వారిని విడిపించుటకు తల్లిదండ్రులుగా మీరు చేయవలసినదంతా చేసెదరు. ఏదో విధముగానైనను పిల్లవానికి సహాయపడి వానిని కాపాడి రక్షించవలెనని, రాత్రింపవలు పిల్లవాని యొద్ద కనిపెట్టుకొని యుందురు.

పిల్లవాని బాధలను చూని మానసికముగా ఎంతో నలిగి పోవుదురు. వాని బాధవలన తల్లిదండ్రులను నిందించునా? వారిరువురు మధ్య అట్టి సమస్యకు చోటు నియ్యరాదు.

బాధలలో నున్న పిల్లలకు అన్ని సమయములలో సహాయపడుటకు మిక్కిలి ఆవశ్యకతయైయున్నది.

అదే ప్రకారముగా మన ఆత్మీయ తండ్రిగా దేవుడు మనలో ఎల్లప్పుడు ఉన్నాడు. అందువలన మన జీవితానికి ఏమి సంభవించునో అనుభయము మనకు అవసరం లేదు.

దేవుని కుడి పార్శ్వమున కూర్చుండి యున్నవానిని గూర్చి వర్ణించిన ప్రాణాలర్పించిన క్రైస్తవుడు స్తైఫను గూర్చిన కథమీకు జ్ఞాపక మున్నదా? స్తైఫను రాళ్ళతో కొట్టబడిన సమయమున క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున వున్న చిత్రమును స్తైఫను చూచెను.

స్తైఫను యొక్క శ్రమలను చూచి దేవుని పాదసన్నిధికి తెచ్చుటకు క్రీస్తు భాగస్తునివలె ఉండెను. అలాగుననే దేవుని పిల్లలుగా, మనకు కలుగును. మన బాధలను బట్టి ఆయన మాటల యొక్క ప్రభావమును తెలుసు కొందుము. యేసు తన పాదముల వెనుకకు లాగు కొనువాడుకాదు. ఆయన మనకు అందుబాటులో నుండి మన సమస్త బాధలను నివారించుటకు ఆయన చేయగలిగిన దంతయు చేసి బాధలను తొలగించి విశ్రాంతి అనుగ్రహించును.

ఆయన ఎట్లు సహాయము చేయును? అద్భుతాలు, మహాత్కార్యములు, ప్రదర్శించుటద్వారా కాదు గాని, మనకు ఒక క్రొత్త నిబంధనను అనుగ్రహించుట కొరకును, దానిని మనకొరకు స్థిరపర్చుటకొరకును అద్భుతములు ఉపయోగించెను.

ఒక క్రొత్త వర్తమానమును మనకొరకు తీసుకొని వచ్చిన దూతగా ఋజువు పర్చుకొనుట కొరకు (Messenger) ఆయన మనకొరకు అద్భుతములను ఉపయోగించెను.

దేవుడు తన దయాసంకల్పము తరతరాలు ప్రయోజనకరముగా ఉపయోగ పడుట కొరకు దేవుడు అద్భుతములను గొప్ప సాధనములుగా వాడుకొనెను. ఆయన తన ప్రజల కొరకు, ప్రభుత్వముల కొరకు. ప్రజలకు సంభవించు పరిస్థితులకొరకు తన పిల్లల శరీర, ఆత్మ సంబంధమైన శ్రేష్టమైన జీవిత విధానము కొరకు ఉత్తమమైన వాటిని తెచ్చెను.

కష్టకాలములయందు బాధలలో జీవించు తన సంఘమును లేక తన కుటుంబమును ఆదరించుట కొరకు, దేవుడు తన ఇతరమైన బిడ్డలయొక్క హృదయము లను, హస్తములను, వారికలిమిని వినియోగిం చును. ఈ లోకము నందు శ్రమల యందు బాధలు పడుచున్న ప్రజలకు దేవుడు ప్రభుత్వాలను, డాక్టర్లను, వారికి కావలసి మందులను, కౌన్సిలర్లను, వడ్రంగి పని వారలను, ఉపయోగపడు వారిగా వాడు కొనుచు, తమ హృదయముల యందు కోల్పోయిన నిరీక్షణను తిరిగి వారి హృదయములయందు క్రొత్తగా నిరీక్షణను కలుగజేయు చుండెను. శ్రమలతో బాధలు పడు వారు దేవుని ఆదరణ పొందుచు చిరునవ్వులు వారి ముఖమున కన్పించు వారిగా నుందురు. తిరిగి వారి జీవితముల యందు జరిగిన మంచి విషయములను బట్టి కృతజ్ఞత గలవారై యుందురు.

"నా ప్రాణము సమసి పోయెను. నా

దినముల తీరెను. సమాధి నా నిమిత్తము సిద్ధమై యున్నది" అని యోబు నిరాశా పరుడై చెప్పసాగెను.

దేవుని గాని సాతానుని గాని ఎన్నుకొను శక్తిని నరులకు దేవుడు అనుగ్రహించెను. కాబట్టి మన జీవితములో కలుగు శోధనల ద్వారా అవిశ్వాసులుగా చేయుటకు దేవుడు నరులను సృజించలేదు. మరియు మనము అన్యాయమైనవి చేయవలెనని దేవుడు మనలను సృజించలేదు.

గాని మన చేయి ఆయన చేతిలో ఉన్నంత వరకు రోమా 8:28లో ఆయన మనకు చేసిన వాగ్దానమును మనము గ్రహించగలము.

శోక పర్యవసానముగల మన జీవితమును ఆయన చూచి ఆయన వాగ్దాన ప్రకారము మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరిగించును. అది ఆయన వాగ్దానము. ఆయన చేసిన వాగ్దానము తప్పదు. ఆయన తన వాగ్దానమును మన యెడల తప్పక నెరవేర్చును.

- బెట్టీ బర్టన్ ఛోట్.

## Put Jesus First

The world all about me now has no allure :
Its pleasures bring pain, its wisdom is vain;
I seek a foundation that's steadfast and sure :
I ll put Jesus first in my life.

The Lord Jesus died my salvation to win :
He went in my stead to Calv'ry and bled;
Redemption impels we to give up all sin:
I ll put Jesus first in my Life.

- James D. Murch

# దేవుని యొక్క కాపుదల

## (The Providence of God)

- Dan Flournoy



"Providence of God" అనగా దేవుడు దీర్ఘదృష్టి గలవాడు అను భావమును తెలియ జేయుచున్నది. ఆ పవిత్రమైన పదమును గ్రీకు భాషలో తర్జుమా చేయగా, ఆ పదము యొక్క అర్థమును చెప్పు శైలి "దేవుని ఏర్పాటు లేక కాపుదల అను భావమును తెలియజేయుచున్నది. "To Provide for" "భవిష్యత్తును సిద్ధపర్చుట" అనియు అర్థమిచ్చుచుండెను.

"దైవ నిర్ణయము" అను పదము యొక్క నిర్వచనము దేవుని స్వభావ లక్షణము నందు ఒక భాగముగా యుండవచ్చును. ఎందుకనగా

ఆయన తన సృష్టిని కాపాడుటకును, భద్ర పరుచుటకును, పరిపాలించుటకును దీర్ఘదృష్టి (ముందుచూపు) గలవాడై యున్నాడు.

కాపుదల అను పదమునందు రెండు రకములు గలవు. 1) సామాన్యమైనది. 2) అసమాన్యమైనది. (ప్రత్యేకమైనది). మొదటిది. సామాన్యమైన మార్గము. దేవుడు తన సృష్టిని ప్రమాదమునుండి కాపాడును, దానిని పోషించుచుండును.

ఆయన చెడ్డవారి మీదను, మంచి వారి మీదను తన సూర్యుని ఉపయింప జేసి నీతిమంతుల మీదను, అనీతి మంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు (మత్తయి 5:45).

దేవుడు తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచున్నాడు అని హెబ్రి గ్రంధకర్త తెలియజేయుచున్నాడు (హెబ్రి 1:3).

దేవుడు తన ప్రజలపై అసాధారణమైన దీర్ఘదృష్టని కూడా ప్రయోగించుచున్నాడు.

భక్తులను శోధనలో నుండి తప్పించుటకు ప్రభువు సమర్ధుడని పేతురు రూఢిగా తెలియజేయుచున్నాడు (2 పేతురు 2:9). "మమ్మును తప్పించుము" అని ప్రార్థించుడని యేసు తన శిష్యులకు బోధించెను (మత్తయి 6:13). అది దేవుని ఏర్పాటై యున్నది. లేక దేవుని నిర్ణయమై యున్నది.

దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడినవారికి, మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవి (రోమా 8:28).

దూరదృష్టి గల దేవుడు మన అవసరతలు సరఫరా చేయును.

దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును (ఫిలిప్పి 4:19).

దేవుడు తన నిర్ణయము ప్రకారముగా తన ప్రజలను కాపాడును. "విత్తు వానికి విత్తనమును, తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి, విస్తరింపచేసి, మీరు ప్రతి విషయములో పూర్ణౌ దార్య భాగ్యము గలవారగునట్లు మీనీతి ఫలములు వృద్ధిపొందించును (2 కొరింధి 9:10).

యెహోవా దృష్టి నీతిమంతుల మీద నున్నది. ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గియున్నవి. దుష్ క్రియలు చేయువారి జ్ఞాపకమును భూమిమీద నుండి కొట్టివేయుటకై యెహోవా సన్నిధి వారికి విరోధముగా నున్నది. నీతి మంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును. వారి శ్రమలన్నిటిలో నుండి వారిని విడిపించును (కీర్తనలు 34:15-17).

దేవుని నిర్ణయంమును బట్టి రాజ్యములను పాలించును. జనులను విస్తరింపజేయును, నిర్మూలము చేయును. సరిహద్దులను విశాలపర్చును జనులను కొనిపోవును (యోబు 12:13, కీర్తనలు 22:28, దానియేలు 5:21 అ॥ కార్యములు 17:26).

ఎప్పుడైనను, ఏ సమయమందైనను కొన్ని విషయాలు న్యాయంయుక్తముగా లేనప్పుడు సత్యము, న్యాయము త్రొక్కి వేయబడి నలుగగొట్టబడినపుడు, దేవుడు తన నిర్ణయము యొక్క సాధన ప్రకారము, నిశ్చయముగా విశ్రాంతిని అనుగ్రహించును.

James Russell Lowell అనునడు తన కావ్యము (పద్యము) నందు దేవుని భవిష్యత్ జ్ఞానము యొక్క సారాంశమును గ్రహించి వ్రాసెను.

దేవుని రంగముల వెనుక ఆయనకు తగినట్టుగా దేవుని కార్యముల యొక్క వివరణముల మధ్య, ఆయన స్వకీయమైన ఛాయలు అన్నిటిని మించి యుండెను, అందువలన మనము దేవునిని ఎన్నడును చూడలేదు గాని ఆయన క్రియలుచేయుచు ఉన్నాడని మనము ఎఱుగుదుము.

ఈ లోకములో దుష్టత్వము వ్యాప్తి చెందుచున్నట్లుగా కనబడుచున్నప్పుడు మనము దేవుని విశ్రాంతిని నిశ్చయముగా అనుభవించెదము.

ఆయన తన స్వంత నీడలో మన మధ్య నిలువబడి కాపలా కాయును.

మన జీవితాలలో అనేక విషయాలు న్యాయ యుక్తముగా ఉండవు. గనుక మన హృదయాలు ఎప్పటికిని తప్పిపోకుండ కాపాడుకోవలసిన బాధ్యత కలిగి యుండవలెను.

ఎల్లప్పుడు దేవుడు మన భారము వహించువాడని జ్ఞాపక ముంచుకొనుము.

"ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమా 8:28).

దేన్ ఫ్లోర్‌నోయ్.



# దేవుడు మనకు ఆశ్రయము

## (God is our Refuge)

- Dalton Key



వస్తు మార్పిడి కిరాణా దుకాణము నందుగల గుమాస్తాకును ముసలివాడైన కష్టమరుకును మధ్య జరిగిన ముచ్చటైన సంభాషణను గూర్చి నేను అకస్మాత్తుగా విన్నాను. అయితే ఆ షాపులో నున్న గుమస్తా వచ్చిన కష్టమర్‌ని క్షేమముగా ఉన్నారా? అని అడిగెను. అందుకు ఆ ముసలి వాడైన కష్టమరు, ఆ... ఆ... ఆ... చాలా భయం కరమైన స్థితిలో ఉన్నాను, నేను అలసిపోయి ఉన్నాను, నేను అటిగిపోయి ఉన్నాను, అంతమైపోవు స్థితిలోనున్నాను; భయం కరమైన స్థితిని అనుభవించుచున్నానని ముసలివాడైన కష్టమరు జవాబుఇచ్చెను.

కష్టమరుని వ్యతిరేకార్థమైన జవాబును విని ఆ గుమస్తా అతనిని కొంచెము వెనుకకు తీసుకువెళ్ళి, అయ్యో మిమ్మును గూర్చి మీరు వ్యాకుల పడవద్దండని ఆ మనుష్యుని సంతోషపెట్టుటకు ప్రయత్నించెను. నా మంచి దినములలో ఈ దినము ఒకటైయున్నది!

ఈ ముసలివానికి హింసనుగూర్చి ఒక ఉదాహరణగా ఇచ్చెను.

మనలో అనేకమంది హింస పొందుచు అధైర్యముతో కృంగి పోవుచున్నారనునది నిజమే.

అయితే ఒకటి మాత్రం వాస్తవమై యున్నది. అదేమనగా శరీర జీవితము మాత్రమే బాధలతో నిండి యున్నది. కష్టాలు, శ్రమలతో శారీరక జీవితము నిండి యున్నది. చెడుగులు జరుగును అవి సాధారణముగా మంచి వారికే జరుగుచునుండును.

వయస్సు, రోగము, క్షీణత మన ఆరోగ్యమును చెడగొట్టును.

కుటుంబ సమస్యలు ఒకదానికి ఒకటి కలిసి ప్రవేశించును.

క్రీస్తు జీవితమునందు కనబడు రీతిగా, పేదరికమును వర్ణించు రీతిగా ప్రతిదినము ఆర్థికపరమైన ప్రయాస, ఉద్యోగ సంబంధమైన వత్తిడి, ప్రతిదినము జీవితములో కలుగు చుండు జగడములు ఎల్లప్పుడు మనతో నుండును (మార్కు 14:7). ''బీదలు ఎల్లప్పుడును మీతోనే యున్నారు".

అసలు సత్యమేమిటంటే! జీవితాలలో జరుగ సమస్యలు మనకు ఆశ్చర్యమును కలుగు జేయవు. ఎందుకనగా "లోకమునందు మీకు శ్రమలు కలుగునని'' క్రీస్తు హెచ్చరించెను.

క్రీస్తు మాటలలో చింతలను తెలిపెడు వివరణములలో ఏదియు సమాప్తము కాలేదు. అందువలన మనము యేసునకు వందనీయులము. ఎందుకనగా ఆయన నిరంతరము వాగ్దానము చేయుచునే యున్నాడు.

నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి నేను లోకమును జయించి యున్నాననెను (యోహాను 16:33).

ఆకాశమునందు గల దేవుడు మనలను సంరక్షించును. మీ సమస్త భారము ఆయన మీద వేయుడి. మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి (1 పేతురు 5:7).

క్రీస్తు మనకొరకు చనిపోవుటకు ఆయన తన కుమారుని పంపెను.

''ఏలయనగా మనమింకను బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తి హీనులకొరకు చనిపోయెను (రోమా 5:6).

దేవుని కుమారుడైన యేసు అనుగొప్ప ప్రధానయాజకుడు మనకు ఇప్పటివరకును పరచర్య చేయుచునే ఉన్నాడు.

సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను ఆయన పాపము లేనివాడుగా ఉండెను (హెబ్రీ 4:15). గనుక మనకు సమస్య లేదు, గొప్ప మహావిపత్తు

సంభవించుననే భయము అవసరములేదు.

దేవుడు సమస్త విషయములలో గొప్ప వాడైయున్నాడు. నిత్య జీవముగూర్చి అబద్ధమాడని దేవుడు (తీతు 1:4).

దేవుడు స్వంత వారియెడల సహాయము చేయుచు, వాగ్దానము చేయుచున్నాడు.

దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు (కీర్తనలు 46:1). ఈలాగున హెబ్రీ గ్రంధకర్త మనకు జ్ఞాపకము చేయుచుండెను "ధనాపేక్షలేనివారై మీకు కలిగిన వాటితో తృప్తి పొంది యుండుడి. నిన్ను ఏ మాత్రమును విడువను నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెనుగదా కాబట్టి ప్రభువు నాకు సహాయుడు. నేను భయపడను నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగల వారమై యున్నాము (హెబ్రి 13:5-6). మరియు అన్నిటికన్నను మిక్కిలి శ్రేష్టమైనది, మిక్కిలి ప్రేమతో ఎల్లప్పుడు, ఎక్కువగా చదువు కొనవలసిన లేఖనము. "యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు, "గాఢాంధకారపు లోయలో నేను సంచరించి నను ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడై యుందువు. నీ దుడ్డు కఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును. నా శత్రువుల యెదుట నీకు నాకు భోజనము సిద్ధ పరచుదువు.

నూనెతో నా తల అంటియున్నావు. నా గిన్నె నిండి పొర్లుచున్నది (కీర్తనలు 23:1, 4,5) దేవుని ప్రశ్న అడుగ అవసరము లేదు. దేవుడు తప్పక కాచి కాపాడును. "దేవుడు నన్ను కాపాడునా"? అను ప్రశ్నయే లేదు. అట్టి ప్రశ్న అడుగకూడదు.

దేవుడు నా శ్రమల యందు కష్టముల యందు నా దుఃఖములయందు నాకు సహాయము చేయునా? ఔను దేవుడు తప్పక సహాయము చేయును.

దేవుడు ఏమైతే వాగ్దానము చేసెనో దానిని నెరవేర్చునా? అను ఇలాంటి ప్రశ్నకు క్రీస్తునందున్న మనలో ప్రతి ఒక్కరం అతిసులభముగా జవాబు చెప్పుదము.

- డాల్టన్ కీ.



# అద్భుతములకు మించిన దేవుడు

## (Miracle of Miracles God)

Stephen Eckstein



దేవుడే!!!

క్రొత్త నిబంధనయందు వివరించినట్లుగా దేవుడు తన వాగ్దానములను తన అసమానమైనశక్తిని బట్టి మన ప్రభువైన క్రీస్తు యేసు ద్వారా నెరవేర్చెను.

తండ్రియైన దేవుడు నిముషములో కనురెప్పపాటున సమాధులలో నున్న ప్రతినరుని లేపును (యోహాను 5:27-29, 1 కొరింథి 15:52).

యేసుక్రీస్తు దేదీప్యమైన రాకడయొక్క ప్రతిబింబము మన మనస్సును సందేహింపజేయు అద్భుతముగా నుండును.

ఎవరైనను భూమి మీద సంచరించుచు లెక్క పెట్టలేని కాళీ సమాధులను శ్మశాన భూమిలో చూచుట తటస్థించినప్పుడు, ఆశ్చర్యములో ముంచి వేయబడి, దేవుడు నరులను వారి సమాధుల నుండి లేపినపుడు, దేవుడు నిజముగా ఒక్క పొరపాటైనను చేయడనే ఆలోచన తప్పక కలుగును.

ఫ్రాన్స్ దేశములో ఫ్లేండర్స్ అనుప్రదేశము నందు గొప్ప విశాలమైన శ్మశానము కలదు. అది ప్రపంచములో కెల్ల గొప్ప విస్తీర్ణమైన శ్మశానవాటిక.

ఆ శ్మశానము సిలువలతో నిండి

యుండి తెల్ల శుద్ధ వర్ణముగల ప్రతిమలుగా కన్పించును. మైళ్ల కొలది సమాధులు పొడవైన దండలుగా వరుసలుగా నుండును. ఆ సమాధులు దండలు ఉన్నట్లుండి హఠాత్తుగా లేకుండ పోవును, ఎందుకనగా ఆ శ్మశానము నకు తెచ్చిన అనేక శవములు కాల్చి వేయబడెను. మరికొన్ని శవములు అడవి మృగములచేగాని పక్షుల వలనగాని తినివేయబడి ఆ మృత శరీరము తెలియని రీతిగా నాశనమై పోయెను.

గాని మృతమైన శరీరములన్నియు తెలియని రీతిగా దేవుడు లేపును. సముద్రములో పడవేయబడినను సముద్రము తనలో నున్న మృతులను అప్పగించును (ప్రకటన 20:13).

దేవుడు ఆ రీతిగా చేయకపోతే దేవుడు శక్తిహీనుడు. దేవుడు సార్వభౌమాధి కారము యొక్క అర్హత లేని వాడై యుండును. లోకము నందు అచ్చువేయబడుచున్న బైబిలును గ్రంథములు వాటి చదువరులు బైబిలు వ్యర్థముగా ఎంచి బైబిలు నందు గల నమ్మకమును పోగొట్టుకొందురు.

అనేకులు చేయు ప్రార్థనలు పాటలు ఆరాధించుటకు అనేకమార్లు ప్రయాసపడిన పరిశుద్ధులు వారి యొక్క ప్రయాసలు, సమస్తము నిష్ఫలమైనవిగా, వ్యర్థమైనవిగా, అర్థము లేనివిగా ఉండును. "ఎప్పుడు"? దేవుడు మనయెడల చేసిన తన వాగ్దానము నిలుపుకోనప్పుడు.

మానవుడు మంచిని గాని చెడుగును గాని, ఏ దుష్టకృత్యములు చేసినను, వాటికి తగిన వాటిని గూర్చి దేవుడు ఏమియు చేయలేక పోవును. కారణం? దేవుడు తన వాగ్దానమును నిలుపలేకపోవుటవలననే!!!.

గాని దేవుడు చేయునది యావత్తు పరిపూర్ణముగాను కచ్చితమైనదిగాను ఆయన చెప్పినట్లుగా చేయును.

మిలియన్లకొలది పాపులు, వారి వారి (పురుషులు) స్త్రీలు దుష్క్రియల వలన దేవుని సింహాసనము ఎదుట నిలువబడాలి.

జీవగ్రంథము నందు వ్రాయబడి రికార్డ్‌గా యున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున వారు తీర్పు పొందుదురు (ప్రకటన 20:12).

ప్రకటన గ్రంథమందు యోహాను నిష్పాపట్యముగా వ్రాసి రికార్డ్ చేసెను.

"ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడును" (ప్రకటన 20:15).

దేవుడు మిక్కిలి గొప్పవాడు, ఆయన అద్భుతములకు అద్భుతమైన వాడు ఆయన తన వారినందరిని రక్షించువాడు.

"ప్రభువు తనవారిని ఎరుగును అనునదియు - ప్రభువు నామమును

ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతి నుండి తొలగిపోవలెను.

పరిశుద్ధుల పేరులు గొఱ్ఱెపిల్ల జీవ గ్రంథము నందు వ్రాయబడి, దేవుని అనమానమైన ప్రేమ, కృప, చేత ఆశీర్వదించబడి ఆత్మ సంబంధమైన నూతన శరీరము ధరించుకొందురు.

విమోచించబడిన ప్రజలుదేవుని ఎల్లప్పుడు ఆరాధించుచు, ఘనపర్చుచు, స్తుతులు స్తోత్రములు చెల్లించుచు, మహిమ పర్చుచు దేవునికి నిరంతరము కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచుందురు.

ప్రతివానికి దేవుడు సర్వములో సర్వమునై యున్నాడు అని పౌలు వ్రాసినది సరియే. (1 కొరింథీ 15:28).

"తండ్రిని ఘన పరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచ వలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు; కుమారుని ఘనపరచనివాడు, ఆయన పంపిన తండ్రిని ఘనపరచడు, నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాస ముంచువాడు నిత్యజీవముగలవాడు, వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 5:23-24).

– స్టీఫెన్ ఎక్‌స్టీన్.

## A Mother's Prayer

Please let me keep on
going, Lord,
From dawn to setting sun,
Till I'm no longer needed
And all my work is done.

Please let me be around to
See
My little ones grow strong.
And keep my shoulder
handy
For their tears when things
go wrong.

Please let me make our
home a place
They're happy to be in-
And help me by example
To keep them free from sin.

For not until they're all
prepared
To face life's rocky road
Does any mother dare to
drop
Her burden and her load.

It's only then that she can
feel
She's truly earned her rest.
As thankfully she whispers,
"Lord,
I've done my very best!"

- The Fountain

# బైబిలు మార్పు కలుగజేయును

(The Bible makes difference)

- Eddie cooper




మీరు ఒక వ్యక్తి గృహమునందు మొదటిసారిగా ప్రార్థనా కూటమును జరిపించుచున్న సమయములో, ఒక వ్యక్తి నిన్ను ఈలాగున ప్రశ్నించవచ్చును. "బైబిలు నీ జీవితములో ఎట్టిమార్పు కలుగజేసినది? దీనికి నీవు ఏమి చెప్పెదవు?

నీ పిల్లలు!! వారి జీవితములో జరిగిన దుర్లభమైన దుర్ఘటనను పరిష్కరించుట కొరకు నిన్ను ఒక సలహా చెప్పమని అడిగిన యెడల పరిష్కరించుటకు, దారిని చూపి నడిపించుటకు ఏ గ్రంథమును ఇచ్చెదవు?

బైబిలు గ్రంథమును నీవు నమ్మగలిగినపుడు, బైబిలును నీ జీవితమునకు ఉపయోగించుకో గలిగిననాడు, గొప్ప

ప్రభావితమైన శక్తి వంతమైన, ప్రయోజనమైన జీవితము సాధించగలవు.

ఈ ప్రపంచమును గూర్చి ఒక్క క్షణం ఆలోచించు!!! ఈ లోకములో పగ, ద్వేషము, కఠినత్వము, శతృత్వము, గాభరా రాజ్యములపై రాజ్యములు, మనుష్యులపై మనుష్యులు యుద్ధములు ఇవి అన్నియు మానవుని హృదయము నందు అసంతృప్తి జీవితము, విశ్రాంతి లేని జీవితములే కారణము.

మీలో యుద్ధములును, పోరాటములును దేని నుండి కలుగుచున్నవి; మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛల నుండియే గదా? మీ రాశించుచున్నారు గాని మీకు దొరుకుట లేదు; నరహత్య చేయుదురు. మత్సర పడుదురు గాని సంపాదించు కొనలేరు, పోట్లాడుదురు యుద్ధములు చేయుదురు గాని దేవుని అడుగనందున మీకేమియుదొరుకదు (యాకోబు 4:1-2).

మానవుని ఇట్టి దుస్థితిగల సమస్యల నుండి శాంతి కలుగజేయునది ఏమిటి? సమృద్ధియైన జీవము కలిగి యుండుటకు మానవుడు ఎక్కడికి వెళ్ళాలి? ఏలాంటి సూత్రములను అనుసరించాలి?

దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చునుగాని మరి దేనికి రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును, అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 10:10). మనలను ఉత్తమమైన మార్గములో నడిపించుటకు మంచి మార్గదర్శి అవసరము.

దేవుడు ఒక్కడే మనలను సంతోషింపజేయుటకు ఉత్తమమైన మార్గమున నడిపించుటకు ఆసక్తి గలవాడై యున్నాడని నేను మాత్రము నమ్ముచున్నాను.

బైబిలు గ్రంథము నందు అనుభవ జ్ఞానముగల తల్లిదండ్రులు వృద్ధులు, పెద్దనాన్నలు, చిన్నాన్నలు, అత్తమామలు, గొప్ప ప్రావీణ్యముగా బోధించు బోధకులు, పెద్దలు, మనమధ్య ఉండుటవలన వారు మనలను దైవలేఖనాను సారముగా, నడిపించుచు, ప్రేరేపించుచు, ప్రోత్సహించుచూ ఉండుట వలన, మనము భాగ్యవంతులమై ఆత్మ సంబంధమైన ఐశ్వర్య వంతులుగా వృద్ధి చెందుచున్నాము.

ఒకరోజున మేము మా స్వస్థలములో బైబిలు క్లాసులు నిర్వహించుటకు నిర్ణయించుకొని ఒక వృద్ధ బోధకుని ఆహ్వానించితిమి. ఆయన వాక్యము మంచి ఉత్సాహముతోను, ఆశక్తితోను గొప్పగా బోధించగల శక్తిగలవాడు. ఆ దినమున ఆయన మాకు గొప్ప శక్తివంతమైన పాఠమును బోధించి సత్యమును ఉన్నది ఉన్నట్లుగా బోధించి మా హృదయము లను పురిగొల్పెను.

మంచి క్రియలు చేయువారిగా మా హృదయములను కదిలించెను. మా జీవితములను గూర్చిన స్థితిని గూర్చి మేము ఏమి ప్రత్యుత్తరమిచ్చెదమో ఎదురుచూచెను.

ఆ స్థలమునందు, బైబిలు యొక్క ప్రాధాన్యతను గూర్చియు, పాప ఫలితమును గూర్చియు సంభాషణ జరిగెను.

ఒకడు రక్షింపబడుటకు ఏది అవసరమైనదైయున్నది అను దానిపై వారు సంభాషించిరి.

బైబిలునందు చెప్పబడిన దేనిని గూర్చియు మనకు అనుమానము అవసరము లేదు.

ఔను జీవితాలను మార్పు చేయుశక్తి బైబిలే. అది దేవుని శక్తియై యున్నది (రోమా 1:16 రోమా 12:1,2).

అయితే మీలో చాలామంది ఎవరినో ఒక దుర్మార్గుని జీవితమును, అతని కఠినత్వమును చూచి - అతనిలోనున్న నూతనమైన మార్పును చూచి ఇతడు ఇదివరకు చూచిన వ్యక్తియాయని అనుకోవచ్చు.

అయితే ఆ క్రొత్త వ్యక్తి నీవు ఇదివరకు చూచిన పాతవ్యక్తి మాత్రము కాదు.

కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను. ఇదిగో సమస్తము క్రొత్తవాయెను (2 కొరింధి 5:17).

ఇట్టి నూతనమైన మార్పు, అధికారము వలనగాని, బెదిరించుట వలన గాని రాదు గాని కేవలము దేవుని వాక్యము యొక్క మహాశక్తిని బట్టియే మార్పు వచ్చును.

బైబిలునకు తమ భక్తిని చూపుటవలన వారి జీవితమును మార్చి వేయునది బైబిలని కొందరు వాదించెదరు. వారి యోచన సరియైనదే!!! ఎప్పుడు? దేవుని ఆజ్ఞలు కనురెప్పపాటులో కూడ తృణీకరించనంత వరకు.

దేవుని ఆజ్ఞలు ప్రకృతికి అతీతమైనవి. ఎందుకనగా దైవమే ఆ గ్రంథకర్త. గాని ఆ గ్రంథ లేఖకుడు మాత్రం మానవుడు. ఆ పరిశుద్ధ గ్రంథము అమోఘమైన దైవాధికారము నైయున్నది. దానియందు సార్వత్రికమైన ప్రయోజనములు గలవు. నిత్యస్థిరత దాని యందుగలదు.

బైబిలు గ్రంథమునకు మిక్కిలి యుక్తమైన స్థానము నీ జీవితములో ఎందుకు ఇవ్వకూడదు?

గ్రంథములకు గ్రంథమైనది బైబిలు. ఇది పరిశుద్ధమైనది. దీనియందుగల దైవజ్ఞానము ఎక్కువగా తెలుసు కొనుటకు సమయము పోనియ్యకు. అనేక ఆశ్చర్య కరములైన విషయములు నీ జీవితమును మార్పుచేయును. తత్ఫలితముగా నిత్యజీవము పొందెదవు.

- ఎడ్డీ కూపర్.

# కష్టకాలముల యందు బైబిలును గౌరవించుట

## (Respecting the Bible in difficult times)

- Steve Snider

"గర్విష్టులు నామీద అబద్ధము కల్పించుదురు. అయితే పూర్ణహృదయముతో నేను నీ ఉపదేశములను అనుసరింతును.

నేను నీ ఉపదేశములను ధ్యానించు చున్నాను. గర్విష్టులు నా మీద అబద్ధము లాడినందుకు వారు సిగ్గుపడుదురు గాక.

భూమి మీద నుండకుండ వారు నన్ను నాశనము చేయుటకు కొంచెమే తప్పెను. అయితే నీ ఉపదేశములను నేను విడువక యున్నాను.

నీ ఉపదేశములవలన నీవు నన్ను బ్రతికించితివి నేనెన్నడును వాటిని మరువను" (కీర్తనలు 119:69, 78,87,93).

జీవితంలో కొన్ని సంఘటనలు లేక కొన్ని విషయాలు కష్టతరమైనప్పుడు ఎక్కడకు వెళ్లుదువు? ఒకవేళ నీ మంచి స్నేహితుని యొద్దకు వెళ్లవచ్చు, నీ తల్లి దండ్రుల యొద్దకు గాని వేరే కుటుంభ సభ్యుని యొద్దకుగాని లేక క్రీస్తు నందొక సోదరుడు, సోదరి యొద్దకుగాని, లేక సంఘ నాయకులలో ఎవరో ఒకరి యొద్దకు గాని పోవచ్చును.

నిజముగా నీవు తీసుకున్న ఈ నిర్ణయంలో ఏ ఒక్కటియు తప్పుకాదు. గాని మనలను దేవుని వాక్యము నుండి తప్పుడు త్రోవకు మళ్ళించువారు వీరిలో ఉండరా? ఉందురు.

పరిస్థితులు క్షేమముగా, సుఖవంతముగా గడిచి పోవుచున్నప్పుడు, బైబిలును తరుచుగా గౌరవించుదుము దానిపై లక్ష్య ముంచెదము. గాని ఏ కారణము చేతనైన కష్టాలు సంభవించినప్పుడు బైబిలు యొక్క బోధలను గూర్చి ఆలోచించినట్లైతే, బైబిలునందు శ్రమలనుభవించిన విశ్వాసులైన మోషే, అబ్రహాము, లోతు, ప్రవక్తలు, అతి ప్రాముఖ్యముగా శ్రమలు అనుభవించిన యేసు క్రీస్తును గూర్చి తలపోయుచు విశ్వాసులకు శ్రమలు ఎల్లప్పుడు కలుగుచుండుననియు, వీరందరూ దేవుని పరిచారకులుగా శ్రమల కాలమునే గడిపిన వారని ఆలోచన కలిగి యుందుము.

దేవుని వాక్యమును తృణీకరించుట వలన అబద్దాలాడితిని. మూర్ఖముగా ప్రవర్తించి తిని పూర్తిగా క్షీణించిపోతినని కీర్తనల గ్రంథకర్తయైన దావీదు తనకు కలిగిన దుఃఖకరమైన పరిస్థితిని గూర్చి తనలో తాను

అనుకొనెను.

దావీదునకు ఇట్టి బలమైన పరివర్తన కలుగుటకు గల కారణమేమి?

"నీ ఉపదేశమువలన నీవునన్ను బ్రతికించితివి నేనెన్నడును వాటిని మరువను (కీర్తనలు 119:93).

తన జీవితములో కలుగు శ్రమల సమయాలలో దేవుని వాక్యము, ప్రోత్సహించి ధైర్యపర్చుననియు, క్షేమకరమైన మార్గములో నడిపించుననియు కీర్తన గ్రంధకర్త ఎఱుగును.

కొందరు మనలను గూర్చి అబద్ధాలు చెప్పినప్పుడు మనము ఏమి చేయుదుము?

కొందరు మనలను అవమానకరముగా మాటలాడినపుడు మనము ఏమి చేయుదుము?

మన సమస్యలే మనలను క్షీణింప జేయుచున్నట్లు మనకు కన్పించుచున్నప్పుడు మనము ఏమి చేయుదుము? మనము విడిచిపెట్టదుమూ, కోపగించుకొందుమా? సంఘమును విడిచి పెట్టెదుమా? లేక దేవుని వాక్యమును అంటిపెట్టుకొని ఎప్పటికి బలమైన వారిగా ఉందుమా?

మత్తయి సువార్త నాల్గవ అధ్యాయము నందు యేసు సాతాను చేత శోధింపబడినపుడు వ్రాయబడిన దేవుని వాక్యముయొక్క ఆధారముతో సాతాను కలిగించిన ప్రతిశోధనను జయించెను. మన ప్రభువుదేవుని వాక్యము నందుగల వాగ్దానముల బలమునొంది ఆదరణ పొందిన ప్రభువును మాదిరిగా కలిగి మనము ఆయనను అనుసరించినయెడల తప్పక శోధనలు జయించెదము.


బైబిలును అత్యధికముగా గౌరవించు మన యదార్ధతను పరీక్షించుట కొరకు క్రూరమైన, కఠినమైన శోధనలు సంభవింప వచ్చును.

అకారణముగా మన జీవితాలలో అనేకములైన శోధనలు సంభవించుండు నప్పుడు దావీదువలె మనమును దృఢనిశ్చయము కలిగినవారమై యుందము.

అయితే రూఢియైనది నిజమైనది ఒక విషయము మనము తప్పక జ్ఞాపక ముంచుకోవలసినది.

మనము ఎట్టి పరిస్థితుల్లోను దేవుని వాక్యము నుండి తొలగి పోరాదు. ఎందుకనగా దేవుని వాక్యమునందు నిత్యజీవము గలదని మనము ఎఱుగుదుము.

స్టీవ్ స్నైడర్.



# మేము యేసును చూడగోరుచున్నాము

("We wish to see Jesus!")

- Loy Mitchell

"వారు గలిలయలోని బేత్సయిదా వాడైన ఫిలిప్పు నొద్దకు వచ్చి - అయ్యా, మేము యేసును చూడ గోరుచున్నామని అతనితో చెప్పగా!" (యోహాను 12:21).

1) ఈ ప్రజలు ఎవరు?

ఇరువది యవ (20) వచనము ప్రకారముగా వారు గ్రీకులు. పండగలో ఆరాధింపవచ్చిన వారిలో కొందరు గ్రీసుదేశస్తులు ఉండిరి. వారు కొర్నేలి వలె భక్తి పరులును, అత్యంతాశక్తి గలవారైన ప్రజలా? గ్రీసుదేశ ప్రజలు యూదామతము నుండి వచ్చిన వారా? వాక్యము మనకు అలాగు తెలియజేయలేదు. వారు పరిశోధక బుద్ధితో తెలిసికొన నిచ్ఛగల వారైయుండ వచ్చును. ఒకవేళ వారు మన ప్రభువు చేసిన గొప్ప అద్భుతకార్యములను గూర్చి విని యుండవచ్చు. అందువలన ప్రభువును వ్యక్తిగతముగా చూడవలెనని ఆశించిరేమో మనకు మాత్రం తెలియదు.

2) వారు మిక్కిలి న్యాయయుక్తముగల ఒక గొప్ప వ్యక్తిని చూడవలెనని ఆశించి తిరా? ఔను! ఔను!! యేసును చూచుట గొప్ప ఘనత కన్నను వారి ఉద్యోగములు ప్రాముఖ్యము కాదని భావించిరి. ఆహారము, వస్త్రము, గృహము అవసరమైనను, ప్రభువును చూచుటయే మహా గొప్పభాగ్యమని ఎంచిరి. అమెరికా దేశ ప్రెసిడెంటును ఎప్పుడైనను వ్యక్తిగతముగా చూచితిరా? అది బహుశః వారి జీవితములో సంభవించిన ప్రాముఖ్య మైనసంఘటన ఎంచుకొని యుండవచ్చును.

చాలా సంవత్సరములు క్రిందట, ఆఫ్రికాలో రొఢీషియా దేశపు ప్రసిడెంటుతో నేను, నాభార్య డోనాయు ఒకే బల్లయొద్ద కూర్చొంటిమి.

మరియొక సమయమున ఒక కార్యక్రమములో ఒకే రూములో ప్రధాన మంత్రితో మేము ఒక రాత్రి భోజనము చేయుట తటస్థించెను. అది గొప్ప మహాభాగ్యమని ఎంచుకొంటిమి. ఏది ఏమైనప్పటికైనను యేసును చూచుట మనందరికి అది మహాగొప్ప భాగ్యము. ఆయనను మన స్వంత రక్షకునిగా చూచుచున్నావా? మన అనుదిన జీవితమునందు ఆయనను ప్రభువుగా చూచుచున్నావా?

3) నేడు నీవు ఆయనను ఎక్కడచూచు చున్నావు? మనము ఆయనను దైవ లేఖనముల యందుచూడవలెను. పెంతెకొస్తు


పండగనాడు పేతురు బోధించిన దైవ సందేశము జాగ్రత్తగా చూచెదము: పేతురు లేఖనాధారములతో అతడు లేఖనాను సారముగా మాట్లాడినందున వారు యేసును చూడగలిగిరి. మెస్సయ్య రాకడను గూర్చి పాత నిబంధన స్పష్టముగా మాట్లాడెను (యెషయ 53 అధ్యాయము చూడండి). సిలువ వేయబడిన యేసుక్రీస్తును చూడగలుగునట్లు పౌలు ఆయనను గూర్చి అనేక సంగతులను బోధించెను.

క్రైస్తవుల యొక్క జీవితములయందు మనము యేసును చూడగలము అని పౌలు వ్రాసెను. "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను ఇకను జీవించువాడను నేను కాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను (గలతి 2:20).

4) యేసును చూడగోరు కోరిక నీకుంటే గ్రీకుల వంటి ఆశక్తి నీకు ఉందా?

బైబిలు తెరచి యేసును గూర్చిన వాక్యములను అంగీకరించుము. ఆ బోధకుని నీ జీవితములోనికి ప్రతీ వారము రమ్మని అడుగుము. అప్పుడు ఆయన వాక్యము నందు ఆయనను చూడగలవు. ఆదివారము ఉదయమున బుధవారము రాత్రులలో జరుగు ప్రతి బైబిలు క్లాసులయందు ఆయనను కనుపరచగలవు. ప్రభువు దినమును నిర్లక్ష్యము చేయుకుము. దైవభక్తి గల స్త్రీ పురుషుల జీవితముల యందు ప్రభువును చూడగలిగితే యేసును నీలో జీవించుచున్న యేసును నీలో ఇతరులు చూడగోరు కోరిక ప్రోత్సహించును. యితరులు నిలో కీస్తును చూడగలరా?

– లోయ్ మిట్చెల్.



# రక్షణ : దేవుని ఉచిత వరమే

## (Salvation God's Free Gift )

- Gordon Hogan

రక్షణను గూర్చిన సత్యము యొక్క మర్మము జీవాధారమైనది, ఎందుచేతననగా ఈ అంశమును తప్పుగా భావించుటవలన సాతాను అతని దూతలు శాశ్వతముగా దేవుని నుండి వేరై పోయిరి. అందుచేత ఇది జీవన్మరణముల యొక్క విషయమైనది.

యేసు మరణించి, పునరుత్థానుడై ఆయన ఆరోహణమైన తరువాత, యెరూష లేము పట్టణ ముందు గల యూదులు పెంతెకోస్తు పండుగను జరుపుటకు అందరూ ఒక చోట కూడిరి. వారిని విభ్రాంతిని కలుగజేయు మెస్సయా మరణమును గూర్చిన సత్యము వారిని ఉలికి పడునట్లు చేసెను. వారు విని చాలా కలత చెంది సహోదరులారా మేమేమి చేతుమని న్యాయమైన ప్రశ్నవేసిరి. (అ।। కార్యములు 2:37). సరియైన సమాధానములు (జవాబులు) లభించుట కొరకు సరియైన ప్రశ్నలు అడుగవలెను. ఆ యూదులు సరియైన ప్రశ్నవేసి నందున క్రీస్తుదేవుని కుమారుడైన మెస్సయా అని క్రీస్తును గూర్చిన సత్యమైన జవాబు పొందిరి. పేతురు దేవుని వలన ప్రేరేపింపబడినవాడై "మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతీవాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు" అని చెప్పెను. (అపో.కా2:38). పేతురు ఆ జవాబును హెచ్చరికగా తెలిపెను. మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. ఇంచు మించు 3000 మంది బాప్తిస్మము పొంది రక్షణ పొందుటకు ఇష్టపడిరి (V41) మన నాశనకరమైన స్థితిని మనము గుర్తించని యెడల మనము రక్షణను కోరుకొన కుందుము.

దురదృష్టవశాత్తు మనుష్యులలో అనేకులను సాతాను శోధించుచు దేవుడు రక్షించలేదని ఆటంక పర్చుచుండుట వలన, దేవునికి లోబడుదుమా లేక లోబడకుందుమా! ఒక్కక్షణం ఆలోచించండి!!!

మానవుడు తన పాపమువలన దేవునినుండి వేరైపోయాడని పౌలు స్పష్టముగా తెలియజేసెను. అట్టివారు సమస్తమైన దుర్నీతి చేతను, దుష్టత్వము చేతను, లోభము చేతను, ఈర్ష్యచేతను నిండుకొని, మత్సరము నరహత్య, కలహము, కపటము, వైరమను

వాటితో నిండినవారై, కొండె గాండ్రును అపవాదకులును దేవద్వేషులును, హింసకులును, అహంకారులును, బింకములాడు వారును, చెడ్డవాటిని కల్పించు వారును, తల్లి దండ్రుల కవిధేయులును అవి వేకులును, మాట తప్పు వారును, అనురాగ రహితులును, నిర్ధయులునైరి. ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని విధిని వారు బాగుగా ఎరిగి యుండియు వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించి వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు (రోమా 1:28-32).

ఈ పైన చెప్పబడిన జాబితాలో ఎక్కడో ఒక చోట మనము తప్పక ఉందుము. ఇటువంటి వాటిని చేయు ప్రజలు, మరణమునకు తగినవారు - దేవునినుండి ఎడబాటైనవారు. మన పరలోకపు తండ్రి ఆయన కృపచొప్పున ఆయన కుమారుని ద్వారా ప్రజలందరకు ఉచితముగా అనుగ్రహించిన రక్షణ భాగ్యముకొరకు కృతజ్ఞతలు. యేసు మనలను రక్షించుటకొరకు పరలోకమును విడిచెను. ఆయన మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు (1 తిమోతి 2:4).

కడవరి కాలమందు నిత్యరక్షణ మనకొరకు బయలుపరచబడెను (1 పేతురు 1:5).

మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొంద వలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము (అ॥ కార్యములు 4:12).

డేవిడ్ లిప్స్‌కొంబు యూనివర్సిటీ యొక్క ప్రధమ అధ్యక్షుడైన హెరాల్టు హేస్‌లిప్ అనువాడు ఒక మంగలి వానిని గూర్చిన కథను చెప్పెను. ఆ మంగలివాడు తన కిటికిపై ప్రతివారు చదువుకొనులాగున సైన్ బోర్డు వ్రాసెను "రేపు ఉచితముగా క్షౌరము చేయబడును" అని వ్రాసెను గాని ఆ బోర్డు ఎన్నడు తీయక అట్లే ఉంచెను. అతడు ఎన్నడు ఉచితముగా క్షౌరము చేయలేదు. ఎందుకనగా రేపు అనునది ఎన్నడు రాదుగనుక!! అ॥పౌలు ఈలాగు వ్రాసెను:

"అనుకూల సమయము నందు నీ మొర నాలకించితిని రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని అని ఆయన చెప్పుచున్నాడు గదా! ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము. ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరింధి 6:2).

**రక్షణ ఉచితముగా ఇయ్యబడెను.**

పౌలు మరల చెప్పుచుండెను. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి

యున్నారు, అది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే!" (ఎఫెసీ 2:8).

ఎట్లైనను దేవుడు ఈ ప్రశస్థమైన వరమును గూర్చి ఎవరినైనను బలవంతము చేయుట లేదు. మనము అంగీకరించిన ఈ రక్షణ వరము, విశ్వాసము ద్వారా విధేయత యొక్క సాధకము వలననే కలుగును. యేసు ఈలాగు బోధించెను. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును. నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16).

- గోర్డన్ హోగన్.

## Thorns, Nails, Spears, Crowns

His holy fingers made the bough
Which grew the thorns that crowned His brow.
The nails that pierced His hand were mined
In secret places He designed.

He made the forest whence there sprung
The tree on which His body hung.
He died upon a cross of wood
Yet made the hill on which it stood.

The spear which spilled His precious blood
Was tempered in the fires of God.
The grave in which His form was laid
Was hewn in rocks His hand had made.

The throne on which He now appears
Was His from everlasting years.
Not thorns but glory crowns His brow,
And every knee to Him shall bow.

- Selected

# ఏమి తెలుసుకొని చేయవలెనని నిన్ను దేవుడు కోరుచున్నాడు

## (What God wants you to know and to do)

- Clayton Pepper

"ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతి దండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచువారికి శ్రమయు శ్రమ పొందుచున్న మీకు విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే!" (2 థెస్సలోని 1:7-9).

సువార్తకు అవిధేయత చూపు ప్రతి ఒక్కరు నరక పాత్రులగుదురు - సువార్త అనగానేమి? దానికి విధేయులగుట ఎట్లు?

"సువార్త ఏమైయున్నది"

అపోస్తలుడైన పౌలు జవాబు ఇచ్చెను.

"మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను, మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచి యున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్తను మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్నయెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు. నా కియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని అదేదనగా లేఖనముల ప్రకారము క్రీస్తుమన పాపముల నిమిత్తము మృతి పొందెను సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (1 కొరింథి 15:1-4). పౌలు ఈలాగున వ్రాసెను "పాపమునకు శిక్షార్హులమైన మనకొరకు మన పాపములు ఆయనపై వేసుకొని శిక్షపొందెను.

"ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" (రోమా 6:23).

ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను. నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు. మంచి వాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును! అయితే దేవుడు మన యెడల

తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము. (రోమా 5:6-9).

**సువార్తకు విధేయులగుటకు ఆలస్యము చేయువచ్చునా?**

సువార్తకు విధేయత చూపుటకు కొందరు సమయమును పోనీయక పోవుటలో రెండు కారణములు గలవు.

1) జీవితము అనిశ్చయమైనది. ఈ జీవితము అశాశ్వతమైనదని ఎరుగుదుము. ఈ అశాశ్వతమైన జీవితానికి తరుచుగావచ్చు రోగముల వలన గాని ప్రమాదాలవలన గాని అకస్మాత్తుగా మరణము సంభవించును. హెబ్రి గ్రంథకర్త ఈలాగు తెలియజేయు చుండెను. "మనుష్య లొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రి 9:27).

2. మనము అనుకొనని ఘడియలో క్రీస్తు దినము వచ్చును. "రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును (1 థెస్స 5:2). ఇది ఎప్పుడు జరుగునో ఎవరికిని తెలియదు. భిన్నమైన సువార్తను గూర్చి జాగ్రత్తగా ఉండుము. క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగి పోవుట చూడగానాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవర పరచువారు కొందరున్నారు (గలతి 1:6-8).

**సువార్తకు విధేయత చూపువారెవరు?**

1) క్రొత్త జన్మను కోరుకొనువారు (యోహాను 3:3-5). సువార్తకు అవిధేయులై నాశనకరమైన స్థితిలో నున్న ప్రజలందరూ రక్షించబడుటకు క్రీస్తును తన రక్షకునిగా అంగీకరించుటయే గాక సువార్తకు విధేయత చూపి రక్షణపొందాలి.

2) చిలకరింపు బాప్తిస్మము పొందిన వారందరు :- నీటి బాప్తిస్మము నందు పాతిపెట్టబడాలి (రోమా 6:3-7; కొలస్స 2:12; యోహాను 3:20). సువార్త బోధింపబడి, సంపూర్ణముగా అర్థము చేసుకొనిన వారు విధేయత చూపవలెను. వాక్యములో లేఖనాలు తెలియజేయు బడినట్లుగా చిన్న పిల్లలు లేక పసిపిల్లలకు చిలకరింపు బాప్తిస్మము యియ్యరాదు.

3) క్రీస్తును మీ హృదయములోనికి చేర్చుకోమని చెప్పబడి పాపముల నిమిత్తము ప్రార్థించమని చెప్పబడిన వారందరూ : లూకా 18:9-14 వరకు చెప్పబడిన పరిసయ్యుడు

సుంకరి కథను ఉపమానముగా ఆధారము చేసుకొని స్వనీతి పరుల ప్రవర్తనను మాని దేవుని వాక్యము చెప్పబడినట్లుగా రక్షణకొరకు బాప్తిస్మము ఒక భాగముగానున్నదని బోధించుచుండెను. సువార్తకు లోబడనివారు రక్షణపొందరు అనునది వాస్తవమైయున్నది.

4) ప్రార్థన వలననే రక్షణ పొందెదరని బోధింపబడిన వారందరూ :- పాపము చేయు క్రైస్తవులు తమ పాపములు క్షమించ బడుటకు ప్రార్థించ వలెనని లేఖనములు తెలియజేసెను (యాకోబు 5:16; అ॥ కార్యము 8:22). ఏది ఏమైనప్పటికి క్రీస్తు గాని అపోస్తలులు గాని, ఎవరైతే సువార్తకు విధేయులు కానివారో అట్టివారి యొక్క ప్రార్థనల వలన పాపక్షమాపణ జరుగునని వారు బోధించలేదు; దేవుని ఆజ్ఞలకు విధేయులైన వారి ప్రార్థనలవలన వారికి పాపక్షమాపణ కలుగును.

విశ్వాసము వలన రక్షణ పొందెదరని నమ్మిన ఒక స్త్రీని కేన్సర్ జబ్బుతో నున్న ఒక వ్యక్తి వివాహ మాడెను; సువార్తకు లోబడుటలో పాపక్షమాపణకు సంబంధ మేమియు లేదని ఆ స్త్రీ తలంచెను. అటువంటి బోధలు చేయు బోధకుని ఆమె ఏర్పరచుకొనెను. అతడు క్రీస్తును నమ్మినవాడే! గాని సువార్తకు విధేయత చూపించు స్వభావము గల మనసులేని వాడు. రక్షణకు బాప్తిస్మము అవసరము లేదని నమ్మువాడు. ఒకనాడు వారు ముగ్గురు ఒక మంచము చుట్టు కూడుకొని ఒకరి చేతులు ఒకరు పట్టుకొని ప్రార్థించిరి. ఆమె భర్త ఆమెను చూస్తూ, రక్షణ పొందితినని పలికెను. గాని క్షమాపణను గూర్చిన భావము అతనికి అర్థము కాలేదు. రక్షణను గూర్చి బైబిలు ఏమి బోధించున్నదో అతని భార్యకును కూడ తెలియక ఉండెను. అయితే ఆ బోధకుడు ఆమె భర్తను రాజ్యపు తలుపు నొద్దకు తీసుకువెళ్ళెనుగాని ఆ రాజ్యము లోపలికి ఎట్లు వెళ్ళవలెనో బోధించలేక పోయెను. రక్షించబడుటకు గల అవసరతలన్ని చేసితినని ఆ చనిపోయినవాడు అనుకొనెను (అ॥ కార్యములు 2:38; మార్కు 16:16; అ॥ కార్యము 22:16).

ప్రభువు ఆజ్ఞాపించిన ప్రకారముగా సువార్తకు లోబడు అవసరత తప్పక ఉన్నది. లేనియెడల నిత్య శిక్షకు పాత్రులగుదురు. 2 థెస్సలోని 1:7-9.

మీయొక్క మనస్సులో సంశయములు ఉండునుగదా? అవి తప్పక ఆదరించున వియునై యున్నవి. అనుమానములతో అయోమయపు స్థితిలో ముంచి వేయు సంగతులును గలవు.

నీవు సువార్తకులోబడని యెడల నీవు నిర్లక్ష్యము చేయకూడదని నిన్ను మేము బ్రతిమాలుకొనుచున్నాము.

**- క్లేటన్ పెప్పర్.**

# బాప్తిస్మము ఎందుకు?

## (Why Baptism?)

- Bobby Wheat

మత సంబంధమైన విషయములలో అధికతరమైనవి చర్చించుటలో తర్కవితర్కములు కలుగజేయు ప్రాముఖ్యమైన అనేక విషయములు గలవు. అవి బాప్తిస్మమును గూర్చిన చర్చ కన్నను చాలా ప్రాముఖ్యమైనది. కొందరు బాప్తిస్మము అనవసరమనుచున్నారు. అసహ్యమైన దానిగా కూడ భావించుచున్నారు కాబోలు.

బాప్తిస్మమును ఆత్మీయముగా అభ్యసించు శ్రేష్టమైన కార్యముగా ఇతరులు చూచుచున్నారు.

ప్రస్తుతము బైబిలు గ్రంధము బోధించుచున్న బాప్తిస్మమును గూర్చిన సంగతులు గొప్ప శ్రేష్టమైనవిగాను, ప్రాముఖ్య మైనవిగాను అనేకులు నమ్ముచున్నారు. గనుక బాప్తిస్మము ఎందుకు? అను మన ప్రశ్నను గూర్చి తెలిసికొందము.

క్రొత్త నిబంధన కాలమునందు బాప్తిస్మము అనగా అర్థమేమిటి? బాప్తిస్మము యొక్క సరియైన విధము ఏమైయున్నది? బాప్తిస్మము యొక్క ఉద్దేశ మేమైయున్నది? బాప్తిస్మము మతపరమైన ఆజ్ఞయై యున్నదా? లేక కల్పితమైనదా? మొదలగు విషయములు తెలుసుకొందము.

బాప్తిస్మము :- ఈ పదము యొక్క అర్థము

క్రొత్త నిబంధన యొక్క బోధలు ప్రకారముగా అర్థమగును. బాప్తిస్మము అనుపదము నందు ఎటువంటి భావము ఇమిడి యున్నదో దానిని మనము తప్పక సాధ్యమైనంత వరకు సంపూర్ణముగా అర్థము చేసుకొందుము. బాప్తిస్మము అనుపదము ఇంగ్లీషు పదముకాదు, గ్రీకు భాషలో బాప్టిజో అను పదమును వాడెను. బాప్టిజో అనుగ్రీకు పదమును ఇంగ్లీషులోనికి తర్జుమా చేయగా బాప్తిస్మము అను పదము వాడబడెను. బాప్తిస్మము అను పదమునకు మూలమైన అర్థము “ముంచుట” “మునుగుట”.

ఉదా:- ఒక గుడ్డ ముక్కకు ఒక రంగు నుండి వేరొక రంగుగా మార్పుచేయుటకు ద్రావకములో ముంచి అద్దకము చేయు ఉద్దేశమైయున్నది. ద్రావకములో సంపూర్తిగా ముంచబడుటవలన పూర్తి రంగును ధరించును.

అ॥ కార్యములు 8వ అధ్యాయములో

ఐతియొ పీయుడైన నపుంసకుడు క్రైస్తవుడుగా ఎట్లు మార్పుచెందెనో మనకు లేఖనములు తెలియజేయు చుండెను. పిలిప్పు అనుసువార్తికుడు క్రీస్తును గూర్చి అతనికి బోధించెను. దానిని 39వ వచనములో లూకా మనకు తెలియజేయుంచుండెను: "పిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట పిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. పిలిప్పు నపుంసకుని నీటిలో సంపూర్ణముగా ముంచి వేయుటకు వారిరువురు నీటిలోనికి దిగిరి."

బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి మనకు యోహాను 3:23లో తెలియజేసెను.

"సలీము దగ్గర నున్న ఐనో నను స్థలమున నీళ్ళు విస్తారముగా ఉండెను గనుక యోహాను కూడ అక్కడ బాప్తిస్మ మిచ్చుచుండెను. జనులు వచ్చి బాప్తిస్మము పొందిరి."

నీళ్ళు విస్తారముగా ఉండు స్థలమును యోహాను బాప్తిస్మములో సంపూర్ణముగా ముంచబడుటకు విస్తారమైన నీళ్లుండు స్థలమును ఎన్నుకొనెను. బాప్తిస్మమును గూర్చి తెలియజేయు భావగర్భితమైన తాత్పర్యము ఇమిడి యున్నది.

యేసుతో మరణించి యేసుతో సమాధి చేయబడి యేసుతో లేచుట అను సంపూర్ణమైన భావము నీటి బాప్తిస్మము నందు యిమిడి యున్నది. పౌలు బాప్తిస్మమును గూర్చి శక్తిగల క్రియను గూర్చి వ్రాసినప్పుడు చాలా స్పష్టముగా వ్రాసెను.

"ఆలాగైన ఏ మందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగుదానిలో జీవించుదుము?

క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి మరియు ఆయన మరణము యొక్క సాదృశ్య మందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగల వారమై యుందుము (రోమా 6:1-5).

ఒక వ్యక్తి చనిపోయినపుడు అతనిని లోతైన గోతిలో పరుండబెట్టి పూర్తిగా మట్టితో కప్పివేయుదుము. అలాగుననే క్రీస్తు విషయములో ఆయనయొక్క శరీరమును బండను తొలిపించిన సమాధియందు ఆయనను పెట్టి ఆ సమాధి ద్వారమునకు రాయి పొర్లించిరి. ఆయన శరీరము పూర్తిగా మూసివేయబడెను.

యేసుయొక్క మరణము, సమాధి,

పునరుత్థానముతో సమానమైన బాప్తిస్మము క్రైస్తవుల కొరకు ఉద్దేశింపబడి ఏర్పరచబడెను.

ఒక వ్యక్తి తనపాపము నిమిత్తమై క్రీస్తుతో మరణించుటకు తన్ను తాను సమర్పించుకొని బాప్తిస్మము నందు పాతిపెట్టబడి, నూతన జీవము పొందినవానిగా నీటిలో నుండి పునరుత్థానుడై లేచును. క్రీస్తు పునరుత్థానము నందు మనమును పాలి భాగస్తులమై యుండునట్లు బాప్తిస్మము నందు క్రీస్తుతో చనిపోయి యున్నామని పౌలు తెలియ జేయుచుండెను.

క్రీస్తుయొక్క పునరుత్థాన విజయోత్సవములో పాలి భాగస్తుడగుటకు, విశ్వాసి పాపమరణ నియమముల నుండి విడుదల పొందుటకు బాప్తిస్మము సాధనమై యున్నది.

## బాప్తిస్మము ఎందుకు?

లూకా వ్రాసిన అపోస్తలుల కార్యము నందు బాప్తిస్మమును గూర్చి ఎన్నిసార్లు వ్రాసెనో మనము చూడగలము.

యేసు ఆరోహణమైన తరువాత అపోస్తలుల కార్యము రెండవ అధ్యాయము నందు, పెంతెకోస్తు పండగ దినమున ఆకాశము క్రింద నుండు ప్రతి జనములో నుండి గుంపులుగా కూడివచ్చిన వారికి పేతురు బోధింపసాగెను.

యూదులు అతని బోధవిని అందరూ విశ్రాంతి నొంది దేవుని కుమారుని నిజముగా సిలువ వేసితిమని వారి హృదయములో నొచ్చుకొని, సహోదరులారా, మేమేమి చేతుమని ప్రశ్నించిరి. వారి ప్రశ్నకు పేతురు జవాబుగా :- మీరు మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు అని చెప్పెను. (అ॥కార్యములు 2:38). పేతురు బోధ ద్వారా బాప్తిస్మమును గూర్చి మనకు తెలియ జేయుచుండెను.

మారుమనస్సు పొందిన విశ్వాస జీవితము నందు రెండు విషయములు జరుగును. ఒకటి పాపక్షమాపణ, రెండు, పరిశుద్ధాత్మ అను వరమును పొందుట. మొదటిగా పాపక్షమాపణ అనునది రక్షణకు సాదృశ్యమై యున్నది. పరిశుద్ధాత్మ అనువరము, రక్షణ పొందినవాడు దేవుని ప్రత్యక్షతను పొందుచు ఉండువాడు.

పౌలు క్రీస్తులోనికి మార్పు చెంది యున్నట్లు లూకా రికార్డు చేసి యుండెను.

అననీయ అనునతడు దమస్కునందు గల సౌలు నొద్దకు వచ్చెను; సౌలు దృష్టిని పునరుద్ధరించెను. అననీయ సౌలుతో - మన పితరుల దేవుడు నిన్ను నియమించి యున్నాడు. నీవు కన్న వాటిని గూర్చియు విన్నవాటిని గూర్చియు సకల మనుష్యుల ఎదుట ఆయనకు సాక్షివైయుందువు. గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము

పొంది నీ పాపములను కడిగివేసి కొనుమని చెప్పెను (అ॥ కార్యములు 22:12-16).

బాప్తిస్మము ఎందుకు? గలతి పత్రికలో ఈలాగున లేఖనముల యందు వ్రాయబడెను. "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతి 3:26-27).

పౌలు దీనిని మనకు ఈ లాగున విపుల పర్చుచుండెను "బాప్తిస్మము పొందకుండ క్రైస్తవుడగుట అసాధ్యమని" తెలుపుచున్నాడు.

బాప్తిస్మమునకు విశ్వాసము ముఖ్యము. ఒక వ్యక్తి బాప్తిస్మము వలన క్రీస్తును ధరించుట చేత దేవుని కుమారుడగును.

ఒక వ్యక్తి బాప్తిస్మమునకు లోబడి క్రీస్తునామమున నీటిలో ముంచబడి, నూతన జీవము పొందిన వానిగా నీటినుండి లేపబడినవాడు. క్రీస్తు రక్తము వలన రక్షణ పొందినవాడే క్రైస్తవుడై యున్నాడు.

*- బాబీ వీట్.*

# MY MOTHER'S HANDS

When I was just a little girl,
They tucked me in at night,
In items of sickness, scrapes, and bumps
They made my wrongs all right.

The cakes and pies, the dirty clothes,
Those endless hours of work;
They mended socks and broken hearts
And never did they shirk.

They blistered from a scorching iron
They chapped from winter's freeze,
They held my hand or pushed the swing
To fly above the trees

Through good and bad, they gave God praise
And folded in a prayer.
My mother's love, my mother's hands
God's gift beyond compare.

**- JANET RUMPF**

# నీవేమి ధరించుకొన్నావు?

## (What Have You Put on ?)

- Kabita Gootam

ప్రజలు తమ అంతస్థుకు తగినట్లుగా దుస్తులు ధరిస్తారు. మన వస్త్రధారణను బట్టి మన అంతస్థు తెలియునగును. కొన్ని సందర్భాల్లో ఆయా వ్యక్తులు ధరించే దుస్తులు వారు చేసే పనిని తెలియజేస్తాయి. ఉదా: పోలీసులు, నర్సులు, స్కూలు పిల్లలు. మరికొందరు ధరించే దుస్తులు వారి జాతిని తెలియజేస్తాయి. సంపన్నులు ఊదారంగు వస్త్రములను ధరించుట కద్దు (లూకా 16:19).

దేవుడు మొదట స్త్రీ పురుషులను చేసినప్పుడు వారు దిగంబరులు. దేవుడు నిషేధించిన ఫలాన్ని తినినప్పుడు "వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములు చేసికొనిరి" (ఆది.కా. 3:7). దేవుడు స్త్రీ పురుషులను వారిని మోసగించిన సర్పమును శపించెను. మరియు "దేవుడైన యెహోవా ఆదామునకును అతని భార్యకును చర్మము చొక్కాలను చేయించి వారికి తొడిగెను" (ఆది.కా. 3:21)

మన మొదటి తల్లిదండ్రులకు దేవుడే వస్త్రములను చేయించెను. యాకోబు తన భార్య యగు రాహేలు యెడల ప్రత్యేక ప్రేమను కనబరుస్తూ యోసేపుకు రంగు రంగుల అంగీని చేయించి యిచ్చెను. దేవుడు అహరోనును ప్రధాన యాజకునిగా నియమించినప్పుడు అతడు ధరించవలసిన ప్రత్యేక దుస్తులను గూర్చిన హెచ్చరికలను నిర్గమ 28:2-14లో యిచ్చెను. సహోదరులు ఐక్యత కలిగి నివసించునప్పుడు అది తలమీదపోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచు వరకు దిగజారిన పరిమళ తైలము వలె యుండునని దావీదు చెప్పెను (దా.కీ 133:2). "బాలుడైన సమూయేలు నారతో నేయబడిన ఏఫోదు ధరించుకొని యెహోవాకు పరిచర్య చేయుచుండెను. వాని తల్లి వానికి చిన్న అంగీ ఒకటి కుట్టి యేటేట బలి అర్పించుటకు తన పెనిమిటితో కూడ వచ్చినప్పుడు దాని తెచ్చి వానికిచ్చుచు వచ్చెను'' (1 సమూ 2:18-19). ఏలియా తన దుప్పటిని ఎలీషా మీద వేసి అతని ప్రవక్తగా నియమించెను. ఏలియా ఆకాశమున కారోహణమయినప్పుడు అతని దుప్పటి క్రింద పడగా ఎలీషా దానిని తీసికొనగా అతడు ప్రవక్తగా ఏలియా కంటె రెట్టింపు శక్తిని బొందెను (2 రాజులు 2:8-13). రాజులు, రాజవస్త్రములు ధరించేవారు. దుఃఖసమయాల్లో పూర్వము

ప్రజలు తమ వస్త్రములను చింపుకొనేవారు.

ఆకాను శపితమైన హాయి వారి సొమ్ములో ఒక మంచి షీనారు వస్త్రమును రెండు వందల తులముల వెండిని, ఏబది తులముల బంగారు కడ్డీని ఆశించి దొంగిలించెను. దురాశ వలన అతడు అతని కుటుంబీకులు చంపబడిరి (యెహోషువ 7:1-26). ఎలీషా యొక్క సేవకుడగు గెహజీ నయమాను దగ్గర రెండు జతల బట్టలను వెండిని ఆశించినందున కుష్టురోగముతో శపించబడెను (2 రాజులు 5:22-27).

క్రొత్త నిబంధనలో యేసు ప్రభువు జన్మించగానే ఆయన పొత్తిగుడ్డలతో చుట్టబడి పశువుల తొట్టిలో పరుండబెట్టబడెను (లూకా 2:7). బాప్తిస్మమిచ్చు యోహాను ఒంటె రోమముల వస్త్రమును మొల చుట్టుతోలు దట్టియు ధరించుకొనేవాడు (మత్త 3:4). గుడ్డివాడైన బర్తిమయిని యేసు పిలిచినప్పుడు వాడు బట్టను పారవేసి దిగ్గున లేచి యేసు నొద్దకు వచ్చెను (మార్కు 16:5; లూకా 24:4; యోహాను 20:12). యేసు సిలువ వేయబడగా సైనికులు ఆయన వస్త్రము కొరకు చీటి వేసుకొనిరి. యేసు పరమున కారోహణు డవుచుండగా తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు, ఆయన ఏ రీతిగా వెళ్లెనో అదే రీతిగా తిరిగి వచ్చునని చెప్పిరి (అపొ.కా. 1:10-11). ప్రకటన 1:13లో పాదముల మట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొనిన యేసు యోహానుకు దర్శనమిచ్చెను.

ఈ సందర్భములన్నిటిలోను ఆయా ప్రజలు ధరించికొనిన వస్త్రములను ప్రాముఖ్యంగా మనం గమనించగలము. "యేమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చి యైనను చింతింపకుడి; ఆహారము కంటె ప్రాణమును వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా?" యని యేసు చెప్పెను (మత్తయి 6:25). లూకా 16లో యున్న ధనవంతుడు ఊదా రంగు వస్త్రముల కొరకు చింతించాడు గాని ఆత్మీయ వస్త్రములను గూర్చి ఎన్నడు ఆలోచించ లేదు.

క్రీస్తును ధరించు కొన్నవారు క్రైస్తవులు. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు"(గలతీ 3:27). పౌలు ఇంకా ఇట్లు చెప్పాడు: "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించు చున్న జీవితము నన్ను ప్రేమించి నాకొరకు తన్నుతాము అప్పగించు కొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీ 2:20)

క్రీస్తును ధరించుకొన్నపుడు నూతన సృష్టి అగుదుము. "మీ చిత్త వృత్తి యందు

నూతన పరచబడిన వారై నీతియు యదార్థమైన భక్తియు గలవారై దేవుని పోలికెగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను" (ఎఫెసీ 4:23-24). మనము దేవుని సర్వాంగ కవచమును ధరించు కొనునపుడు అపవాది యొక్క తంత్రములను ఎదిరించుటకు శక్తి గలవారమగుదుము (ఎఫెసీ 6:11-17). ఏలయనగా మన ప్రాచీన స్వభావము దాని క్రియలతో కూడ విసర్జింపబడగా జ్ఞానము కలుగు నిమిత్తము మనలను సృష్టించిన వాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించు కొందుము (కొలస్స 3:10). క్రీస్తును ధరించుకొన్నవారు "జాలిగల మనస్సును, దయాళుత్వమును వినయమును సాత్వికమును దీర్ఘ శాంతమును ధరించుకొందురు'' (కొలస్స 3:12). వీటన్నిటికి పైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొందురు (కొలస్స 3:14).

క్రైస్తవ స్త్రీలు అణకువయు స్వస్థబుద్ధియు గల వారై యుండి సత్ క్రియల చేత తమ్మును తాము అలంకరించు కొనవలెనని పౌలు ఉపదేశించెను (1 తిమో 3:9-10; 1 పేతురు 4:8). క్రైస్తవులు దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని తమ్ము తాము అలంకరించుకొనవలెనని పేతురు హెచ్చరించాడు (1 పేతురు 5:5). క్రీస్తును ధరించుకొన్నవారు వినయము విధేయత, దీనమనస్సులను ధరించు కొంటారు. ఈ లక్షణాల ద్వారా వారు దేవుని మహిమపరుస్తారు.

పెండ్లి విందునకు పిలువబడినవాడు తగిన వస్త్రము ధరించుకొని యుండ నందున యజమానుడు వానిని బయట చీకటిలోనికి పడవేయిందాచిన ఉపమానమును యేసు బోధించారు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును (మత్తయి 22:11-14). లవొదికయలో యున్న సంఘమునకు ప్రభువు ఇట్ల చెప్పారు: "నీ దిసమొల సిగ్గుకనబడకుండునట్లు ధరించు కొనుటకు తెల్లని వస్త్రములను నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను" (ప్రక 3:18).

"జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవ గ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపుపెట్టక, నాతండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందు నని" ప్రభువు చెప్పెను (ప్రక 3:5-6). ఈ పుడమి పై ఆయన నామమును ధరించిన వానికి ప్రభువు యిచ్చిన వాగ్దానమిది. క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొను దినము కొరకు మనము ఆశతో ఎదురు చూచుచుందుము గాక! (1 కొరింథీ 15:53).

*-కబిత గూటం*

# క్రైస్తవునిగా ఎందుకు ఉండాలి?

## (Why one should be a Christian?)

Thomas Hartel

సంక్షిప్త ప్రసంగము

(మత్తయి 7:21-24; కీర్తన 107:43)

పరిచయం :

1. ఒకడు క్రైస్తవుడుగా యుండుటకు అనేక కారణములున్నవి.
2. ప్రతివాడు క్రైస్తవునిగా యుండాలని కోరుకోవాలి.
3. దిగువకొన్ని మంచి కారణము లీయబడినవి.

**పాపి దేవుని కలసికొనుటకు అనర్హుడు గనుక క్రైస్తవుడుగా యుండాలి.**

పాపము వలన మానవుడు దేవుని నుండి వేరైపోయాడు (యెషయా 59:1-2). అందరు పాపము చేసినవారే (రోమా 3:23).

అందరు దేవుని నెరుర్కొనుటకు సిద్ధపడాలి (హెబ్రీ 9:27)

పరతోకంలో పాపము ప్రవేశింప జాలదు (ప్రక 21:7)

పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23)

**దేవుడు రక్షణనను గ్రహించాడు గనుక క్రైస్తవుడుగా యుండాలి :**

మనం నశించినను దేవుడు ఇంకా మనలను ప్రేమించుచున్నాడు (ఎఫెసీ 2:4).

పాపలోకము కొరకు దేవుడు తన కుమారుని యిచ్చారు (యోహాను 3:16)

క్రీస్తు రక్తము అవుసరమాయెను (హెబ్రీ 9:22)

క్రీస్తు రక్తము పాపమును నివారించును (మత్త 26:28)

పాపము నుండి పవిత్రులుగా చేయుటకు క్రీస్తు రక్తము చిందింపబడెను (1యోహాను 1:7)

ప్రభువు తన సంఘమును స్వరక్తమిచ్చి కొనెను (అపో.కా. 20:28)

**దేవుడు రక్షణనను గ్రహించుచున్నందున క్రైస్తవుడు కావాలి:**

క్రీస్తు సువార్తలో శక్తి సార్వజనికమైనది (మత్త 28:19-20).

ఆయన ఆహ్వానము అందరికీ ఇయ్యబడింది (మత్త 11:28; అపొ.కా. 10:34-35; యోహాను 1:11-12)

గొప్ప వాగ్ధానముతో ఇయ్యబడినది (యెషయా 1:18; మార్కు 16:15-16)

దేవునికి లోబడు సమయము ఇదే (2 కొరింథీ 6:2).

**ఈ జీవితం అశాశ్వతం గనుక క్రైస్తవుడు కావాలి :**

ఈ జీవితం అశాశ్వతం గాని తదనంతరం శాశ్వతం, జీవము ఆవిరివంటిది. (యాకోబు 4:13-15)

జీవం నీడవంటిది (యోబు 14:1-2) సర్వ శరీరులు గడ్డిని పోలినవారు, పువ్వువంటివారు (1 పేతురు 1:24). జీవన్మరణముల మధ్య ఒక్క అడుగు మాత్రమే యున్నది (1 సమూ 20:3) నిట్టూర్పులు విడుచుచు జీవితం గడుపుదుము (కీర్తన 90:9).

**క్రీస్తును విసర్జించిన వారికి శిక్ష గనుక క్రైస్తవుడు కావాలి :**

దేవుని తీర్పు ఖచ్చితం (హెబ్రీ 9:27) తీర్పు దృశ్యం (మత్తయి 25:31-46).

నీతిమంతులు రక్షింపబడుటే దుర్లభము (1 పేతురు 4:17).

అవిధేయులు తప్పక శిక్షింపబడుదురు (2 థెస్స 1:7-9).

కలుగబోవు తీర్పు కొరకు భయముతో ఎదురుచూడవలసి వచ్చును (హెబ్రీ 10:26-27).

నీవు నిజంగా శిక్షకోరుకొనుచున్నావా?

**ముగింపు :**

నీవు క్రైస్తవుడవు కాకపోతే ఇప్పుడే క్రీస్తులోనికి ప్రవేశించు. క్రీస్తునందు విశ్వాసముంచు, పాపములవిషయమై మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందు (మార్కు 16:16; అపొ.కా. 2:38).

ఆఖరి క్షణం వరకు కనిపెట్టవద్దు.

– థామస్ హార్టల్



# "నా మాట అగ్నివంటిది కాదా?"

## (Is not my Word like a Fire?)

"నా మాట అగ్నివంటిది కాదా? బండను బద్దలు చేయుసుత్తెవంటిది కాదా?" యని యిర్మియా 23:29 లో యెహోవా దేవుడు చెప్పుచున్నాడు.

దేవుని వాక్యమైన బైబిలు అనేక విధములుగా అగ్నివలె యున్నది. వాతారవణం చాలా చలిగా యున్నప్పుడు వేడిని సుఖాన్ని కలిగించడానికి అగ్నిని వినియోగిస్తాము. అట్లే మనకు బాధ కలిగినప్పుడు బైబిలు మనకు నెమ్మది కలుగజేస్తాది. దావీదు ఇట్లు చెబుతున్నాడు: "నీ వాక్యము నన్ను బ్రతికించి యున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది" (కీర్తన 119:50)


చీకటిలో వెలుగు నిచ్చుటకు మనము అగ్నిని రాజబెట్ట వచ్చును. పాపపు చీకటిని పారద్రోలే వెలుగు దేవుని వాక్యము. యేసు ప్రభువు ఇట్లు చెప్పాడు. "ఆతీర్పు ఇదే వెలుగు లోకములోనికి వచ్చెను, గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్ క్రియలుగా కనబడకుండునట్లు వెలుగు నొద్దకురాడు. సత్య వర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యేక్ష పరచబడునట్లు వెలుగు నొద్దకు వచ్చును" (యోహాను 3:19,20). బైబిలు మనకు మార్గాన్ని చూపిస్తుంది: "వీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది" (కీర్తన 119:105).

పవిత్ర పరచి పరిశుద్ధ పరచుటలో దేవుని వాక్యము అగ్నివలె యున్నది. కలుషితమైనవి కరగిపోవునట్లు ప్రశస్త పదార్థములు పుటము వేయబడ్తాయి. మన జీవితాల్లో పాపముపై బైబిలు యొక్క ప్రభావం అట్టిదే. "నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు" (యోహాను 15:3).

అవును దేవుని వాక్యము అగ్నివంటిందే. అది మనకు ఆదరణ నిచ్చును. త్రోవకు వెలుగు చూపును,చ పాపము నుండి మనలను పవిత్రులుగా చేయును. బైబిలు కొరకు దేవుని వందనములు.

★ ★ ★

# We Have Not Known Thee



We have not known Thee as we ought,
Nor learned Thy wisdom, grace, and power,
The things of earth have filled our thought,
And trifles of the passing hour.
Lord, give us light Thy truth to see,
And make us wise in knowing Thee.

We have not feared Thee as we ought,
Nor bowed beneath Thine aweful eye,
Nor guarded deed, and word, and thought,
Rememb'ring that our God was nigh.
Lord, give us faith to know Thee near,
And grant the grace of holy fear.

We have not loved Thee as we ought,
Nor cared that we are loved by Thee,
Thy presence we have coldly sought,
And feebly longed Thy face to see.
Lord, give a pure and loving heart
To feel and own the love Thou art.

We have not served Thee as we ought,
Alas, the duties left undone,
The work with littile fervor wrought,
The battles lost or scarcely won!
Lord, give the zeal, and give the might,
For Thee to toil, for Thee to fight.

When shall we know Thee as we ought,
And fear, and love, and serve aright?
When shall we, out of trial brought,
Be perfect in the land of light?
Lord, may we day by day prepare
To see Thy face, and serve Thee there.

– T.B. Pollock

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Every Tuesday at 6:30 a.m. on MAA Channel.
Every Thursday at 7:00 a.m. on Vissa Channel.
Speaker: **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker: **P.K. Varghese,** P.O. Box 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

All of these Programmes are sponsored by

**Churches of Christ**